# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

10.01.2026 శనివారం Saturday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 187 | పేజీలు : 8 Pages : 8 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana



## రిపోర్టర్లు కావలెను

జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.

తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.

9119949944

7897222788 - 7897222789




- మా అనుమతి లేకుండా ఇక్కడ వ్యాపారమే చేయొద్దని 'వార్నింగ్'
- తుపాకులు.. తల్వార్.. కత్తులతో 'బెదిరింపులు'
- రూ.10 లక్షల డిమాండ్.. రూ.30 వేలు వసూలు
- ఐదుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు
- ముగ్గురి రిమాండ్.. మరో ఇద్దరిపై నిఘా

# కోరుట్లలో గన్ కల్చర్!

'ఎయిర్ టెల్' ఉద్యోగులపై 'సెల్ పాయింట్' నిర్వాహకుల 'హల్‌చల్'

5





## డీజీపీ శివధర్‌కి హైకోర్టులో ఊరట

- నియామకంపై సవాల్ పిటిషన్ కొట్టివేత

2

## స్లీపర్ బస్సు ప్రమాదాల నివారణకు చర్యలు

- గుర్తింపు పొందిన సంస్థలకే తయారీ పనులు
- గతేడాది ప్రమాదాలతో కేంద్రం నిర్ణయం



4

## గుజరాత్‌లో భూకంపం

- ఏకంగా 12 మార్లు కంపించిన భూమి
- భయంతో పరుగులు తీసిన జనాలు



2



## శబరిమల ప్రధాన పూజారి అరెస్టు

- శబరిమల బంగారం తాపడాల కేసులో కీలక పరిణామం

4

# జల వివాదాలొద్దు

### ఉమ్మడి రాష్ట్రంలో ప్రాజెక్టులకు అడ్డం పడకండి

- జలవివాదాలతో రాజకీయ ప్రయోజనం కోరుకోం
- సమస్యలను మనమే కలిసి పరిష్కరించుకుందాం
- ఏపీ సీఎం చంద్రబాబుకు తెలంగాణ సీఎం రేవంత్ సూచన
- కృష్ణా జలాలపై ఏపీతో చర్చలకే ప్రాధాన్యం
- రంగారెడ్డి జిల్లా రావిర్యాలలో సుజెన్ మెడికేర్ ప్రారంభోత్సవం



**హైదరాబాద్, జనవరి 9:** రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వివాదాలు ఉండకూడదనే కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయాలకు అతీతంగా నీళ్ల సమస్యను పరిష్కరించు కోవాలని చెప్పారు. కోర్టుల్లో కాకుండా.. మన సమస్యలను మనమే పరిష్కరించుకుందామని విజ్ఞప్తి చేశారు. రంగారెడ్డి జిల్లా రావిర్యాలలో సుజెన్ మెడికేర్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్ మాట్లాడుతూ నీళ్ల సమస్యపై స్పందించారు. జల వివాదం విషయంలో రాజకీయ ప్రయోజనం పొందాలని తమ ప్రభుత్వం ప్రయత్నించడం లేదని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ మాట్లాడుతూ నీళ్ల సమస్యపై స్పందించారు. జల వివాదం విషయంలో రాజకీయ ప్రయోజనం పొందాలని తమ ప్రభుత్వం ప్రయత్నించడం లేదని స్పష్టం చేశారు. పంచాయితీ కావాలా.. నీళ్లు కావాలా.. అని నన్ను అడిగితే తెలంగాణకు నీళ్లే కావాలని చెబుతా. వివాదాలు కావాలా.. పరిష్కారం కావాలా.. అని అడిగితే పరిష్కారం కావాలని చెబుతా.

మిగతా 2 లో



## అదేపనిగా నెహ్రూపై విమర్శలు తగవు

- భారత ప్రజాస్వామ్య వ్యవస్థాపకుడు పండిట్ నెహ్రూపై శశిథరూర్ ఆసక్తికర వ్యాఖ్యలు

3



## ఉర్దూ వర్సిటీ భూముల జోలికి రావద్దు

- కాంగ్రెస్ ప్రభుత్వానికి కేటీఆర్ హెచ్చరిక

మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ భూములపై రేవంత్ సర్కార్ కుట్రల నేపథ్యంలో కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. దేశంలో మైనార్టీల సంరక్షకుడినని చెప్పుకునే రాహుల్ గాంధీ.. ఉర్దూ యూనివర్సిటీ భూములను అన్యాక్రాంతం చేయడమే కాపాడటమా అని ప్రశ్నించారు.

3



## గ్లోబల్ డెస్టినేషన్‌గా తెలంగాణ

- 2047 లక్ష్యంగా 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ
- క్యూర్-ప్యూర్-రేర్‌తో డెవలప్‌మెంట్ మోడల్
- గ్లోబల్ ఫ్యూచర్ సిటీగా హైదరాబాద్
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

2

## గోట్ బ్లడ్ మాఫియా

మేక రక్తం సేకరిస్తున్న మటన్ షాపుపై కేసు నమోదు

2



ఈ నెల 4న నాగారంలోని మటన్ షాపుపై పోలీసులు దాడులు చేయగా, 130 ప్యాకెట్ల మేకల రక్తం లభించింది. అయితే ఈ రక్తాన్ని కాచిగూడలోని సీఎన్‌కే ఇంపోర్ట్స్ అండ్ ఎక్స్‌పోర్ట్స్ సంస్థకు తరలించి.. అక్కడి నుంచి లేబొరేటరీల్లో ప్లేట్‌లెట్ల తయారీకి వినియోగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

### ఆపరేషన్ కగార్‌తో మావోయిస్టులకు

## ఎదురు దెబ్బలు

### లొంగిపోయిన మరో 63మంది

ఆపరేషన్ కగార్‌తో మావోయిస్టులకు వరుసగా ఎదురు దెబ్బలు తగులుతున్నాయి. తాజాగా ఛత్తీస్‌గఢ్ దంతెవాడ జిల్లాలో పోలీస్ ఉన్నతాధికారులు ఎదుట 63 మంది లొంగిపోయారు. వారిలో 18 మంది మహిళా మావోయిస్టులు ఉన్నారు.

2




## మిర్యాలగూడ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

- డీసీఎం, సిమెంట్ ట్యాంకర్ ఢీకొనడంతో ముగ్గురు మృతి

3






# ఆపరేషన్ కగార్‌తో మావోయిస్టులకు ఎదురు దెబ్బలు

## పోలీస్ అధికారులకు లొంగిపోయిన మరో 63మంది

**రాయ్‌పూర్, జనవరి 9:** ఆపరేషన్ కగార్‌తో మావోయిస్టులకు వరుసగా ఎదురు దెబ్బలు తగులు తున్నాయి. తాజాగా ఛత్తీస్‌గఢ్ దంతెవాడ జిల్లాలో పోలీస్ ఉన్నతాధికారులు ఎదుట 63 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వారిలో 18 మంది మహిళా మావోయిస్టులు ఉన్నారు. పశ్చిమ బస్తర్ డివిజన్ కమిటీ కార్యదర్శి మోహన్ కడ్తీ.. తన భార్యతో కలిసి పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఈ సందర్భంగా తమ వద్ద ఉన్న ఆయుధాలను పోలీసులకు మావోయిస్టులు అప్పగించారు. లొంగిపోయిన మొత్తం మావోయిస్టులపై రూ. కోటి రివార్డు ఉందని పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన లోన్ వర్రాటు (ఇంటికి తిరిగి రండి) ప్రచారంలో భాగంగా వీరంతా లొంగిపోయి నట్లు పోలీసులు తెలిపారు. మార్చి 31 నాటికి దేశంలో మావోయిస్టులను శాశ్వతంగా నిర్మూలిస్తామని కేంద్ర ప్రకటించింది. అందుకోసం ఆపరేషన్ కగార్‌ను అమలు చేస్తోంది. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో దాదాపుగా మావోయిస్టుల ప్రభావం పూర్తిగా తగ్గిపోయింది. చివరకు ఛత్తీస్‌గఢ్‌లో వారి ప్రభావం కొంత మేర ఉంది. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రంలో పోలీసులు, భద్రతా బలగాలు సంయుక్తంగా మావోయిస్టుల ఏరివేతకు నిరంతరాయంగా కూంబింగ్ నిర్వహిస్తున్నారు. దాంతో వరుస ఎన్‌కౌంటర్లు చోటు చేసుకుని.. వందలాది మంది మావోయిస్టులు మరణించారు. అలాగే వేలాది మంది మావోయిస్టులు ఇప్పటికే ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. ఇలా లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వం గతంలో ప్రకటించిన రివార్డులను అందజేస్తోంది. అదీకాక.. మావోయిస్టులు లొంగిపోయి జన జీవన స్రవంతిలో కలవడం ద్వారా దేశాభివృద్ధిలో భాగం కావాలంటూ ప్రధాని మోదీతోపాటు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఇప్పటికే పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పటికే ప్రభుత్వం చేపట్టిన కూంబింగ్‌లో పలువురు అగ్రనేతలు ఎన్‌కౌంటర్‌కాగా.. కీలక నేతలు ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు.

# డీజీపీ శివధర్‌కి హైకోర్టులో ఊరట

## నియామకంపై సవాల్ పిటిషన్ కొట్టివేత

**హైదరాబాద్, జనవరి 9 :** తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. డీజీపీ నియామక ఉత్తర్వులను సస్పెండ్ చేయాలన్న పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా శివధర్‌రెడ్డిని డీజీపీగా నియమించారంటూ హైదరాబాద్‌కు చెందిన సామాజిక కార్యకర్త టి.మధన్‌గోపాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై ఈరోజు విచారణ జరిగింది. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయస్థానం డీజీపీ నియామక ఉత్తర్వులపై స్టే విధించడానికి నిరాకరించింది.రెగ్యులర్ ప్రాసెస్‌ను 4 వారాల్లో పూర్తిచేయాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. పూర్తిస్థాయి డీజీపీ నియామకం కోసం యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఙఖాఅ) ప్రక్రియను నాలుగు వారాల్లో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. యూపీఎస్‌సీకి పంపిన తర్వాత కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి సూచిస్తూ.. తదుపరి విచారణను హైకోర్టు ఫిబ్రవరి 5కు వాయిదా వేసింది.

# గోట్ బ్లడ్ మాఫియా వ్యవహారం

## మేక రక్తం సేకరిస్తున్న మటన్ షాపుపై కేసు నమోదు

**మేడ్చల్, జనవరి 9:** జంతువుల నుంచి రక్తం సేకరణ వ్యవహారంలో పోలీసులు కేసు నమోదు చేశారు. ఘట్‌కేసర్ జీహెచ్‌ఎంసీ డిప్యూటీ కమిషనర్ వాణి ఫిర్యాదు మేరకు కీసర పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. మూగజీవుల నుంచి రక్తం తీసేందుకు ఎలాంటి అనుమతి పొందలేదని పోలీసులు గుర్తించారు. సోను మటన్ అండ్ చికెన్ షాప్‌పై కేసు నమోదు చేశారు పోలీసులు. ఈ వ్యవహారంపై వెటర్నరీ అధికారులు ఇచ్చిన నివేదికను జీహెచ్‌ఎంసీ డిప్యూటీ కమిషనర్ పరిశీలించారు. కాగా.. సోను మటన్ షాప్‌లో జీవించి ఉన్న మేక నుంచి రక్తం సేకరించిన ఘటన తీవ్ర కలకలం రేపింది. ఈ నెల 4న నాగారంలోని సోను మటన్ షాపుపై కీసర పోలీసులు దాడులు చేయగా.. 130 ప్యాకెట్ల మేకల రక్తం లభించింది. మేకల నుంచి రక్తాన్ని సేకరిస్తున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే ఈ రక్తాన్ని కాచిగూడలోని సీఎన్‌కే ఇంపోర్ట్స్ అండ్ ఎక్స్‌పోర్ట్స్ సంస్థకు తరలించి.. అక్కడి నుంచి లేబొరేటరీల్లో ప్లేట్‌లెట్ల తయారీకి వినియోగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ 'గోట్ బ్లడ్ మాఫియా' ఎలాంటి వైద్య ప్రమాణాలూ పాటించకుండా మేకలు, గొర్రెల నుంచి అక్రమంగా రక్తం సేకరించి, దాన్ని ప్లేట్‌లెట్ల తయారీకి తరలిస్తుండటం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది.

# నటుడు నవదీప్‌కు హైకోర్టులో ఊరట

## డ్రగ్స్ కేసును కొట్టేసిన తెలంగాణుని న్యాయస్థానం



**హైదరాబాద్, జనవరి 9 :** టాలీవుడ్ యంగ్ హీరో నవదీప్‌నకు హైకోర్టులో భారీ ఉపశమనం కలిగింది. అతడిపై నమోదైన డ్రగ్స్ కేసును తెలంగాణా న్యాయస్థానం కొట్టివేసింది. నవదీప్ వద్ద డ్రగ్స్ ఉన్నట్టు ఎలాంటి ఆధారాలు లభించలేదనే ఆయన తరఫు న్యాయవాది వెంకట సిద్దార్థ్ వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం.. ఈ కేసును కొట్టివేస్తున్నట్టు పేర్కొంది. దీంతో ఈ యంగ్ హీరోకు పూర్తిస్థాయిలో ఉపశమనం లభించినట్టైంది. కొద్ది నెలల క్రితం.. హైదరాబాద్‌లో వెలుగులోకి వచ్చిన డ్రగ్స్ కేసులో హీరో నవదీప్ పేరు వినిపించడంతో ఆయన డ్రగ్స్ తీసుకున్నట్టు గతంలో వార్తలు వచ్చాయి. అందులో భాగంగా.. గుడిమల్కాపూర్‌లో నమోదైన కేసులో ఎఫ్ఐఆర్‌లో అతడి పేరు నమోదైంది. ఈ ఆరోపణలపై నవదీప్ ఘాటుగా స్పందించారు. తనకు, డ్రగ్స్‌కు ఎలాంటి సంబంధం లేదని అతను వాపోయాడు. ఈ నేపథ్యంలోనే తనను అరెస్ట్ చేయొద్దంటూ అతను గతంలో తెలంగాణా హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. అప్పట్లో ఈ పిటిషన్ను విచారించిన న్యాయస్థానం.. అరెస్ట్ చేయకూడదని ఆదేశాలు జారీ చేసింది. తాజాగా ఈ కేసుపై మరోసారి విచారణ చేపట్టింది న్యాయస్థానం. నవదీప్ పేరును కేవలం ఎఫ్ఐఆర్‌లోనే చేర్చారని.. అతను డ్రగ్స్ తీసుకున్నట్టు ఆధారాలేవీ లేవని స్పష్టం కావడంతో ఈ కేసును కొట్టివేసింది.

# గ్లోబల్ డెస్టినేషన్‌గా తెలంగాణ

- 2047 లక్ష్యంగా 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ
- క్యూర్-ప్యూర్-రేర్‌తో డెవలప్‌మెంట్ మోడల్
- గ్లోబల్ ఫ్యూచర్ సిటీగా హైదరాబాద్
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




**హైదరాబాద్, జనవరి 9:** హైదరాబాద్ నగరం నేడు ప్రపంచ స్థాయి నగరాలతో పోటీ పడుతోందంటే అది గత మూడు దశాబ్దాల నిరంతర శ్రమ ఫలితమేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. జర్మన్ టెక్నాలజీతో దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద ఐవీ ఫ్లూయిడ్స్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేసిన సుజెన్ మెడికేర్ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌లో భాగంగా ఇటువంటి తయారీ యూనిట్లు రావడం రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం క్యూర్ , ప్యూర్ , రేర్ అనే మూడు విభాగాలుగా అభివృద్ధి ప్రణాళికను రూపొందించినట్లు సీఎం తెలిపారు. గ్లోబల్ సమ్మిట్ ద్వారా ఇప్పటికే తెలంగాణ పాలసీ డాక్యుమెంట్‌ను విడుదల చేశామని, 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తెలంగాణను తీర్చిదిద్దడమే తమ అంతిమ లక్ష్యమని ఆయన ప్రకటించారు. ప్రస్తుతం దేశంలో ఉత్పత్తి అవుతున్న బల్క్ డ్రగ్స్‌లో 40 శాతం వాటా తెలంగాణదేనని, ఫార్మా రంగంలో ప్రపంచమే మన వైపు చూసేలా ఎదుగుతున్నామని గర్వంగా చెప్పారు. ప్రపంచ నగరాలతో హైదరాబాద్ పోటీ పడుతోంది. సుజెన్ మెడికేర్ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తోంది. పెట్టుబడులకు లాభం వచ్చేలా ప్రభుత్వ ప్రణాళికలు ఉన్నాయి. ప్రపంచ స్థాయి దేశాలతో తెలంగాణ పోటీపడేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం మన రాష్ట్రంలో ఉంది. పెద్ద కంపెనీలకు సీఈవోలుగా ఉన్నది మన దేశం వాళ్లే అని సీఎం అన్నారు. రాజకీయ వివాదాల కంటే సమస్యల పరిష్కారానికే తాము ప్రాధాన్యత ఇస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టుల అనుమతులకు అడ్డంకులు సృష్టించవద్దని, అడ్డంకుల వల్ల కేంద్ర నిధులు రాక రాష్ట్రంపై ఆర్థిక భారం పడుతోందని ఆయన పేర్కొన్నారు.తెలంగాణకు పోర్టు కనెక్టివిటీ రావాలన్నా, నీటి సమస్యలు తీరాలన్నా ఏపీతో పాటు కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర వంటి పొరుగు రాష్ట్రాల సహకారం అవసరమని, అందుకే తాము వివాదాల కంటే సామరస్యపూర్వక చర్చలకే మొగ్గు చూపుతామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా ప్రజల , రైతుల ప్రయోజనాల కోసమే తమ ప్రభుత్వం ఆలోచిస్తుందని ఆయన హామీ ఇచ్చారు.యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం ద్వారా నిరుద్యోగులకు ఉపాధి కల్పించడమే ధ్యేయంగా ప్రైవేట్ రంగ పెట్టుబడులను ఆహ్వానిస్తున్నట్లు సీఎం తెలిపారు. రాబోయే పదేళ్లలో హైదరాబాద్‌లోని 'ఫ్యూచర్ సిటీ'లో నివసిస్తున్నామని ప్రతి ఒక్కరూ గర్వంగా చెప్పుకునేలా నగరాన్ని అభివృద్ధి చేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. జర్మనీ, జపాన్, సౌత్ కొరియా వంటి దేశాలతో పోటీ పడుతూ తెలంగాణను గ్లోబల్ డెస్టినేషన్‌గా మార్చడమే తమ సంకల్పమని రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు.

# వివాదాలు కాదు.. పరిష్కారాలు ముఖ్యం

మొదటి పేజీ తరువాయి



మన సమస్యలను మనమే సామరస్యంగా పరిష్కరించుకుందాం. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఈ వేదికగా ఓ విజ్ఞప్తి చేస్తున్నా. కృష్ణా నదిపై ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టుల అనుమతులకు అడ్డంకులు పెట్టకండి. ఇలా అడ్డంకులతో కేంద్ర ప్రభుత్వం నిధులు రావడం లేదన్నారు. రాష్ట్రంపై ఆర్థిక భారం పడుతోంది. మేం వివాదాలు కోరుకోవడం లేదు. పరిష్కారం కోరుకుంటున్నాం అని అన్నారు. రాజకీయ ప్రయోజనాలు కాదు.. ప్రజల ప్రయోజనాలు కోసం ఆలోచిస్తున్నాం. తెలంగాణకు పోర్టు కనెక్టివిటీ రావాలంటే పక్క రాష్ట్రం సహకారం ఉండాలి. రెండు రాష్ట్రాలు పరస్పరం సహకరించుకుంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయి. ఏపీ, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు.. ఏ రాష్ట్రమైనా సరే మేం వివాదాలు కోరుకోవడం లేదు. ఈ విషయంలో ఏపీ సర్కారు ఒక్క అడుగు ముందుకు వేస్తే.. తెలంగాణ 10 అడుగులు ముందుకు వేస్తుందని సీఎం హామీ ఇచ్చారు. ఈ మేరకు కృష్ణా నది జల వివాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. నీళ్ల వివాదం ముసుగులో రాజకీయ లబ్ది పొందాలన్న ఆలోచన కాంగ్రెస్ పార్టీకి లేదని, రాజకీయాలకు అతీతంగా సమస్యల పరిష్కారం కోసం అందరూ సహకరించాలని పార్టీలను విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. మన సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకుందామని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఈ వేదికగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి విజ్ఞప్తి చేస్తూ.. కృష్ణా నదిపై ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టుల అనుమతులకు అడ్డంకులు పెట్టవద్దని కోరారు. అడ్డంకుల వల్ల కేంద్ర ప్రభుత్వ నిధులు రావడం లేదని, రాష్ట్రంపై ఆర్థిక భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తాము వివాదం కోరుకోవడం లేదని.. పరిష్కారమే కోరుకుంటున్నామని స్పష్టం చేశారు. రాజకీయ ప్రయోజనాలు కాదని.. ప్రజలు, రైతుల ప్రయోజనాల కోసమే ఆలోచిస్తున్నామని రేవంత్ రెడ్డి స్పష్టీకరించారు. తెలంగాణకు పోర్టు కనెక్టివిటీ రావాలంటే పక్క రాష్ట్రం సహకారం అవసరమన్నారు. కార్యక్రమంలో స్పీకర్ ప్రసాద్‌కుమార్, మంత్రి శ్రీధర్ బాబు, ఎంపీ అనిల్ కుమార్, శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు ప్రకాశ్ గౌడ్, మల్‌రెడ్డి రంగారెడ్డి, కాలె యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 28 నుంచి ఏప్రిల్ 2 వరకు బడ్జెట్ సమావేశాలు

## తొలిరోజు రాష్ట్రపతి ప్రసంగం

## 29న ఆర్థిక సర్వే ప్రవేశ పెట్టనున్న కేంద్రం

## యధావిధిగా ఫిబ్రవరి 1నే బడ్జెట్ ప్రసంగం

**న్యూఢిల్లీ, జనవరి 9:** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తేదీలు ఖరారయ్యాయి. జనవరి 28 నుంచి ఏప్రిల్ 2 వరకు బడ్జెట్ సమావేశాలు జరగనున్నాయి. తొలి దశ సమావేశాలు జనవరి 28 నుంచి ఫిబ్రవరి 13 వరకు నిర్వహించనున్నట్లు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. మార్చి 9 నుంచి ఏప్రిల్ 2 వరకు రెండోదశ సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పార్లమెంట్ ఉభయ సభలు సమావేశం అయ్యేందుకు ప్రభుత్వం ప్రతిపాదించిన తేదీలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారని కిరణ్ రిజిజు ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. తొలి రోజైన జనవరి 28న రాష్ట్రపతి ప్రసంగం ఉంటుంది. 29న ఆర్థిక సర్వే ప్రవేశపెట్టనున్నారు. ఏటా మాదిరిగానే ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బ్జడెట్‌ను సమర్పించనున్నారు. ఆ రోజు ఆదివారం కావడంతో సమావేశ తేదీలపై గత కొన్ని రోజులుగా సందిగ్ధత నెలకొంది. ప్రభుత్వ తాజా ప్రకటనతో ఆ చిక్కుముడి వీడింది. దీంతో ఆదివారమైఆ బడ్జెట్ యధాతథంగా ప్రవేశ పెడతారు.



# రాజ్యసభలో జూన్‌లో ఐదు ఖాళీలు

## తెలంగాణలో ఇద్దరు, ఏపిలో ముగ్గరు రిటైర్

**న్యూఢిల్లీ, జనవరి 9:** ఈ ఏడాది రిరైట్ అవుతున్న రాజ్యసభ సభ్యుల జాబితాను శుక్రవారం రాజ్యసభ సచివాలయం విడుదల చేసింది. తెలంగాణలో భారాస సభ్యుడు కేఆర్ సురేష్ రెడ్డి, కాంగ్రెస్ సభ్యుడు అభిషేక్‌మను సింఘ్వీ ఏప్రిల్ 9న రిటైర్ కానున్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి వైకాపా ఎంపీలు అయోధ్యరామిరెడ్డి, పరిమళ్ నత్వానీ, పిల్లి సుభాష్ చంద్రబోస్, తెదేపా సభ్యుడు సానా సతీష్‌ల పదవీకాలం ఈ ఏడాది జూన్‌తో ముగుస్తుందని రాజ్యసభ సచివాలయం తెలిపింది. ఈమేరకు అన్ని రాష్ట్రాల సభ్యుల పదవీకాలం వివరాలను వెల్లడించింది.

# గుజరాత్‌లో భూకంపం

## 12 మార్లు కంపించిన భూమి

## పరుగులు తీసిన జనాలు

**గాంధీనగర్, జనవరి 9:** గుజరాత్‌లో ఏకంగా 12 మార్లు భూమి కంపించడం కలకలానికి దారి తీసింది. గంటల వ్యవధిలోనే పలుమార్లు భూమి కంపించడంతో ఏం జరుగుతోందో అర్థంకాక జనాలు ఇళ్లల్లోంచి బయటకు పరుగులు చేశారు. రాజ్‌కోట్ జిల్లాలో గురువారం రాత్రి నుంచి శుక్రవారం మధ్యాహ్నం వరకూ పలుమార్లు భూమి కంపించింది. వీటి తీవ్రత రిక్టర్ స్కేలుపై 2.6-3.8 మధ్య నమోదైంది. ఉప్లేటా, ధోరాజీ, జెత్‌పూర్ తాలూకాల్లో ఈ ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. గురువారం రాత్రి 8.42 గంటల ప్రాంతంలో తొలిసారి భూమి కంపించిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. భూకంప కేంద్రం ఉప్లేటా టౌన్‌లో ఉన్నట్టు పేర్కొన్నారు. దీంతో, పరిసరాల్లోని మూడు తాలూకాల్లో ప్రజలు భయకంపితులు అయ్యారు. ఏం జరుగుతోందో అర్థంకాక ఇళ్లల్లోంచి పరుగులు తీశారు. భారీ కట్టడాలు ఏవీ లేని మైదాన ప్రాంతాలకు పరుగు తీశారు. అయితే, ఈ ప్రకంపనల వల్ల ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం సంభవించలేదని అధికారులు తెలిపారు. పాత భవనాల్లో నిర్వహిస్తున్న స్కూళ్లు, కాలేజీలకు జిల్లా యంత్రాంగం ముందుజాగ్రత్త చర్యగా సెలవు ప్రకటించింది. ఇలా వరుస పెట్టి స్వల్పస్థాయి భూప్రకంపనలు సంభవించడాన్ని స్వార్మ్ టైప్ భూకంపంగా పిలుస్తారని అధికారులు చెబుతున్నారు. భూమి పొరల్లో అప్పటికే ఉన్న చీలికల మధ్యకు నీరు చేరి ఒత్తిడి తీవ్రమైనప్పుడు ఇలా భూమి పలుమార్లు కంపిస్తుందని వివరించారు. స్వార్మ్ టైప్ భూకంపాలు సంభవించినప్పుడు ఎలాంటి ప్రమాదం ఉండదని కూడా తెలిపారు.



# ఉర్దూ వర్సిటీ భూముల జోలికి రావద్దు



## ● ప్రభుత్వానికి కేటీఆర్ హెచ్చరిక

**హైదరాబాద్, జనవరి 9:** మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ భూములపై రేవంత్ సర్కార్ కుట్రల నేపథ్యంలో కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. దేశంలో మైనార్టీల సంరక్షకుడినని చెప్పుకునే రాహుల్ గాంధీ.. ఉర్దూ యూనివర్సిటీ భూములను అన్యాక్రాంతం చేయడమే కాపాడటమా అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని నందినగర్ నివాసంలో కేటీఆర్‌తో మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ విద్యార్థులు సమావేశమయ్యారు. యూనివర్సిటీకి చెందిన 50 ఎకరాల భూమిపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలపై చర్చించారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి వచ్చి చదువుకుంటున్న మైనార్టీ విద్యార్థుల యూనివర్సిటీని నిర్వీర్యం చేయడమే మీ సంరక్షణనా అని ప్రశ్నించారు. దీనిపై సమాధానం చెప్పాలని రాహుల్ గాంధీని డిమాండ్ చేశారు. మీరు చెబుతున్న మొహబ్బత్ కి దుకాణం ఇదేనా అని ప్రశ్నించారు. విద్యార్థులను వారి భూములను తీసుకొని రోడ్డుమీద వేయడమేనా? అని నిలదీశారు. సెంట్రల్ యూనివర్సిటీలో ఉన్న సమస్యలపై రాహుల్ గాంధీ మాట్లాడాలి కానీ వారి భూములు గుంజుకుంటున్న తమ ప్రభుత్వంపై స్పందించకపోవడం దారుణమని కేటీఆర్ విమర్శించారు. యూనివర్సిటీలో ఉన్న భూములు ఖాళీగా ఉన్నవి కావు భవిష్యత్తు విస్తరణ కోసం ఇప్పటికే ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. సెంట్రల్ యూనివర్సిటీ ప్రతిష్టను తగ్గించేలా కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని మండిపడ్డారు. గతంలో ఇదే యూనివర్సిటీ ప్రజా అవసరాల కోసం హైదరాబాద్ నగరం కోసం 32 ఎకరాలు ఔటర్ రింగ్ రోడ్డు కోసం ఇచ్చారని, ఖాజాగూడ నుంచి నానక్ రామ్ గూడ కు లింక్ రోడ్డు కోసం ఏడెకరాల స్థలాన్ని యునివర్సిటీ భూమి ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఏనాడు కూడా హైదరాబాద్ నగర ప్రయోజనాల కోసం ప్రజాప్రయోజనాల కోసం అవసరమైనప్పుడు భూసేకరణను ఏనాడు వ్యతిరేకించలేదని చెప్పారు. గతంలో తెలంగాణలో జరిగిన ఉద్యమం వల్లనే హైదరాబాద్‌లో సెంట్రల్ యూనివర్సిటీ, ఉర్దూ యూనివర్సిటీ ఏర్పడిందని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ ఉద్యమాలు త్యాగాల ఆధారంగా ఏర్పడిన యూనివర్సిటీని రియల్ ఎస్టేట్ కోసం వాడటం దారుణమని మండిపడ్డారు. గతంలో మేము నిజాం కాలేజీలో హాస్టల్ లేదు అంటే ప్రభుత్వ నిధులతో హాస్టల్ కట్టించామని గుర్తుచేశారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యూనివర్సిటీకి అండగా ఉంటామని స్పష్టం చేశారు. కావలసిన విస్తరణ సౌకర్యాలకు నిధులు కూడా కేటాయించి అండగా నిలబడతామని భరోసానిచ్చారు.

# సీనియర్ జర్నలిస్టు ఫజల్ మృతి



**హైదరాబాద్, జనవరి 9:** సీనియర్ జర్నలిస్టు ఫజల్ రహ్మాన్ మొహమ్మద్(65) శుక్రవారం తుదిశ్వాస విడిచారు. ఆయన మృతితో కుటుంబసభ్యులు, సన్నిహితులు, సహచరులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆంధ్రప్రభ, ఆంధ్రజ్యోతి, సాక్షి, దిశ తదితర పత్రికల్లో వివిధ హోదాల్లో దాదాపు 38 సంవత్సరాలకు పైగా పని చేసిన ఆయన, ప్రస్తుతం హైదరాబాద్ కేంద్రంగా 'ప్రతిపక్షం' దినపత్రికను నిర్వహిస్తున్నారు. ఫజల్ హఠాత్తుగా క్యాన్సర్ కాటుకు గురై ప్రాణాలు కోల్పోవడం అంత్యంత బాధాకరం అని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ఆవేదన వ్యక్తం చేసింది. దాదాపు మూడున్నర దశాబ్దాలుగా ఉమ్మడి రాష్ట్రంలో ఏపీయుడబ్ల్యూజేకి, ప్రత్యేక రాష్ట్రంలో టీయూడబ్ల్యూజే సంఘాలకు ఆయన అందించిన సేవలు చిరస్మరణీయం అని తెలిపింది. వారం రోజుల క్రితం నిమ్స్ ఆసుపత్రిలో చేరిన ఫజల్ కు మెరుగైన చికిత్స అందేలా ఎంతో కృషి చేసినప్పటికీ ఫలితం దక్కలేదని టీయూడబ్ల్యూజే పేర్కొంది. గత కొంతకాలంగా ఆర్థిక కష్టాలను అనుభవిస్తున్న ఫజల్ రహ్మాన్ కుటుంబానికి టీయూడబ్ల్యూజే అండగా నిలిచి, ప్రభుత్వ పరంగా సహాయం అందేలా కృషి చేస్తుందని తెలిపింది. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి బొడిగె బసవపున్నయ్య సైతం ఫజుల్ రహ్మాన్ మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మృతికి టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు కే విరాహత్ అలీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రాంనారాయణ, టీయూడబ్ల్యూజే(ఐజేయూ) కరీంనగర్‌అధ్యక్షుడు గాండ్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కె చంద్రశేఖర్‌తో పాటు వివిధ పత్రికల ఎడిటర్లు, సీనియర్‌రిపోర్టర్లు ఆయన మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. కాగా, ఫజల్ రెహ్మాన్ స్వస్థలం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని హుస్నాబాద్. వృత్తి రీత్యా ఆయన హైదరాబాద్ లో నివసిస్తున్నారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

# అదేపనిగా నెహ్రూపై విమర్శలు తగవు

### భారత ప్రజాస్వామ్య వ్యవస్థాపకుడు పండిట్ నెహ్రూపై శశిథరూర్ ఆసక్తికర వ్యాఖ్యలు



**తిరువనంతపురం,జనవరి 9:** కాంగ్రెస్ విధానాలను విమర్శిస్తూ బీజేపీకి దగ్గరవుతున్నారంటూ కొంతకాలంగా విమర్శలను ఎదుర్కొంటున్న కాంగ్రెస్ సీనియర్ నేత, తిరువనంతపురం ఎంపీ శశిథరూర్ తాజాగా భారతదేశ తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నెహ్రూ భారత ప్రజాస్వామ్య వ్యవస్థాపకుడని కొనియాడారు. అయితే నెహ్రూపై తన అభిమానం గుడ్డిది కాదని అన్నారు. నెహ్రూ పొరపాట్లు చేసి ఉండొచ్చని, అయితే దేశంలోని అన్ని సమస్యలకూ ఆయనే కారణమంటూ నిందించడం ఆమోదయోగ్యం కాదని అన్నారు. నెహ్రూ వారసత్వంపై బీజేపీ వ్యవహరిస్తున్న తీరుపై కేరళ లెజిస్లేటివ్ అసెంబ్లీ ఇంటర్నేషన్ బుక్ ఫెస్టివల్‌లో లో శశిథరూర్ మాట్లాడారు. 'నేను నెహ్రూ అభిమానిని. అయితే ఆయన నమ్మకాలు, విధానాలన్నింటికీ గుడ్డిగా తలాడించను. ఆయన ఆలోచనా దృక్పథం ప్రశంసనీయమైంది. ఆయన తీసుకున్న అనేక చర్యలు ప్రశంసలకు అర్హమైనవి. ముఖ్యంగా దేశంలో ప్రజాస్వామ్యాన్ని ఆయన దృఢంగా నెలకొల్పారు. అలా అని వారు (మోదీ ప్రభుత్వం) ప్రజాస్వామి వ్యతిరేకులని కాదు. అయితే నిశ్చయంగా వారు నెహ్రూ వ్యతిరేకులు. సమస్య ఏదైనా నెహ్రూను వారు విమర్శలు చేస్తూనే ఉన్నారు' అని శశిథరూర్ వ్యాఖ్యానించారు. ఇండియా-చైనా మధ్య 1962లో జరిగిన యుద్ధాన్ని ప్రస్తావిస్తూ, కొన్ని కేసుల్లో మోదీ ప్రభుత్వం విమర్శలకు ఆధారాలుండవచ్చని, ఆ యుద్ధంలో చైనాపై ఓటమికి నెహ్రూ తీసుకున్న నిర్ణయాలు కారణం కావచ్చని అన్నారు. అయితే సమస్య ఏదైనా ప్రతిదానికి వాళ్లు నెహ్రూను నిందించడం మాత్రం సరికాదని అన్నారు. చయితగా తన జర్నీని ప్రస్తావిస్తూ, చిన్నప్పుడు ఆస్తమా కారణంగా తాను పుస్తకాలు చదవడాన్ని ఎక్కువగా ఇష్టపడేవాడినని, అప్పుడు టెలివిజన్ కానీ, మొబైల్ ఫోన్లు కానీ లేవని, పుస్తకాలే తన సహచరులని థరూర్ చెప్పారు. చాలా చిన్నప్పుడే తాను తొలి నవల రాశానని, అయితే సిరా ఒలికపోవడంతో ఆ పుస్తకాన్ని కోల్పోయానని తెలిపారు. శ్రీ నారాయణ్ గురు బయోగ్రఫీ తన 28వ పుస్తకమని చెప్పారు. దేశంలోని అనేక ప్రాంతాల్లో పుస్తక పఠనం తగ్గిపోయిందని, కానీ కేరళలో మాత్రం రీడింగ్ కల్చర్ కొనసాగుతోందన్నారు.

# గతేడాది మోడీ, ట్రంప్ మధ్య 8సార్లు ఫోన్ కాల్స్

### వాణిజ్య మంత్రి హాళవార్డ్ లుట్నిక్ కామెంట్‌పై రణ్‌దీప్ జైస్వాల్



**న్యూఢిల్లీ, జనవరి 9:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు భారత ప్రధాని మోదీ ఫోన్ చేయకపోవడంతో వాణిజ్య ఒప్పందం కుదరలేదంటూ అమెరికా వాణిజ్య మంత్రి హాళవార్డ్ లుట్నిక్ తాజాగా చేసిన కామెంట్స్ ప్రస్తుతం కలకలం రేపుతున్నాయి. ఈ నేపథ్యంలో భారత విదేశాంగ శాఖ కీలక ప్రకటన చేసింది. గతేడాది మోదీ, ట్రంప్ 8 సార్లు మాట్లాడుకున్నారని విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ శుక్రవారం తెలిపారు. ఆ కామెంట్స్ మా దృష్టికి వచ్చాయి. గతేడాది ఫిబ్రవరి 13 నుంచి భారత్, అమెరికా దేశాలు వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునేందుకు కృషి చేస్తున్నాయి. నాటి నుంచీ ఇరు దేశాల బృందాలు పలుమార్లు చర్చలు జరిపాయి. పరస్పర ఆమోదయోగ్యమైన ఒప్పందం కోసం ప్రయత్నిస్తు న్నాయి. చాలా సందర్భాల్లో ఒప్పందంపై చర్చలు తుది వరకూ వెళ్లాయి. అయితే, ఈ చర్చలపై వస్తున్న వార్తలు పూర్తిగా వాస్తవం కాదు' అని రణ్‌ధీర్ జైస్వాల్ మీడియా సమావేశంలో అన్నారు. గతేడాది ప్రధాని మోదీ, అధ్యక్షుడు ట్రంప్ ఏకంగా 8 సార్లు మాట్లాడుకున్నారని చెప్పారు. ఇరు దేశాల భాగస్వామ్యానికి సంబంధించి వివిధ అంశాలు వారి మధ్య చర్చకు వచ్చాయని తెలిపారు. భారత్, అమెరికా దేశాలకు ఆమోదయోగ్యమైన వాణిజ్య ఒప్పందం కోసం తాము కట్టుబడి ఉన్నామని విదేశాంగ శాఖ ప్రతినిధి తెలిపారు. ఇరు దేశాధినేతల మధ్య పరస్పర గౌరవంతో కూడిన స్నేహపూర్వక సంబంధాలు ఉన్నాయని కూడా చెప్పారు. ప్రధాని మోదీ, అధ్యక్షుడు ట్రంప్‌నకు కాల్ చేయకపోవడంతో భారత్, అమెరికాల మధ్య వాణిజ్య ఒప్పందం కుదరలేదని అమెరికా వాణిజ్య మంత్రి హాళవార్డ్ లుట్నిక్ పేర్కొన్న విషయం తెలిసిందే. ఓ పాడ్ కాస్ట్‌లో గురువారం ఆయన ఈ కామెంట్స్ చేశారు. 'ఒప్పందం దాదాపుగా ఓ కొలిక్కి వచ్చింది. చివర్లో ప్రధాని మోదీ, ట్రంప్‌నకు కాల్ చేయాల్సి ఉంది. ఇది భారత ప్రభుత్వానికి రుచించలేదు. చివరకు ప్రధాని మోదీ కాల్ చేయలేదు' అని లుట్నిక్ కామెంట్ చేశారు.



# మిర్యాలగూడ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

### డీసీఎం, సిమెంట్ ట్యాంకర్ ఢీకొనడంతో ముగ్గురు మృతి

**నల్లగొండ, జనవరి 9:** నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం ఈదులగూడ చౌరస్తా వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి గుంటూరుకు టైల్స్ తరలిస్తున్న డీసీఎం, సిమెంట్ ట్యాంకర్ ఢీకొన్నాయి. ఈ ఘటనలో ముగ్గురు మృతిచెందగా.. మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వెంటనే పోలీసులకు సమాచారం అందజేశారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ ఘటనలోని మృతులంతా బీహార్ వాసులుగా గుర్తించారు. వీరిలో బీరు బాయ్ (30), సంతోష్ (30), సూరజ్ (18) ఉన్నారు. డీసీఎంలో ఉన్న టైల్స్ కూలీల మీద పడటంతో ముగ్గురు మృతిచెందారు. మరో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. వారిని చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.టైల్స్‌ను హైదరాబాద్ నుంచి గుంటూరుకు తరలిస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. క్రేన్ సహాయంతో రహదారిపై నుంచి లారీని, డీసీఎంను తొలగించారు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో ట్రాఫిక్ స్థంభించిపోయింది. ట్రాఫిక్‌ను పోలీసులు క్లియర్ చేస్తున్నారు. ప్రమాద ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మిర్యాలగూడలోని ఈ రహదారిపై ప్రయాణించే సమయంలో అత్యంత జాగ్రత్తగా వెళ్లాలని పోలీసులు సూచించారు. పరిమితికి మించి లోడ్‌తో వెళ్లే వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

# హిమాచల్‌లో ఘోర ప్రమాదం

### లోయలో పడ్డ ప్రైవేట్ బస్సు..8మంది దుర్మరణం



**సిమ్లా,జనవరి 9 :** హిమాచల్‌ప్రదేశ్‌లోని సిర్మౌర్ జిల్లాలో భారీ రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రైవేటు బస్సు లోయలో పడి 8 మంది ప్రయాణికులు మృతిచెందారు. పలువురు తీవ్రంగా గాయపడటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. కుప్వి నుంచి సిమ్లాకు బస్సు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదం జరిగినప్పుడు బస్సులో 30 నుంచి 35 మంది ప్రయాణిస్తున్నట్టు తెలుస్తోంది. పోలీసు వర్గాల సమాచారం ప్రకారం హరిపుర్ధార్ ఏరియాలోని ఇరుకైన రహదారిపై వెళ్తుండగా బస్సు అదుపుతప్పి లోయలో పడింది. సహాయక కార్యక్రమాలు చేపట్టినట్టు సిర్మౌర్ ఎస్పీ నిశ్చింత్ సింగ్ నెగి తెలిపారు. తొలుత ప్రమాద స్థలికి చేరుకున్న స్థానికులు అత్యవసర సహాయక బృందాలు అక్కడికి చేరుకోకముందే సహాయక చర్యలు చేపట్టారు. పలువురు క్షతగాత్రులను సమీప ఆసుపత్రులకు తరలించారు. మరికొందరికి సీరియస్‌గా ఉండటంతో హెయర్ మెడికల్ సెంటర్లకు తరలిస్తున్నట్టు నిశ్చింత్ సింగ్ చెప్పారు. కాగా, ఈ ఘటనపై ముఖ్యమంత్రి సుఖేందర్ సింగ్ సుఖు విచారం వ్యక్తం చేశారు. బాధితులకు అన్ని రకాలుగా సహాయం అందించాలని జిల్లా యంత్రాంగానికి ఆదేశాలిచ్చినట్టు చెప్పారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నట్టు చెప్పారు.

# మహిళలు, చిన్నారుల భద్రతకు చర్యలు



**హైదరాబాద్, జనవరి 9:** మహిళలు, చిన్నారుల భద్రత కోసం సైబరాబాద్ విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో ఈ వారం పలు విస్తృత చర్యలు చేపట్టామని డీసీపీ సృజన కరణం తెలిపారు. ఆపరేషన్ స్మైల్‌లో భాగంగా సైబరాబాద్ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక దాడుల్లో సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో కేసులు నమోదు చేసి 215 మంది పిల్లలను, అంటే 200 మంది బాలురను మరియు 15 మంది బాలికలను విజయవంతంగా రక్షించగలిగారు . సైబరాబాద్ షీ టీం బృందాలు ఈ వారంలో మొత్తం 127 డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించగా, బహిరంగ ప్రదేశాల్లో అసభ్యకర ప్రవర్తనకు పాల్పడిన 59 మందిని రెడ్ హ్యాండెడ్‌గా అదుపులోకి తీసుకున్నామన్నారు. వీరిలో 63 ఖ।బిబా కేసులు నమోదు కాగా, మిగిలిన వారికి కౌన్సెలింగ్ చేశారు. అదేవిధంగా, మహిళల నుండి అందిన 17 ఫిర్యాదులను షీ టీం బృందాలు స్వీకరించాయన్నారు. భార్యాభర్తల మధ్య తలెత్తిన కుటుంబ సమస్యలును పరిష్కరించే దిశగా ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్లు కేంద్రాలు కీలక పాత్ర పోషించాయన్నారు. ఈ కేంద్రాల ద్వారా 31 కుటుంబాలను తిరిగి కలిపి, వారి కుటుంబాల్లో వెలుగులను నింపారు. సైబరాబాద్ పరిధిలో వివిధ ప్రాంతాలలో యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్, షీ టీం బృందాలు మానవ అక్రమ రవాణా, బాలల అక్రమ రవాణా, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, మహిళలను వేధించడం, సామాజిక మాధ్యమాల ద్వారా వేధింపులు, మహిళలను నిరంతరం వెంబడించడం, భిక్షాటన, సామాజిక మాధ్యమాల ద్వారా వేధింపులు, సైబర్ మోసాలు వంటి అంశాలపై అవగాహన కల్పించామన్నారు. మొత్తం 6,615 మందికి అవగాహన కల్పించామన్నారు. అలాగే మహిళల హెల్ప్ లైన్ 181, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, డయల్ 100, నేరాల నివారణ కోసం 1930 వంటి సేవల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించామన్నారు.



**సంపాదకీయం**

# ప్రాజెక్టుల్లో మునిగిపోతున్న నిర్వాసిత జీవితాలు

పోలవరం కావచ్చు...మల్లన్న సాగర్ కావచ్చు లేదా కొండపోచమ్మ సాగర్ కావచ్చు లేదా..గతంలో గంగవరం పోర్టు కావచ్చు..ప్రాజెక్టులు ఏవైనా త్యాగం ప్రజలది, భోగం కార్పోరేట్లది అవుతోంది. వేలకోట్లు పెట్టి ప్రభుత్వాలు కట్టించే ప్రాజెక్టులు సైతం కార్పోరేట్లకు ధారదత్తం చేస్తున్నారు. భూముల సేరణ, ఇళ్లను సేకరించడం తరవాత వారికి కబుర్లు చెప్పడం ఆ తరవాత వారి త్యాగాలను మరచిపోతున్నారు. గంగవరం పోర్టు కోసం త్యాగం చేసిన మత్స్యకారులు రోడ్డున పడ్డారు. పోర్టును పొందిన ఆదానీ ఒడ్డున పడ్డారు. ఇలా ఏ ప్రాజెక్టు తీసుకున్నా ఇదే చరిత్ర కనిపిస్తుంది. ఘనత వహించిన తెలంగాణ వల్లభుడు కెసిఆర్ హయాంలో మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్‌లకు భూములు ఇచ్చి, ఊర్లను త్యాగం చేసిన వారు ఆగమయ్యారు. కెసిఆర్, ఆయన అనుయాయలు పొలాలు మాత్రం పచ్చగా తడుస్తున్నాయి. తాజాగా అమరావతి రాజధాని కోసం లక్ష ఎకరాలు సేకరిస్తున్నారు. అయినా పాలకలు భూదాహం తీరడం లేదు. అమరావతిలో భూమి తీసుకున్న రైతులకు అరకొరగానే పరిహారం అందించారు. ప్లాట్లను సక్రమంగా అందించలేదు. బహిరంగంగా వారిపై ప్రశంసలు కురిపించడం తప్పవారికి లబ్ది చేకూర్చడం లేదు. ఇంకా ప్లాట్ల కోసం అక్కడి రైతులు పాట్లు పడుతూనే ఉన్నారు. తాజాగా రెండోదఫా భూసేకరణ మొదలయ్యింది. ఈ అభివృద్ధి ఏ ప్రజల కోసమన్నది పాలకులు ఆలోచన చేయాలి. ప్రజలను ముంచి చేసే పనులు మంచి ఎలా అవుతాయి. పోలవరం సంగతి చూస్తే అక్కడి నిర్వాసితులు దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు. అయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారిని పట్టించుకున్న పాపాన పోవడం లేదు. ఇలా దేశవ్యాప్తంగానే కాదు... తెలుగు రాష్ట్రాల్లో ఘనత వహించిన పాలకులు రైతులను నట్టేట ముంచుతున్నారు. పోలవరంలో సర్వస్వం కోల్పోతున్న నిర్వాసితులకు న్యాయమైన పరిహారం, పునరావాసం లభించని దుస్థితి ఇప్పటికీ కొనసాగడం అత్యంత విచారకరం.ప్రాజెక్టు పూర్తయి అన్ని ప్రాంతాలకు నీరు అందించడం మునక ప్రాంతంలో 1.20 లక్షల కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారమైతేనే సాధ్యమవుతుంది. నిర్వాసితులకు భూమికి భూమిగానీ, ఇల్లు కట్టించడంగానీ, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలుగానీ జరగలేదు. కట్టించిన కాలనీల్లో వర్షం వస్తే ఇళ్లు కారుతున్నాయి. శ్మశానాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రార్థనా స్థలాల వంటివేవీ లేవు. 1986లో ఒకసారి, 2022లో మరోసారి వచ్చిన వరద ప్రభావ ప్రాంతాలను పరిశీలిస్తే మునక ప్రాంతంలో జరిగిన కాంటూరు సర్వే, తరువాత చేపట్టిన లైడార్ సర్వే ఏదీ వాస్తవాలను వెల్లడించడం లేదని రుజువైంది. తాజాగా నిర్వాసితుల బ్యాంకు ఎకౌంట్లలో జమచేస్తున్న పరిహారం, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ 2017కు ముందు అంచనాల ప్రకారం నిర్ణయించినవి కావడం గమనార్హం. 2017 తర్వాత డ్యామ్ అంచనాలు రెండుసార్లు సవరించారు కానీ నిర్వాసితులకు మాత్రం పాత ప్యాకేజిలే! పెళ్లయిన యువతులకు పునరావాస ప్యాకేజీ ఇవ్వడం లేదు. పురుషులతో సమానంగా స్త్రీలకు కూడా ప్యాకేజీ అమలు చేయాలి కదా! నాటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ రూ.10 లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటించినా అది అమలుకు నోచుకోలేదు. ఈ ప్రభుత్వం అయినా ప్యాకేజీ తాజా ధరలకు అనుగుణంగా సవరించి పెంచి ఇస్తుందేమోనని నిర్వాసితులు ఆశిస్తున్నారు. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు వాటి ఊసే ఎత్తుకోలేదు. పర్యటనలో డ్యామ్ నిర్మాణ పనులను ఆమూలాగ్రం పరిశీలించిన ఆయన ముంపు ప్రాంతాలను, పునరావాస కాలనీలను కూడా సందర్శిస్తే బాగుండేది. అక్కడి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటే వాటిని సత్వరం పరిష్కరించడానికి, అనేక అవకతవకలను, సర్వేలో జరిగిన పొరపాట్లను సరిదిద్దడానికి అవకాశం వుండేదని ప్రాజెక్టు బాధితుల భావన. వచ్చే సంవత్సరం జరిగే గోదావరి పుష్కరాల్లోగా అంటే మార్చి నెలకల్లా పోలవరం ప్రాజెక్టు జాతికి అంకితం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్వాసితులకు న్యాయం చేయడానికి కృషి చేయడం లేదు. తీయని మాటలు తప్ప చిత్తశుద్ధ ఇకానరావడం లేదు. జలయజ్ఞంలో పోలవరం ప్రాజెక్టు ప్రతిపాదించినపుడు ఒకటే దశ. కానీ రాష్ట్ర విభజన చట్టం దాన్ని జాతీయ ప్రాజెక్టుగా పేర్కొనడంతో నిర్మాణ బాధ్యత కేంద్రానిదయ్యింది. నరేంద్రమోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం మొదటంతా కేవలం ఇరిగేషన్ కాంపొనెంట్ మాత్రమే బాధ్యతని, అంటే డ్యాం, ప్రధాన కాలువల నిర్మాణమేనని బుకాయించి, పునరావాస పునర్నిర్మాణ విషయాన్ని దాటవేస్తూ వచ్చింది. ఆ తరువాత ప్రాజెక్టును రెండు దశలుగా మార్పించింది. డ్యాం 41.15 మీటర్ల ఎత్తు వరకు మొదటి దశగానూ, పూర్తి రిజర్వాయర్ మట్టం 45.72 మీటర్లు రెండోదశ అన్నారు. రాష్ట్రంలో అధికార పార్టీలు మారినా అప్పుడు, ఇప్పుడూ కేంద్రం కనుసన్నల్లో నడుచుకుంటున్నవే కనుక తలాడించాయి. అయితే, డ్యాం నిర్మాణం విషయంలో మాత్రం ఇది వర్తించదనీ, నిర్మాణం మొత్తం ఒకటిగానే పూర్తవుతుందని అప్పటి, ఇప్పటి ముఖ్యమంత్రులు చెబుతున్నారు. కాబట్టి నిర్వాసితులను పొమ్మనకుండా పొగబెట్టిన చందంగా రిజర్వాయర్‌లో నీరు నింపి వెళ్లగొట్టడానికే ఈ కుట్ర. అందుకనే దశలవారీ కాకుండా పూర్తి ఎత్తు వరకూ ఆర్ ఆండ్ ఆర్ మొదట పూర్తి చేశాకనే ప్రాజెక్టు నిర్మాణం అని నిర్వాసితులు ఘోష పెడుతున్నారు. మొదటి దశకు సంబంధించిన 41.15 మీటర్ల పరిధిలోని నిర్వాసితులకు 2027 జనవరికల్లా పునరావాసం పూర్తి చేయనున్నట్లు బుధవారంనాడు ముఖ్యమంత్రి చెప్పారు. ఆ లెక్కలు చూసినా మొదటి దశకు సంబంధించిన ఆర్‌అండ్‌ఆర్ అమలు సైతం ఇంకా ఆమడదూరంలో వుందని తేటతెల్లమవుతోంది.డయాఫ్రం వాల్‌ను నాణ్యంగా నిర్మించనందున వరదలకు దెబ్బతిన్నది. విదేశీ నిపుణులు సైతం దీన్ని నిర్ధారించారు కానీ వారిచ్చిన నివేదికను బహిరంగపర్చలేదు. మరమ్మతులకు అదనంగా రూ.900 కోట్లు ఇచ్చారేతప్ప డయాఫ్రం వాల్ దెబ్బతినడానికి కారణమైన కాంట్రాక్టర్లపై ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. నిర్మాణంలో అవకతవకలను సరిచేయడానికి భవిష్యత్‌లో డ్యాం భద్రతకు అవసరమైన చర్యలను పారదర్శకంగా తీసుకోవాలి. కానీ డయాఫ్రం వాల్ దెబ్బతిన్నా కనిపెట్టలేక పోయారని, గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఆరేడు సంవత్సరాలు ఆలస్యం అవుతోందని సిఎం చంద్రబాబు చెప్పారే తప్ప అందుకు కారణమైన కాంట్రాక్టర్, ఆనాటి పనులు సర్టిఫైచేసిన ఉన్నతాధి కారులు, గత ప్రభుత్వంలో ఈ అంశాల్లో నిర్ణయాలు చేసినవారిపై ఎలాంటి చర్యలనూ వెల్లడించలేదు. ఇప్పటికైనా ముందు నిర్వాసితులను ఆదుకోవాలి. దుబారా హెలికప్టర్ ఖర్చులు తగ్గించుకుని వారికి న్యాయం చేయాలి.

# స్లీపర్ బస్సు ప్రమాదాల నివారణకు చర్యలు

- గుర్తింపు పొందిన సంస్థలకే తయారీ పనులు
- ప్రమాదాలతో కేంద్రం నిర్ణయం
- బిల్లును సిద్ధం చేసిన అమెరికా





**న్యూఢిల్లీ, జనవరి 9:** స్లీపర్ బస్సు ప్రమాదాలను అరికట్టేం దుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై స్థానికంగా పనిచేసే మాన్యువల్ స్లీపర్ బస్సు బాడీ బిల్డర్లకు కాకుండా.. కేంద్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన ఆటోమొబైల్ కంపెనీలు, తయారీ సంస్థలకే బస్సుల తయారీకి అనుమతి ఉంటుందని కేంద్ర రోడ్డు రవాణా శాఖ ప్రకటన జారీ చేసింది. గత ఏడాది దేశంలోని పలు రాష్ట్రాల్లో ఘోర బస్సు ప్రమాదాలు జరిగిన విషయం తెలిసిందే. ప్రైవేటు స్లీపర్ బస్సులు ప్రమాదానికి గురవడంతో పెద్ద సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ చర్యలకు ఉపక్రమించారు. ఏపీ, రాజస్థాన్ సహా పలు రాష్ట్రాల్లో జరిగిన బస్సు ప్రమాదాల్లో ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ఈ బస్సు ప్రమాదాలకు అనేక కారణాలు ఉన్నాయని నివేదికల్లో తేలిందన్నారు. భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వల్లే ప్రమాదాలు జరిగినట్లు బయటపడిందన్నారు. అంతే కాకుండా అగ్నిప్రమాదం జరిగిన సమయాల్లో మంటలను నియంత్రించేందుకు అవసరమైన పరికరాలు బస్సుల్లో లేకపోవడం కూడా ప్రమాదానికి కారణమైందని చెప్పారు. అలాగే బస్సుల్లో తరచూ తనిఖీలు చేపట్టకపోవడం కూడా మరో కారణమని నివేదికల్లో తేలిందని చెప్పారు. మరోసారి ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర మంత్రి వెల్లడించారు. బస్సు ప్రమాదాల నివారణకు కేంద్ర ప్రభుత్వం ద్వారా గుర్తింపు పొందిన సంస్థలు మాత్రమే బస్సులను తయారు చేయాలనే నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. ఇప్పుడు ఉన్న అన్ని స్లీపర్ బస్సుల్లో అగ్నిప్రమాద గుర్తింపు వ్యవస్థ, ప్రతి ఎమ్జం÷న్సీ ఎగ్జిట్ వద్ద సుత్తి, అత్యవసర లైటింగ్ వంటి సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. నిబంధనలను ఉల్లంఘించే బస్సులు, అలాగే ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు జారీ చేసే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆదేశించారు. దేశంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆధునిక సాంకేతికతను వినియోగించేందుకు చర్యలు చేపట్టినట్లు కేంద్రమంత్రి తెలిపారు. కార్లలో ఉచిత స్పెక్ట్రమ్‌ను ఉపయోగించి వాహనం నుంచి వాహనానికి కమ్యూనికేషన్ టెక్నాలజీని ప్రవేశపెట్టాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు వెల్లడించారు. ఈ ÷ఎ2÷ఎ టెక్నాలజీ ద్వారా వాహనాలు తమ వేగం, స్థానం, దిశ వంటి కీలక సమాచారాన్ని సమీప వాహనాలతో పంచుకోగలవని ఆయన వివరించారు. టెక్నాలజీ వల్ల అకస్మాత్తుగా బ్రేక్ వేసినా.. రోడ్డుపై వాహనాలు ఆగి ఉన్నా.. మిగతా వాహనాలకు అలర్ట్ వెళ్తుందని కేంద్ర మంత్రి తెలిపారు. తద్వారా ప్రమాదాలను నివారించే అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ ఏడాది చివరి నాటికి ఈ వైర్‌లెస్ కమ్యూనికేషన్ వ్యవస్థను అన్ని వాహనాల్లో అభివృద్ధి చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వెల్లడించారు. ఈ సాంకేతికత రోడ్డు భద్రతను మరింత మెరుగుపరుస్తుందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆశాభావం వ్యక్తం చేశారు.

# రచ్చకెక్కిన బెంగాల్ రాజకీయం

- ఈడీ చర్యలపై మమతా నిరసన ప్రదర్శన
- మమతా బెనర్జీ తీరుపై మండిపడ్డ బీజేపీ
- విచారణకు అడ్డుపడడంపై సుప్రీంలో ఈడీ పిటిషన్



**కోల్‌కతా, జనవరి 9:** ఇండియన్ పొలిటికల్ యాక్షన్ కమిటీ, దాని సహ వ్యవస్థాపకుడు ప్రతీక్ జైన్‌పై ఈడీ దాడుల వ్యవహారం రచ్చకెక్కింది. దీనిపై శుక్రవారం నాడు కేంద్రం, పశ్చిమబెంగాల్ ప్రభుత్వం మధ్య ఘర్షణ మరింత తీవ్రమైంది. అవినీతిలో కూరుకుపోయారంటూ తనపై బీజేపీ చేస్తున్న ఆరోపణలు, ఈడీ చర్యలపై ముఖ్య మంత్రి మమతాబెనర్జీ.. కోల్‌కతా రోడ్లపైకి వచ్చి భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. మరోవైపు ఈడీ సైతం కోల్‌కతా హైకోర్టు విచారణపై సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ప్యాక్‌పై ఈడీ దాడులకు సంబంధించి దాఖలైన పలు పిటిషన్లపై కోల్‌కతా హైకోర్టు జస్టిస్ సువ్ర ఘోష్ విచారణ చేపట్టినప్పటికీ భారీగా జనం హాజరుకావడంతో ఆయన కోర్టు రూమ్‌ను విడిచిపెట్టి వెళ్లిపోయారు. గత వారం రోజులుగా కోర్టుకు సెలవులు ఉండగా.. ఈ అంశంపై వచ్చే బుధవారం తిరిగి విచారణ చేపట్టనున్నారు. కోల్‌కతా హైకోర్టులో కేసు విచారణ వాయిదా పడటంతో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్‌ను ఈడీ శుక్రవారం ఆశ్రయించింది. తక్షణ విచారణ కోసం ధర్మాసనం ఏర్పాటు చేయాలని కోరింది. కాగా, హైకోర్టులో శుక్రవారం విచారణ సందర్భంగా ఈడీ తమ వాదన వినిపిస్తూ, ఐప్యాక్ కార్యాలయం, జైన్ నివాసంలో తాము సోదాలు నిర్వహిస్తుండగా అధికారులతో అడ్డగించడం ద్వారా మమతా బెనర్జీ అధికార దుర్వి నియోగానికి పాల్పడ్డారని ఆరోపించింది. దీనిపై జైన్, తృణమూల్ కాంగ్రెస్ కౌంటర్ పిటిషన్ దాఖలు చేసింది. తృణమూల్ కాంగ్రెస్ ఎన్నికల వ్యూహానికి సంబంధించిన డాక్యుమెంట్లను సీజ్ చేయాలని ఈడీ ప్రయత్నించిందని ఆ పిటిషన్‌లో ఆరోపించారు. ఒకవైపు కోర్టు విచారణ జరుగుతుండగా మరోవైపు ఈడీ దాడులకు నిరసనగా ముఖ్యమంత్రి మమతాబెనర్జీ జాదవ్‌పూర్ నుంచి హజ్రా క్రాసింగ్ వరకూ 5 కిలోమీటర్ల మేరకు పాదయాత్ర నిర్వహించారు. పెద్దఎత్తున కార్యకర్తలు, పార్టీ నేతలు ఇందులో పాల్గొన్నారు. ఏం చేసైనా సరే పశ్చిమబెంగాల్ ఎన్నికల్లో గెలవాలని బీజేపీ ప్రయత్నాలు చేస్తోందని మమతా బెనర్జీ, తృణమూల్ నేతలు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అయితే ఈ ఆరోపణలను బీజేపీ తోసిపుచ్చింది. టీఎంసీ చీఫ్ అవినీతి ఊబిలో కూరుకుపోయారని, ఈడీ అధికారులను బెదిరిస్తున్నారని బీజేపీ సీనియర్ నేత రవిశంకర్ ప్రసాద్ ఆరోపించారు. మమతా చర్యల వెనుక అనేక అనుమానాలు ఉన్నాయని.. తనను, తమ పార్టీని చిక్కుల్లోకి నెట్టే కీలకమైన సమాచారాన్ని తొలగించేందుకు ఆమె ప్రయత్నిస్తున్నారని రవిశంకర్ ప్రసాద్ విమర్శించారు.

# కోల్‌కతాలో ఈడీ దాడులకు నిరసన

**హోంమంత్రి అమిత్ షా నివాసం ముందు టీఎంసీ ఆందోళన**

**న్యూఢిల్లీ, జనవరి 9:** కోల్‌కతాలో ఈడీ దాడులను ఖండిస్తూ టీఎంసీ ఎంపీలు ఢిల్లీలోని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా కార్యాలయం ముందు నిరసనలు చేపట్టారు. శుక్రవారం ఉదయం టీఎంసీ ఎంపీలు డెరెక్ ఓబ్రెయిన్, శతాబ్ది రాయ్, మహువా మొయిత్రా, కీర్తి ఆజాద్‌తో పాటు మరికొంతమంది నిరసనలు చేపట్టారు. అమిత్ షాకు వ్యతిరేకంగా నినాదాలు చేయటం మొదలెట్టారు. పోలీసులు రంగంలోకి దిగి వారిని అక్కడి నుంచి పంపించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో పోలీసులు, ఎంపీలకు మధ్య తోపులాట జరిగింది. పోలీసులు అతి కష్టం మీద వారిని అక్కడి నుంచి పార్లమెంట్ స్ట్రీట్ పీఎస్‌కు తరలించారు. రాజకీయ కన్‌స్టలెన్సీ సంస్థ ఐప్యాక్ చీఫ్ ప్రతీక్ జైన్ నివాసంలో గురువారం ఈడీ సోదాలు నిర్వహించింది. కోల్‌కతాలోని ఆయన నివాసంలో ఈడీ సోదాలు జరుగుతున్న సమయంలో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అక్కడకు చేరుకున్నారు. ఈడీ తీరును ఆమె తీవ్రంగా తప్పుబట్టారు. ఈ సందర్భంగా మమతా మీడియాతో మాట్లాడుతూ.. 'మా ఐటీ సెల్ చీఫ్ ఇంట్లో సోదాలు నిర్వహించారు. మా పార్టీకి సంబంధించిన దస్త్రాలు, హార్డ్ డిస్క్‌లను స్వాధీనం చేసుకుంటున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి మా పార్టీ అభ్యర్థుల వివరాలు వాటిలో ఉన్నాయి. వాటిని వెనక్కు తీసుకున్నారని అన్నారు. మా పార్టీకి సంబంధించిన డాక్యుమెంట్లను ఈడీ తీసుకోవచ్చా? నేను ఇలాగే బీజేపీ ఆఫీసుకు వెళితే పరిస్థితి ఏమిటి? ఓటర్ జాబితా సమగ్ర సవరణ పేరిట





ఇప్పటికే 5 లక్షల మంది పేర్లను తొలగించారు. కేవలం ఎన్నికలు జరగనున్నాయనే ఇలా చేస్తున్నారు'.. అంటూ మండిపడ్డారు. కాగా, కేంద్రం రాజకీయ లబ్ది కోసం ఈడీని అస్త్రంగా వాడుతోందని టీఎంసీ పార్టీ నేతలు అంటున్నారు. ఈ మేరకు సోషల్ మీడియా వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు సైతం పెడుతున్నారు.

# శబరిమల ప్రధాన పూజారి అరెస్టు

**శబరిమల బంగారం తాపడాల కేసులో కీలక పరిణామం**

**తిరువనంతపురం, జనవరి 9:** కేరళలోని శబరిమల ఆలయంలో బంగారం తాపడాల కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆలయ ప్రధాన పూజారి కందరారు రాజీవరును సిట్ అధికారులు తాజాగా అరెస్టు చేశారు. పలు నివేదికల ప్రకారం.. బంగారు తాపడాల చోరీ కేసులో ఆయన పాత్ర కూడా ఉన్నట్లు విచారణలో తేలడంతో అరెస్టు చేసినట్లు సమాచారం. ఈ సందర్భంగా పలువురు సిట్ అధికారులు మాట్లాడుతూ.. శుక్రవారం తెల్లవారుజామున 4.30 గంటల సమయంలో సిట్ అధికారుల బృందం ఆయన్ను అదుపులోకి తీసుకుందని వివరించారు. విచారణ అనంతరం శబరిమల ఆలయ ప్రధాన పూజారి కందరారు రాజీవరును అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడైన ఉన్నికృష్ణన్ పొట్టితో రాజీవరుకు సన్నిహిత సంబంధాలు ఉన్నట్లు విచారణలో గుర్తించినట్లు అధికారులు తెలిపారు. నిజానికి శబరిమలకు ఉన్ని కృష్ణన్ పొట్టిని తీసుకువచ్చింది కూడా తంత్రి కందరారు రాజీవరేనని ఇతర నిందితులు తమ వాంగ్మూలంలో తెలిపినట్లు అధికారులు పేర్కొన్నారు. బంగారు తాపడాల చోరీ గురించి ఆయనకు ఫస్ట్ నుంచే సమాచారం ఉందని తెలిపారు. ఈ చోరీపై ఈడీ కేసు





÷ల్ చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. 2019లో కేరళలోని శబరిమల ఆలయం గర్భగుడి ముందున్న ద్వారపాలక విగ్రహాలపై బంగారు పూత పూసిన రాగి తాపడాలను మరమ్మతుల నిమిత్తం తొలగించారు. ఉన్ని కృష్ణన్ అనే దాత వాటిని సరిచేయించి కొత్త బంగారు పూత తాపడాలను అందిస్తానని తీసుకెళ్లారు. ఆ టైంలో ఈ పనిని పూర్తి చేయడానికి చెన్నైలోని ఓ కంపెనీకి ఇచ్చారు. ఆ రాగ తాపడాలను తొలగించే టైంలో రికార్డుల్లో వాటి బరువును 42.100 కిలోలుగా పేర్కొన్నారు. అయితే ఎలక్ట్రోప్లేటింగ్ ప్రక్రియ పూర్తైన తర్వాత వాటిపై ఉండే బంగారంలో కొంత కనిపించకుండా పోయిందని ఆ కంపెనీ వెల్లడించింది. ఇందులో ఏదో తిరకాసు జరిగినట్లు అధికారులు గుర్తించి, విచారణ చేపట్టారు. ఈ కేసు విచారణలో ఉన్ని కృష్ణన్ సహా పలువురు ప్రధాన అధికారులు నిందితులుగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు.







# కోరుట్లలో గన్ కల్చర్!

## ‘ఎయిర్ టెల్’ ఉద్యోగులపై ‘సెల్ పాయింట్’ నిర్వాహకుల ‘హల్‌చల్’

- మా అనుమతి లేకుండా ఇక్కడ వ్యాపారమే చేయొద్దని ‘వార్నింగ్’
- తుపాకులు.. తల్వార్.. కత్తులతో ‘బెదిరింపులు’
- రూ.10 లక్షల డిమాండ్.. రూ.30 వేలు వసూలు
- ఐదుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు
- ముగ్గురి రిమాండ్.. మరో ఇద్దరిపై నిఘా
- తుపాకులు.. తల్వార్.. కత్తులు.. సెల్ ఫోన్ల స్వాధీనం
- భవిష్యత్ లో ఇంకెవరినైనా.. ఇంకెప్పుడైనా బెదిరిస్తే ‘పీడీ యాక్ట్’ తప్పదని కోరుట్ల సీఐ హెచ్చరిక
- కోరుట్లలో కలకలం సృష్టించిన ఉదంతం





చాప కింద నీరులా కోరుట్లలోనూ ‘గన్ కల్చర్’ మెల్లగా వేళ్లూనుకుంటోందా? అంటే.! ఏమో? నిజమే అయి ఉంటుంది! అని ఈ ఉదంతం అనుమానపడేట్టు భయపెడుతోంది. కానీ, కోరుట్ల సీఐ సురేష్ బాబు, ఎస్సై చిరంజీవి ముందు వారి పప్పులేం ఉడకలేదు. కోరుట్ల పట్టణంలోని వ్యాపార వర్గాలను భయభ్రాంతులకు గురి చేస్తున్న కొందరిని ‘బెదిరింపుల సంస్కృతి’కి కఠినంగా వ్యవహరించి ఆదిలోనే చెక్ పెట్టారు. కోరుట్ల రెండు, మూడు రోజులుగా కలకలం సృష్టించిన ఈ ఉదంతంపై పోలీసుల కథనం ఈ విధంగా ఉంది.

- నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య)

### బెదిరింపుదారులను పట్టించిన వీడియో కాల్

‘ఎయిర్ టెల్’ నెట్వర్క్ సర్వీసులు నిర్వహిస్తున్న ఉద్యోగులను తుపాకులు, కత్తులతో వీడియో కాల్ ద్వారా బెదిరించి భారీగా డబ్బులు డిమాండ్ చేసిన ముగ్గురు వ్యక్తులను కోరుట్ల పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కోరుట్ల ఏరియాలో..మాకు తెలీకుండా..మా అనుమతి లేకుండా ఎయిర్ టెల్ నెట్వర్క్ బిజినెస్ చేయకూడదు..ఒకవేళ ఎవరితో ఎమౌతుందని కొనసాగిస్తే ఏం జరుగుతుందో మాకే తెలీదు.. ఒకవేళ కొనసాగించాలనుకుంటే ‘కోరుట్ల మొబైల్ అసోసియేషన్’కు రూ.10 లక్షలు చెల్లించాల్సిందేనని, లేదంటే వ్యాపారం చేయనివ్వమని బెదిరింపులకు పాల్పడినట్లు బాధితులు ఫిర్యాదు చేశారు. తుపాకులు, కత్తులు చూపిస్తూ వీడియో కాల్ చేయడంతో భయాందోళనకు గురైన ఎయిర్టెల్ సిబ్బంది, ఆన్‌లైన్ ట్రాన్సాక్షన్ ద్వారా రూ.30 వేలు పంపించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ ఘటనపై ఎయిర్టెల్ డివిజనల్ డిస్ట్రిబ్యూటర్ దండబోయిన అరుణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కోరుట్ల పోలీస్ స్టేషన్ లో మార్త శివకుమార్ ( కోణార్క్ సెల్ పాయింట్ ), భోగ శ్రీనివాస్ (శీను సెల్ పాయింట్), అడ్డగట్ల సురేష్ (సాయిమణి సెల్ పాయింట్) అనే ముగ్గురిపై కేసు నమోదు చేసినట్టు కోరుట్ల సీఐ సురేష్ బాబు తెలిపారు. అయితే.. మరో ఇద్దరు విక్టరీ సెల్ పాయింట్ యజమాని మచ్చ వెంకటరమణ, మానస సెల్ పాయింట్ యజమాని పిన్నంశెట్టి శ్రీనివాస్ ను తమకు తెలీకుండా ఎటూ వెళ్లరాదని, నిఘా ఉంచుతామని పోలీసులు హెచ్చరించినట్టు సమాచారం.





### ఢిల్లీ నుంచి డీజీపీకి ఫోన్ కాల్!?

‘ఎయిర్ టెల్’ హెడ్ క్వార్టర్స్ ఢిల్లీ నుంచి తెలంగాణ డీజీపీ శివధర్ కు ఫోన్ కాల్ రావడంతో ‘చిన్నదనుకున్న సమస్య’ తీవ్రమైంది. డీజీపీ నుంచి జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ కు సమాచారం అందింది. దీంతో ఎస్పీ ఆదేశాల మేరకు మెట్ పల్లి డీఎస్పీ ఏ రాములు ఆధ్వర్యంలో కోరుట్ల సీఐ సురేష్ బాబు, ఎస్సై చిరంజీవి రెండు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గురువారం సాయంత్రం నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి ఒక ఎయిర్ గన్ రైఫిల్, ఒక ఎయిర్ గన్ పిస్టల్, ఒక తల్వార్, మూడు చిన్న కత్తులు బెదిరింపులకు ఉపయోగించిన సెల్‌ఫోన్లు స్వాధీన పర్చుకున్నారు. నిందితులను శుక్రవారం కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.

### ప్రధాన నిందితుడికి గుండెపోటు

ఈ బెదిరింపుల ఉదంతంలో ప్రధాన నిందితుడిగా పేర్కొన్న శివకుమార్.. రిమాండ్ కు కొద్ది సమయం క్రితం ‘గుండె పోటు’కు గురయ్యారు. వెంటనే గమనించిన పోలీసులు అతన్ని హుటాహుటిన పట్టణంలోని ‘ఆదిత్య హాస్పిటల్’కు తరలించి చికిత్స అందించారు. అతను కోలుకున్నాడని వైద్యులు నిర్ధారించాక పోలీసుల ఫార్మాలిటీస్ అనంతరం రిమాండ్ కు తరలించారు.

### బెదిరింపులకు పాల్పడితే చట్టపరమైన చర్యలు

భవిష్యత్తులో కోరుట్ల పట్టణంలో వ్యాపారస్తులు, రియల్టర్లు, రైస్ మిల్లర్స్ లేదా ఇతర వర్గాలను బెదిరించి డబ్బులు వసూలు చేసే ప్రయత్నం చేస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ బీ సురేష్ బాబు హెచ్చరించారు. అవసరమైతే రౌడీషీట్లు ఓపెన్ చేసి, పీడీ యాక్ట్ నమోదు చేస్తామని స్పష్టం చేశారు.

### అసోసియేషన్ తరపున ‘హల్ చల్’

కోరుట్ల పట్టణంలో ఇటీవలే 60 మంది సెల్ పాయింట్ల యజమానులతో ఒక నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అయితే తమ అసోసియేషన్ బలంగా ఉండాలని గౌరవాధ్యక్షుడిగా శివకుమార్ వ్యాపారపరంగా తీసుకున్న ‘స్టెప్’ అతన్ని కటకటాల పాల్జేసింది. మాకు తెలీకుండా.. మా అనుమతి లేకుండా.. మా షాపుల ముందే వ్యాపారం ఎలా చేస్తారని ‘ఎయిర్ టెల్’ నెట్వర్క్ ఉద్యోగులతో ‘మిస్ బిహేవ్’ చేయడంతో ఇరువర్గాల వారికి వివాదం తలెత్తింది. ఏదైనా ఉంటే మా ‘సంస్థ’ను అడగండి.. మేం కేవలం ఉద్యోగులం మాత్రమే.. మమ్మల్ని ఎందుకు బెదిరిస్తున్నారని వారు నిలదీయడంతో ‘సెల్ పాయింట్’ నిర్వాహకులు కాస్తా మితిమీరి దబాయించిన వైనం తీవ్ర ఘర్షణకు దారి తీసింది. అదికాస్త ‘జూమ్ మీటింగ్’లో ఉన్న ఎంప్లాయిస్ అందరికీ తెలిసేలా వీరి బెదిరింపులు ఉండడంతో తప్పించుకోలేని విధంగా ఇరుక్కుపోయారు.

### ఎదుగుతున్న సమయంలో ఎదురుదెబ్బ!

ఎక్కడి నుంచో చాలా ఏళ్ల క్రితమే కోరుట్ల పట్టణానికి మార్త శివకుమార్ కుటుంబం వలస వచ్చింది. అతని హార్డ్ వర్క్ మూలంగా తనతో పాటు తన తమ్ముళ్లకూ సెల్ పాయింట్లను పెట్టించి ఆర్థిక ఎదుగుదలకు తనవంతు తోడ్పాటును అందిస్తున్నారు. ఈ వ్యాపారంతో పాటు ‘రియల్ దందా’లోనూ అడుగిడి అనతికాలంలోనే మంచి రేంజ్ కి చేరుకున్నారు. అతనికి వ్యాపారపరంగానే గాక.. రాజకీయ పలుకుబడి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, పార్టీ హై కమాండ్ వరకు సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్నట్టు సన్నిహిత మిత్రులు చెబుతుంటారు. ఓ దశలో మంత్రి కొండా సురేఖ తనకు బంధువు, మేనత్త వరసైతదని సమాచారం. ఆ సన్నిహిత పరిచయాలు అధికారులతోనూ ఇంటిమసీ ఏర్పడిందంటారు. ఎంతలా అంటే.. ఇటీవలే ఓ పోలీసు అధికారి తన ‘బర్త్‌డే’ వేడుకలకు ఇతన్ని స్వయంగా పిలిపించుకుని పార్టీ చేసుకునేంత అని సమాచారం.! ఇది ఒక రకంగా అతనికి ఎదుగుతున్న సమయంలో ఎదురుదెబ్బగా చర్చించుకుంటున్నారు.

### చట్టం తనపని తాను చేసుకుపోయింది

ఒకసారి సాక్ష్యాధారాలతో సహా పోలీసుల చేతికి చిక్కితే.. వాడికి సీఎం అయినా, పీఎం అయినా ఒక్కటే.! చట్టం తన పని తాను చేసుకుపోతుంది. ఇందుకు ఉదాహరణ ఇదే! గత ఇరవై రోజుల క్రితమే ఈ వివాదం తలెత్తగా, అది



ముదిరి ఇప్పుడు మెడకు చుట్టుకునేలా మారింది. తనకున్న ఉన్నతస్థాయి పరిచయాలు తనను బయటపడేయక పోతాయానుకున్న అలసత్వం కూడా కారణమై ఉంటుందంటున్నారు అతని మిత్రులు. ఏ స్థాయి రాజకీయ నాయకులు.. ఏ స్థాయి అధికారులు.. అతని ఉప్పు తిన్న పాత్రికేయులు ఈ సమస్య నుండి రక్షించలేకపోయాయి. ఎందుకంటే ‘అతను చేసింది’ తప్పు కాబట్టి.. చట్టం ఇంకా బలమైంది కాబట్టి.. ఫైనల్ చట్టమేగా దోషిగా నిరూపించేది.? కూర్చుండి మాట్లాడుకోవాల్సిన చోట.. అహానికి.. ఏకఛత్రాధిపత్యానికి.. నాదే నడవాలన్న బేషజానికి వెళ్లి అనవసరపు ‘వివాదాన్ని’ పీకకుచుట్టుకున్నారని వాదనలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో నడిరోడ్డుపై గొడవలు పడడం.. బహిరంగంగా బెదిరించడం.. వీడియో కాల్‌లో వార్నింగ్‌లివ్వడం.. అన్నిటి కన్నా ముఖ్యంగా తుపాకులు.. రైఫిల్‌లు.. తల్వార్.. బటన్ చాకులతో బెదిరించడం వంటివి మాత్రం ఎవరూ ఒప్పుకోలేని తప్పిదమని పట్టణంలో చర్చానీయాంశమైంది. ఇది కరెక్ట్ కాదు.. కోరుట్లలో కొత్తగా ఈ ‘గన్‌కల్చర్’ ఆనవాళ్లు ఏంటని పోలీసులు అగ్గి మంటమీద ఉన్నారు. ఈ విష సంస్కృతిని ఎవరు పోషించినా వారు ‘కఠిన శిక్ష’ అనుభవించక తప్పదని పోలీసులు తీవ్ర హెచ్చరికలు జారీ చేస్తున్నారు.



# 'ఫజుల్ సార్' మనకిక లేరు



## సీనియర్ జర్నలిస్టు ఫజుల్ రహ్మాన్ ఆకస్మిక మృతి

- హైదరాబాద్ నుంచి హన్మకొండకు ఆయన మృతదేహం తరలింపు
- శనివారం హుస్నాబాద్‌లో అంత్యక్రియలు
- శోకసంద్రంలో జర్నలిస్టు కుటుంబాలు
- ఆత్మీయుడిని కోల్పోయామని కంటతడిపెట్టిన బాల్య స్నేహితులు



ముప్పై ఎనిమిదేళ్లకు పైగా 'ఫజుల్ రెహమాన్ సార్' జర్నలిజపు తోటలో అక్షర సేద్యం చేసిన తోటమాలి అకస్మాత్తుగా అందరినీ వదిలి కానరాని లోకాలవైపు కనుమరుగైపోయారు. ఆయన మృతి ఒక్కసారిగా పాత్రికేయ ప్రపంచాన్ని దు'ఖసాగరంలో ముగించింది. ఆయన మరణవార్త విన్న సన్నిహితులు, ఆయనతో కలిసి పని చేసిన సహోద్యోగుల గుండె బరువెక్కింది. సోషల్‌మీడియా వేదికగా ఆయన వ్యక్తిత్వం, సోదరభావం, ఆయనతో అనుబంధం ఇలా ఒక్కొక్కటి పంచుకోవడం కనిపించింది.

- నేటి సాక్షి, హైదరాబాద్

### పాత్రికేయ వృత్తిలో పరిచయం లేని వ్యక్తి

'ఫజుల్ రహ్మాన్' జర్నలిజపు ప్రపంచంలో పరిచయమక్కరలేని పేరు. హుస్నాబాద్ వాస్తవ్యుడైన సీనియర్ జర్నలిస్టు ఫజుల్ రహ్మాన్ (65) హఠాత్తుగా క్యాన్సర్ బారిన పడి, శుక్రవారం ప్రాణాలు వదిలారు. ఆయన మృతి వార్త విన్నప్పుడు, చాలామంది హృదయం బరువెక్కింది. దాదాపు 38 సంవత్సరాల పాటు జర్నలిజం రంగంలో తనదైన ముద్ర వేసిన ఆయన, ఆంధ్రప్రభ, ఆంధ్రజ్యోతి, సాక్షి, దిశ, ముద్ర, వంటి ప్రముఖ పత్రికల్లో వివిధ హోదాల్లో పనిచేశారు. ప్రస్తుతం హైదరాబాద్ కేంద్రంగా 'ప్రతిపక్షం' దినపత్రికను నిర్వహిస్తూ, సమాజానికి సత్యాన్ని అందించే ప్రయత్నంలో ఉండేవారు. కానీ, విధి క్రూరంగా ఆయన్ను మన నుంచి లాగేసుకుంది.



### ఆయన సేవలు చిరస్మరణీయం

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏపీయుడబ్ల్యూజే, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో టీయూడబ్ల్యూజే సంఘాలకు ఆయన అందించిన సేవలు చిరస్మరణీయం. జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడారు. సమాజంలో అసమానతలు, అవినీతి వంటి సమస్యలపై కలం పదునెక్కించారు. ఆయన రచనలు కేవలం వార్తలు కాదు, ఒక ఆత్మకథలా.. ప్రజల గాయాలను మాన్పే మందులా ఉండేవి. ఎంతోమంది యువ జర్నలిస్టులకు మార్గదర్శకుడిగా నిలిచారు.

### ఆర్థికం ఆయన్ను ఓడించింది.. క్యాన్సర్ గెలిచింది

'సత్యం ఎప్పుడూ బలమైనది' అని ఆయన నమ్మకం.. ఆయన జీవితంలో ప్రతిఫలించింది. కానీ, జీవితం ఎంత కష్టమైనదో ఆయనకు తెలుసు. కొంతకాలంగా ఆయన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కుటుంబాన్ని పోషించడం, పత్రిక నిర్వహణ.. ఇవన్నీ ఒంటరిగా సాగించారు. వారం రోజుల క్రితం నిమ్స్ ఆసుపత్రిలో చేరారు. టీయూడబ్ల్యూజే సంఘం ఆయనకు మెరుగైన చికిత్స అందించేందుకు ఎంతో కృషి చేసింది. డాక్టర్లు ప్రాణాలు కాపాడేందుకు ప్రయత్నించారు. కానీ, క్యాన్సర్ ఆయన్ను గెలిచింది. ఆయన పోరాటం చూస్తుంటే, కళ్లు చెమర్చక తప్పదు. ఒకవైపు ఆరోగ్య సమస్యలు, మరోవైపు కుటుంబ బాధ్యతలు.. ఆయన ఎదుర్కొన్న బాధలు ఊహించుకుంటే హృదయం ద్రవిస్తుంది. ఆయన కుటుంబం ఇవాళ ఒంటరిగా మిగిలింది. భార్య, పిల్లలు.. వారి భవిష్యత్తు ఎలా? ఆర్థిక కష్టాల మధ్య ఆయన లేకుండా పోవడం ఎంత విషాదకరం! టీయూడబ్ల్యూజే సంఘం అధ్యక్షులు కే విరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి కే రాంనారాయణ ఆయన మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. సంఘం ఆయన కుటుంబానికి అండగా నిలుస్తుందని, ప్రభుత్వ సహాయం అందేలా కృషి చేస్తుందని తెలిపారు. కానీ, ఆయన స్థానం ఎవరూ భర్తీ చేయలేరు. ఆయన రచనలు, ఆయన సేవలు మనలో జీవించి ఉంటాయి.



### బరువెక్కిన గుండెనిండా.. బాల్య స్నేహితుల జ్ఞాపకాలు

ఫజుల్ గారూ.. మీరు మనల్ని వదిలి వెళ్లిపోయారు కానీ, మీ జ్ఞాపకాలు మా కళ్లలో కన్నీళ్లుగా మిగిలాయి. మీరు పోరాడిన సమాజం కోసం, మీరు వెలిగించిన జ్యోతి కోసం మేం కృషి చేస్తాం. మీ ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నాం. ఓం శాంతి... అల్లాహ్ మీకు జన్నత్ ప్రసాదించుగాక! అంటూ బాల్య స్నేహితులైన ఆంధ్రజ్యోతి దినపత్రిక బ్యూరో నగునూరి శేఖర్, దిశ ఎడిటర్ మార్కండేయ, హుస్నాబాద్ ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్, రచయిత అన్నవరం దేవేందర్ తో ఎందరో ఆయనకు అశ్రునివాళులు అర్పించారు.




### ఖాళీ సమయంలో 'కలాల కరచాలనం'

ఆయన తన ఖాళీ సమయాన్ని వృథా చేయకుండా 'ఫేస్ బుక్' వేదికగా తన బాల్యమిత్రులను.. తోటి సహచర జర్నలిస్టు ఆప్త మిత్రుల 'గుండె తలుపు'లను తట్టి మట్టిపరిమళాలను తన కలంతో సోషల్ మీడియా ద్వారా ప్రపంచానికి అందించారు. 'కలాల కరచాలనం' అనే పేరుతో ఆయన నిర్వహించిన ఇంటర్వ్యూ సిరీస్ ఆయన 'ఫేస్‌బుక్'లో ఒక ప్రత్యేక ఆకర్షణ. ఈ సిరీస్‌లో తెలుగు సాహిత్యం, జర్నలిజం, సామాజిక ఉద్యమాలకు చెందిన ప్రముఖులతో ఆయన చేసిన సంభాషణలు భావోద్వేగాలను కలిగించేలా ఉంటాయి. ఆ ఇంటర్వ్యూలు కేవలం ప్రశ్నలు-జవాబులు మాత్రమే కాదు.. ఒక స్నేహితుడు తన స్నేహితులతో మాట్లాడుతున్నట్టు, హృదయపూర్వకంగా, గౌరవంగా సాగేవి.

### కొన్ని గుర్తుండిపోయే ఇంటర్వ్యూలు

ప్రముఖ తెలుగు సాహిత్యవేత్తలతో (కవులు, కథకులు, విమర్శకులు) చేసిన సంభాషణలు ఉ ఆయన ప్రశ్నల్లో సాహిత్య లోతు, జీవిత అనుభవాలు కలిసి ఒక అద్భుతమైన కథనంగా మారేవి. జర్నలిజం రంగంలో తనతో కలిసి పనిచేసిన సీనియర్, జూనియర్ జర్నలిస్టులతో ఉ ఆ పాత రోజుల గురించి, పత్రికా రంగంలో ఎదురైన సవాళ్ల గురించి, సత్యప్రకటనకు చేసిన పోరాటాల గురించి మాట్లాడుతూ ఆయన కళ్లలో కనిపించే ఆనందం, గర్వం చూస్తే మనకు కూడా గొంతు పూడుకుపోతుంది.!

సామాజిక ఉద్యమాల్లో పాల్గొన్న వ్యక్తులతో తెలంగాణ ఉద్యమం, మైనారిటీ హక్కులు, ప్రజా సమస్యలపై ఆయన ఇచ్చిన స్పేస్ ఆయన మానవతావాది అని నిరూపిస్తుంది. ఆ ఇంటర్వ్యూల్లో ఒకటి గుర్తుంది ఉ ఒక ప్రముఖ కవితో చేసినది. ఆయన 'మీరు రాసిన పద్యాల్లో నిజ జీవిత బాధలు ఎలా కలిసిపోయాయి?' అని అడిగితే, ఆ కవి 'ఫజల్ గారు.. మీలాంటి స్నేహితుడు అడిగినప్పుడు మాటలు బయటకు రావడమే కాదు, గుండెలోంచి బయటకు వస్తాయి' అని భావోద్వేగంగా చెప్పారు. అదేవిధంగా ఓ సామాజిక ఉద్యమకారుడితో తెలంగాణ ఉద్యమం లేదా మైనారిటీ హక్కులపై మాట్లాడుతూ.. 'పోరాటం గెలిచాం కానీ, గెలుపు తర్వాత వచ్చిన నిరాశలు ఎలా భరిస్తున్నారు?' అని ప్రశ్నిస్తే అతని సమాధానం: 'ఫజల్ గారు.. మీలాంటి వాళ్లు ఉన్నంత కాలం నిరాశ రాదు. మీరు అడిగిన ప్రశ్నలే మాకు కొత్త ఆశ'. ఇక్కడ ఆయన సంభాషణలు కేవలం ఇంటర్వ్యూ కాకుండా, ఒక మద్దతు, ఒక బలం అయ్యేవి. 'కలాల కరచాలనం' అంటే ఆయన చేతులు చాచి మరో మనిషి హృదయాన్ని తాకడం. ఆ సిరీస్‌లో ఉన్న ఇంటర్వ్యూలు చదివితే ఇప్పటికీ కళ్లలో నీళ్లు తిరుగుతాయి ఉ ఎందుకంటే అవి సత్యం, స్నేహం, బాధలు కలిసినవి. ఫజుల్ సార్ లేకుండా ఆ సిరీస్ పూర్తి కాలేదు.. కానీ ఆయన మాటలు, ఆయన ప్రశ్నలు మనలో శాశ్వతంగా జీవిస్తాయి. అలాంటి సంభాషణలు ఆయన ఫేస్‌బుక్‌లో ఇప్పటికీ చదివితే కళ్లు చెమ్మగిల్లుతాయి. ఫజల్ సార్ కేవలం జర్నలిస్ట్ మాత్రమే కాదు.. సాహిత్య స్నేహితుడు, సహోద్యోగులకు అన్నగా.. అండగా నిలిచిన వ్యక్తి, సమాజానికి అద్దం పట్టిన కలం. 'కలాల కరచాలనం' ద్వారా ఆయన చేసిన సేవ ఎప్పటికీ మరచిపోలేనిది. ఆయన లేకుండా ఆ టైమ్‌లైన్ ఇప్పుడు శూన్యంగా అనిపిస్తుంది.. కానీ, ఆయన పేరు, ఆయన మాటలు, ఆయన స్నేహాలు అక్కడే జీవిస్తున్నాయి. ఆయన ఆత్మకు శాంతి కలగాలని మళ్లీ మళ్లీ ప్రార్థిస్తున్నాం. ఓం శాంతి... అల్లాహ్ రహ్మత్ ఉండుగాక.!!

- బాధతప్త హృదయంతో నేటి సాక్షి బృందం






# కెంద్రా లస్ట్‌తో విరాట్ కోహ్లీ..?

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అతనికి భారత్‌లోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా అభిమానులు ఉన్నారు. శత్రు దేశం పాకిస్థాన్‌లోనూ కోహ్లీ అంటే పడి చచ్చే అభిమాన గణం ఉంది. దాంతో కోహ్లీ తరుచూ వార్తల్లో నిలుస్తూ ఉంటాడు. అయితే తాజాగా కెంద్రా లస్ట్ అనే అమెరికా శృంగార తార.. సోషల్ మీడియా వేదికగా విరాట్ కోహ్లీతో ఉన్న ఫోటోను పంచుకోవడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. అనుకోకుండా టీమిండియా స్టార్ విరాట్ కోహ్లీని యూకేలో కలిసానని కెంద్రా లస్ట్ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఓ ఫొటోను పంచుకుంది. ఈ పోస్ట్‌కు కెంద్రా లస్ట్.. 'అనుకోకుండా జరిగే సమావేశాలు ఎప్పుడూ అత్యుత్తమంగా ఉంటాయి. ఎంత గొప్ప స్పూర్తి, నిజంగా ఎంత ఎదిగినా ఒదిగి ఉండే వ్యక్తి'అనే క్యాప్షన్ ఇచ్చింది. ఈ ఫొటో క్షణాల్లో వైరల్ కాగా.. ఇది ఫేక్ అంటూ అభిమానులు తేల్చేసారు. ఏఐ జనరెటేడ్ ఫొటో అని కామెంట్ చేస్తున్నారు. విరాట్ కోహ్లీ కుటుంబం లండన్‌లో స్థిర నివాసం ఏర్పరుచుకున్నప్పటికీ.. గత నెలరోజులుగా భారత్‌లోనే ఉన్నాడు. దేశవాళీ వన్డే టోర్నీ విజయ్ హజారే ట్రోఫీ ఆడేందుకు భారత్‌కు వచ్చిన కోహ్లీ.. అప్పటి నుంచి ఇక్కడే ఉంటూ న్యూజిలాండ్‌తో మూడు వన్డేల సిరీస్ కోసం సిద్దమవుతున్నాడు. అలాంటిది కోహ్లీని యూకేలో కెంద్రా లస్ట్ ఎలా కలిసిందని ఫ్యాన్స్ ప్రశ్నిస్తున్నారు. ఈ మధ్య కెంద్రా లస్ట్ తరుచూ ఏఐ జనరేటేడ్ ఫొటోలను పంచుకుంటుంది. ఇటీవల భారత బాలీవుడ్ సూపర్ స్టార్స్ సల్మాన్ ఖాన్, షారూఖ్ ఖాన్‌ను కలిసినట్లు ఏఐ జనరేటెడ్ ఫొటోలను సోషల్ మీడియా వేదికగా పంచుకొని వార్తల్లో నిలిచింది. అంతర్జాతీయ టీ20లతో పాటు టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన విరాట్ కోహ్లీ కేవలం వన్డే ఫార్మాట్ మాత్రమే ఆడుతున్నాడు. వన్డే ప్రపంచకప్ 2027 ఆడటమే లక్ష్యంగా పెట్టుకున్న విరాట్ కోహ్లీ.. తనకు అచ్చొచ్చిన ఫార్మాట్‌లో దుమ్మురేపుతున్నాడు. ఆదివారం వడోదర వేదికగా జరిగే తొలి వన్డేతో మైదానంలోకి అడుగుపెట్టనున్నాడు. విజయ్ హజారే ట్రోఫీలో ఢిల్లీ తరపున రెండు మ్యాచ్‌లు ఆడిన కోహ్లీ సెంచరీ, హాఫ్ సెంచరీ( 131, 77)తో రాణించాడు. సౌతాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్‌లో వరుసగా రెండు సెంచరీలు బాది 302 పరుగులతో ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచాడు.



# ఎప్పటికీ రోహితే నా కెప్టెన్!

## ఐసీసీ ఛైర్మన్ జై షా

టీమ్ఇండియా సీనియర్ బ్యాటర్ రోహిత్ శర్మను ఐసీసీ ఛైర్మన్ జై షా 'కెప్టెన్ణ అని సంబోధించాడు. దీనికి అక్కడున్న రోహిత్ శర్మ కూడా నవ్వులు చిందించాడు. రీసెంట్?గా రిలయన్స్ ఇండస్ట్రీస్ నిర్వహించిన ఈవెంట్?లో టీమ్ఇండియా క్రికెటర్లు రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా, హర్మన్ ప్రీత్ కౌర్‌తోపాటు జై షా కూడా పాల్గొన్నాడు. ఈ ఈవెంట్‌లో మాట్లాడిన జై షా హిట్‌మ్యాన్‌ను కెప్టెన్ అంటూ పిలిచాడు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. 'మన కెప్టెన్ ఇక్కడే కూర్చొని ఉన్నాడు. అతడు టీమ్ఇండియాకు అతడు రెండు ఐసీసీ ట్రోఫీలు అందించాడు. అందుకే నేను రోహిత్‌ను కేవలం కెప్టెన్ అనే పిలుస్తా. 2023 వరల్డ్‌కప్ టోర్నీలో భారత్ వరుసగా పది మ్యాచ్‌ల్లో నెగ్గింది. కానీ, ఆ టోర్నీలో ట్రోఫీ నెగ్గలేకపోయినా, మన జట్టు అభిమానుల హృదయాలు గెలుచుకుంది. తర్వాత నేను 2024 ఫిబ్రవరిలో రాజ్‌కోట్ వేదికగా ఓ విషయం చెప్పాను. వచ్చే ప్రపంచకప్‌లో ట్రోఫీతోపాటు అభిమానుల హృదయాలను కూడా గెలుచుకోబోతున్నాం' అని ఆ ఈవెంట్‌లో జై షా అన్నారు.ఇక ఇదే ఈవెంట్‌లో రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేష్ అంబానీ సతీమణి నీతా అంబానీ సైతం 2024 టీ20 వరల్డ్‌కప్ గురించి ప్రస్తావించారు. ఈ క్రమంలోనే రోహిత్ శర్మపై ప్రశంసలు కురిపించారు. రోహిత్ శర్మ జర్నీ గురించి చెబుతూ అతడు యువతకు స్ఫూర్తి అని అన్నారు. 'రోహిత్ చిన్నప్పుడు తన గ్రాండ్ పేరెంట్స్ వద్ద ఉండేవాడు. క్రికెట్ ప్రాక్టీస్ కోసం కిట్‌తో బొరివాలి నుంచి చర్చ్‌గేట్‌దాకా లోకల్ ట్రైన్‌లో ప్రయాణించేవాడు. అలా ఒక్కో మెట్టు ఎక్కుతూ టీమ్ఇండియా కెప్టెన్ దాకా ఎదిగిన తీరు అద్భుతం. అలా రోహిత్ భారత క్రికెట్‌లో అత్యుత్తమ ఆటగాళ్లో ఒకడిగా నిలిచాడు. అతడి జర్నీ ప్రపంచానికే స్ఫూర్తి. అతడో ఐకానిక్ణ అని నీతా అంబానీ అన్నారు.కాగా, రోహిత్ శర్మ 2021లో టీమ్ఇండియా ఫుల్‌టైమ్ కెప్టెన్‌గా బాధ్యతలు అందుకున్నాడు. 2022 టీ20 వరల్డ్‌కప్‌లో సెమీస్‌లో భారత్ ఓడింది. కానీ ఆ తర్వాత వరుసగా ఆడిన మూడు ఐసీసీ టోర్నీల్లో భారత్‌ను ఫైనల్‌కు తీసుకెళ్లాడు రోహిత్. అతడి కెప్టెన్సీలోనే టీమ్ఇండియా ఏడాది కాలంలో రెండుసార్లు ఐసీసీ టోర్నమెంట్ ఛాంపియన్‌గా నిలిచింది.అలా భారత్ క్రికెట్ జట్టు దాదాపు 17ఏళ్ల తర్వాత 2024లో టీ20 వరల్డ్‌కప్, అలాగే 8ఏళ్ల తర్వాత ఛాంపియన్స్ ట్రోఫీ విజేతగా నిలిచింది రోహిత్ కెప్టెన్సీలోనే. దీంతో భారత్‌కు ఒకటి కంటే ఎక్కువ ఐసీసీ ట్రోఫీలు అందించిన రెండో కెప్టెన్‌గా ధోనీ తర్వాతి స్థానంలో నిలిచాడు. అలా కెప్టెన్‌గా కొంతకాలమే జట్టును నడిపించినప్పటికీ రోహిత్ తనదైన ముద్ర వేశాడు.రోహిత్ సారథ్యంలో 56 వన్డేల్లో భారత్ ఏకంగా 42 విజయాలు సొంతం చేసుకుంది. మరో 12 మ్యాచ్‌ల్లో ఓడింది. ఒక మ్యాచ్ టై కాగా, ఇంకో వన్డేలో ఫలితం తేలలేదు. ఇక టీ20లల్లోనూ రోహిత్ కెప్టెన్సీ రికార్డు ఘనంగానే ఉంది. 62 మ్యాచ్?ల్లో 49 టీ20ల్లో టీమ్ఇండియా విజయం సాధించింది. టీ20 ఫార్మాట్లో అతడి విన్నింగ్ పర్సంటేజ్ 79.03గా ఉంది.కాగా, 2024 వరల్డ్?కప్ ఫైనల్ అనంతరం రోహిత్ టీ20లకు గుడ్‌బై చెప్పేశా. ఇక గతేడాది మే నెలలో సుదీర్ఘ ఫార్మాట్ టెస్టులకు కూడా రిటైర్మెంట్ పలికాడు. ప్రస్తుతం అతడు వన్డేల్లోనే ఆడుతున్నాడు. అయితే గతేడాది ఆస్ట్రేలియా సిరీస్‌కు ముందు రోహిత్‌ను బీసీసీఐ కెప్టెన్ బాధ్యతల నుంచి తప్పించింది. యంగ్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్‌ను మేనేజ్‌మెంట్ వన్డే, టెస్టు ఫార్మాట్‌కు కెప్టెన్‌గా నియమించింది. ఇక టీ20లకు సూర్యకుమార్ యాదవ్ సారథిగా వ్యవహరిస్తున్నాడు.

# ఇప్పుడు ప్రపంచ క్రికెట్ దృష్టి వైభవ్ సూర్యవంశీ వైపు

టీమిండియా యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ ఇప్పుడు ప్రపంచ క్రికెట్ దృష్టిని తనవైపు తిప్పుకున్నాడు. జింబాబ్వే వేదికగా జరగనున్న అండర్-19 వరల్డ్ కప్ 2026 కోసం భారత జట్టు ఇప్పటికే అక్కడికి చేరుకుంది. జనవరి 15న అమెరికాతో జరిగే మ్యాచ్‌తో భారత్ తన వేటను ప్రారంభించనుంది. అయితే ఈ టోర్నీలో వైభవ్ ఒక భారీ లక్ష్యాన్ని తన కళ్లముందు ఉంచుకున్నాడు. అదే మిషన్ 607. ఈ సంఖ్య వెనుక ఉన్న అసలు రహస్యం ఏంటో తెలిస్తే మీరు షాక్ అవుతారు.అండర్-19 వరల్డ్ కప్ చరిత్రలో ఇప్పటివరకు అత్యధిక పరుగులు చేసిన రికార్డు ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ ఆయిన్ మోర్గాన్ పేరిట ఉంది. మోర్గాన్ 2004 మరియు 2006లో ఐర్లాండ్ తరపున ఆడి మొత్తం 606 పరుగులు చేశాడు. అయితే వైభవ్ సూర్యవంశీ ఇప్పుడు ఆ రికార్డును అధిగమించి 607 పరుగులు సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు. మోర్గాన్ ఈ ఘనతను రెండు వరల్డ్ కప్ లలో సాధించగా, వైభవ్ మాత్రం తన అద్భుత ఫామ్‌తో ఈ ఒక్క టోర్నీలోనే ఆ మైలురాయిని చేరుకోవాలని చూస్తున్నాడు. ఇది వినడానికి కష్టంగా అనిపించినా, వైభవ్ బాదుడు చూస్తుంటే అది అసాధ్యమేమీ కాదనిపిస్తోంది.ఇటీవల జరిగిన సౌతాఫ్రికా పర్యటనలో




వైభవ్ సూర్యవంశీ చెలరేగిపోయాడు. ఫోర్లు, సిక్సర్ల వర్షం కురిపిస్తూ టీమిండియాకు 3-0తో వన్డే సిరీస్‌ను అందించాడు. బౌలర్ ఎవరైనా సరే ఏమాత్రం కనికరం లేకుండా స్టేడియం బయటకు పంపడమే వైభవ్ స్టైల్. అదే ఊపును ఇప్పుడు వరల్డ్ కప్ లో కూడా కొనసాగించాలని కోరుకుంటున్నాడు. ముఖ్యంగా ఓపెనర్ గా వైభవ్ ఇచ్చే మెరుపు ఆరంభాలు భారత్ కు కొండంత బలాన్ని ఇస్తున్నాయి.వరల్డ్ కప్ మెయిన్ మ్యాచుల కంటే ముందు వైభవ్ రెండు వార్మప్ మ్యాచుల్లో తన సత్తా చాటనున్నాడు. జనవరి 10న స్కాట్లాండ్‌తో, ఆ తర్వాత ఇంగ్లండ్‌తో భారత్ తలపడనుంది. ఇక అసలైన టోర్నీలో జనవరి 15న అమెరికాతో, 17న బంగ్లాదేశ్‌తో టీమిండియా తలపడుతుంది. మూడో లీగ్ మ్యాచ్ జనవరి 24న జరుగుతుంది. ఫిబ్రవరి 3, 4 తేదీల్లో సెమీ ఫైనల్స్, ఫిబ్రవరి 6న గ్రాండ్ ఫైనల్ జరగనుంది. వైభవ్ గనుక ఫైనల్ వరకు తన ఫామ్‌ను కొనసాగిస్తే మిషన్ 607 సాధించడం నల్లేరు మీద నడకే. అతి చిన్న వయసులోనే ఎంతో పరిణతితో ఆడుతున్న వైభవ్ సూర్యవంశీ, భారత క్రికెట్ భవిష్యత్తు ఆశాకిరణంగా కనిపిస్తున్నాడు. మరి ఆయిన్ మోర్గాన్ 20 ఏళ్ల నాటి రికార్డును వైభవ్ తుడిచిపెట్టగలడా? లేదా అనేది చూడాలి. క్రికెట్ అభిమానులంతా ఈ యువ కెరటం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# సెమీఫైనల్లో పీవీ సింధు



గాయం నుంచి కోలుకొని కొత్త సీజన్‌లో తొలి టోర్నీ బరిలోకి దిగిన భారత బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు దుమ్మురేపుతోంది. మలేసియా ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్ 1000 టోర్నీలో సింధు సెమీఫైనల్ చేరింది. శుక్రవారం జరిగిన మహిళల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ మధ్యఅబశ్రీశ్రీలోనే జపాన్ ప్లేయర్ అకానే యమగుచి గాయంతో తప్పుకోవడంతో సింధు సెమీస్‌కు దూసుకెళ్లింది. యమగుచి ఆట నుంచి తప్పుకోవడానికి ముందు సింధు 21-11తో తొలి గేమ్‌ను గెలుచుకుంది. ఈ విజయంతో ప్రపంచ మూడో ర్యాంకర్ యమగుచితో ముఖాముఖి పోరును 15-12తో 18వ ర్యాంకర్ సింధు మెరుగుపర్చుకుంది. శనివారం జరిగే సెమీఫైనల్లో చైనా షట్లర్, రెండో సీడ్ వాంగ్ జియితో సింధు తలపడనుంది. ఈ టోర్నీ తొలి రౌండ్‌లో సింధు 21-14, 22-20తో సుంగ్ షువో యున్(చైనీస్ తైపీ)పై విజయం సాధించింది. ప్రిక్వార్టర్స్‌లో సింధు 21-8, 21-13తో ప్రపంచ 9వ ర్యాంకర్ టొమోకా మియజకి(జపాన్)ను ఓడించింది. కేవలం 33 నిమిషాల్లోనే ఈ మ్యాచ్‌ను సింధు ముగించడం విశేషం. క్వార్టర్ ఫైనల్లో యమగుచి గాయం సింధుకు కలిసొచ్చింది.పురుషుల డబుల్స్‌లో భారత ద్వయం సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి పోరాటం క్వార్టర్స్‌లో ముగిసింది. శుక్రవారం జరిగిన క్వార్టర్ ఫైనల్లో సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి 10-21, 21-23 తేడాతో ఎమ్ఎస్ ఫిక్రి-ఎఫ్ అల్ఫియాన్ జోడి చేతిలో ఓటమిపాలైంది.

# రియాన్ పరాగ్‌కు ఛాన్స్ లభించేనా?




టీమిండియా యువ సంచలనం తిలక్ వర్మ గాయం కారణంగా న్యూజిలాండ్‌తో జరగబోయే మొదటి మూడు టీ20లకు దూరమయ్యాడు. విజయ్ హజారే ట్రోఫీ ఆడుతున్న సమయంలో అతనికి తీవ్రమైన కడుపునొప్పి రావడంతో రాజ్‌కోట్‌లో అత్యవసరంగా సర్జరీ చేశారు. ప్రస్తుతం అతను కోలుకుంటున్నప్పటికీ, మైదానంలోకి రావడానికి కనీసం రెండు వారాల సమయం పడుతుంది. ఈ నేపథ్యంలో తిలక్ వర్మ స్థానంలో ఎవరిని తీసుకోవాలనే చర్చ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. దీనిపై మాజీ క్రికెటర్, ప్రముఖ కామెంటర్ ఆకాష్ చోప్రా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బీసీసీఐ అధికారిక సమాచారం ప్రకారం.. బుధవారం జనవరి 7న తిలక్ వర్మకు పొత్తికడుపులో వచ్చిన సమస్య కారణంగా సర్జరీ జరిగింది. గురువారం ఉదయం అతను హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ అయ్యాడు. ప్రస్తుతం విశ్రాంతి కోసం హైదరాబాద్ వస్తున్న తిలక్, గాయం పూర్తిగా మానిన తర్వాతే మళ్ళీ ట్రైనింగ్ మొదలుపెడతాడు. దీనివల్ల న్యూజిలాండ్‌తో జరిగే మొదటి మూడు టీ20లకు అతను అందుబాటులో ఉండడు. మిగిలిన రెండు మ్యాచ్‌లలో ఆడతాడా లేదా అనేది అతని రికవరీని బట్టి బోర్డు నిర్ణయిస్తుంది. తిలక్ వర్మ స్థానంలో శుభ్‌మన్ గిల్ లేదా యశస్వి జైస్వాల్‌ను తీసుకోవాలని చాలా మంది అంటున్నప్పటికీ, ఆకాష్ చోప్రా మాత్రం దీనిని వ్యతిరేకిస్తున్నారు. దానికి ఆయన ఒక లాజిక్ చెప్పారు. "మీకు కావాల్సింది ఓపెనర్ కాదు, ఎందుకంటే తిలక్ వర్మ 3 లేదా 4వ స్థానంలో బ్యాటింగ్ చేస్తాడు. కాబట్టి మిడిల్ ఆర్డర్‌లో ఆడే ప్లేయర్ కావాలి. గిల్, జైస్వాల్ ఇద్దరూ ఓపెనర్లు, కాబట్టి వారిని రిప్లేస్‌మెంట్ గా చూడలేం" అని ఆకాష్ వివరించారు. తిలక్ వర్మ స్థానంలో ఆకాష్ చోప్రా ముగ్గురి పేర్లను సూచించారు. అందులో మొదటిది శ్రేయస్ అయ్యర్ (సర్పంచ్ సాబ్). ప్రస్తుతం విజయ్ హజారే ట్రోఫీలో అయ్యర్ మంచి ఫామ్‌లో ఉన్నాడని, అతనికి అంతర్జాతీయ అనుభవం కూడా తోడవుతుందని ఆకాష్ అభిప్రాయపడ్డారు. ఒకవేళ అయ్యర్ కాకపోతే రెండో ఆప్షన్ గా రియాన్ పరాగ్ పేరు చెప్పారు. పరాగ్ బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్‌లో కూడా ఉపయోగపడతాడు. ఇక మూడో ఆప్షన్ గా ఫినిషర్ రోల్ కోసం జితేష్ శర్మ పేరును ఆయన ప్రస్తావించారు. న్యూజిలాండ్ లాంటి బలమైన జట్టుపై పోరాడాలంటే మిడిల్ ఆర్డర్ బలంగా ఉండాలి. తిలక్ వర్మ దూరం అవ్వడం టీమ్ ఇండియాకు లోటే అయినప్పటికీ, శ్రేయస్ అయ్యర్ లాంటి సీనియర్ ప్లేయర్ జట్టులోకి వస్తే అది అదనపు బలం అవుతుంది. సెలెక్టర్లు ఆకాష్ చోప్రా సూచనలను పాటిస్తారా లేదా అనేది చూడాలి. తిలక్ వర్మ త్వరగా కోలుకోవాలని కోరుకుందాం.

# రుతురాజ్ గైక్వాడ్ విధ్వంసకర శతకం



న్యూజిలాండ్‌తో మూడు వన్డేల సిరీస్‌కు ఎంపికవ్వని రుతురాజ్ గైక్వాడ్.. తన బ్యాట్‌తోనే సెలెక్టర్లకు సమాధానమిచ్చాడు. విధ్వంసకర శతకంతో చెలరేగి వరల్డ్ రికార్డ్ నమోదు చేశాడు. 'నీ అవ్వ నన్నే తప్పిస్తారా?' అని బౌలర్లను శతక్కొట్టాడు. విజయ్ హజారే ట్రోఫీలో భాగంగా గురువారం గోవాతో జరిగిన మ్యాచ్‌లో రుతురాజ్ గైక్వాడ్ విధ్వంసకర సెంచరీతో అరాచకం సృష్టించాడు. తద్వారా లిస్ట్-ఏ క్రికెట్ చరిత్రలోనే అత్యంత వేగంగా 20 శతకాలు నమోదు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో అతను విరాట్ కోహ్లీ, బాబర్ ఆజామ్ ఆల్‌టైమ్ రికార్డ్‌లను బద్దలుకొట్టాడు.శ్రేయస్ అయ్యర్, శుభ్‌మన్ గిల్ గాయాల నేపథ్యంలో సుదీర్ఘ విరామం తర్వాత టీమిండియా పిలుపును అందుకున్న రుతురాజ్ గైక్వాడ్.. సౌతాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్‌లో నాలుగో స్థానంలో బరిలోకి దిగాడు. తొలి వన్డేలో విఫలమైనా..రెండో వన్డేలో సెంచరీతో చెలరేగాడు. మూడో వన్డేలో అతనికి బ్యాటింగ్ చేసే అవకాశం రాలేదు. అయితే గిల్, అయ్యర్ అందుబాటులోకి రావడంతో న్యూజిలాండ్‌తో మూడు వన్డేల సిరీస్ నుంచి రుతురాజ్ ఉద్వాసనకు గురయ్యాడు.ఈ నిర్ణయంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. రాబిన్ ఊతప్ప అయితే.. భారత సెలెక్టర్లపై సంచలన వ్యాఖ్యలు చేశాడు. ముంబై, ఢిల్లీ, పంజాబ్ ఆటగాళ్లకే భారత జట్టులో సుస్థిరం స్థానం ఉంటుందని, రుతురాజ్‌కు అన్యాం జరిగిందని మండిపడ్డాడు.రుతురాజ్ గైక్వాడ్ మాత్రం సెలెక్టర్ల నిర్ణయంపై స్పందించలేదు. మౌనంగా తన బ్యాట్‌తోనే వారికి దిమ్మతిరిగే బదులిచ్చాడు. గోవాతో మ్యాచ్‌లో 2 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో ఉన్న మహారాష్ట్రను రుతురాజ్ సెంచరీతో ఆదుకున్నాడు. 131 బంతుల్లో 8 ఫోర్లు, 6 సిక్సర్లతో 134 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. దాంతో మహారాష్ట్ర 249 పరుగుల గౌరవప్రదమైన స్కోర్ చేసి 3 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఇది రుతురాజ్ గైక్వాడ్‌కు 20వ లిస్ట్-ఏ సెంచరీ.అత్యంత వేగంగా ఈ ఫీట్ సాధించిన బ్యాటర్‌గా రుతురాజ్ నిలిచాడు. 95 ఇన్నింగ్స్‌ల్లోనే అతను ఈ ఫీట్ అందుకున్నాడు. ఈ క్రమంలో కోహ్లీ, బాబర్ ఆజామ్ రికార్డులను బద్దలు కొట్టాడు. 131 లిస్ట్-ఏ ఇన్నింగ్స్‌ల్లో బాబర్ ఆజామ్ 20 శతకాలు నమోదు చేయగా.. కోహ్లీ 143 ఇన్నింగ్స్‌ల్లో 20 సెంచరీలు అందుకున్నాడు.లిస్ట్-ఏ క్రికెట్‌లో కనీసం 50 ఇన్నింగ్స్‌లు ఆడిన ఆటగాళ్లలో అత్యధిక సగటు కలిగిన బ్యాటర్‌గా రుతురాజ్ గైక్వాడ్ నిలిచాడు. అతని సగటు 58.83 కాగా.. ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ మైఖేల్ బెవాన్ 57.86 సగటుతో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. దేశవాళీ క్రికెట్‌తో పాటు అంతర్జాతీయ క్రికెట్‌లోనూ తన సత్తా నిరూపించుకున్నా రుతురాజ్ గైక్వాడ్‌కు అవకాశాలు ఇవ్వకపోవడంపై మాజీ క్రికెటర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌కు రుతురాజ్ గైక్వాడ్‌ను ఎంపిక చేయాల్సిందని రవిచంద్రన్ అశ్విన్ అభిప్రాయపడ్డాడు. మిడిలార్డర్‌లో అతను స్పిన్ బౌలింగ్‌ను సమర్థవంతంగా ఆడుతాడని, అతన్ని జట్టులో కొనసాగించాల్సిందని అభిప్రాయపడ్డాడు.

# ఫర్వాలేదనిపించుకున్న రాజా సాబ్



బాహుబలి తర్వాత లార్జర్ దేన్ లైఫ్ తరహా సినిమాలతోనే ప్రయాణం చేస్తున్నారు ప్రభాస్. ఫ్యాన్స్ ఆయనను వింటేజ్ డార్లింగ్ లుక్ లో చూసి చాలా కాలమైయింది. ఆ లోటుని భర్తీ చేసే సినిమా 'రాజాసాబ్' అని స్వయంగా డైరెక్టర్ మారుతి చెప్పడం, కెరీర్ లో తొలిసారి ప్రభాస్ ఒక హారర్ ఫాంటసీ స్జబెక్ట్ ని ఎంచుకోవడం, ప్రచార చిత్రాలు ఆసక్తిని రేపడం, సంక్రాంతి రేసులో తొలి సినిమాగా రావడంతో మంచి హైప్, అంచనాలు ఏర్పడాయి. రాజు అలియాస్ రాజాసాబ్ (ప్రభాస్)కు అమ్మానాన్న అన్నీ నాయనమ్మ గంగాదేవి(జరీనా వహాబ్)నే. గంగాదేవికి అల్జీమర్స్. ప్రతి విషయాన్ని మర్చిపోతుంటుంది. కాకపోతే ఎప్పుడో తనని విడిచిపెట్టి వెళ్ళిపోయిన భర్త కనకరాజు (సంజయ్‌దత్)ని మాత్రం గుర్తుపెట్టుకుంటుంది. తాత కనకారాజు కోసం వెదుకుతున్న రాజుకు కొన్ని సంచలన నిజాలు తెలుస్తాయి. నర్సాపూర్ అడవిలోని ఓ రాజమహల్ వున్నాడనే సంగతి తెలుసుకుంటాడు. ఆ రాజమహల్ అడుగుపెట్టిన రాజుకి ఎలాంటి అనుభవాలు ఎదురయ్యాయి ? కనకరాజు గురించి ఎలాంటి నిజాలు తెలుసుకున్నాడు? అసలు గంగాదేవి గతం ఏమిటి? కనకరాజు గంగాదేవిని ఎందుకు వదిలివెళ్ళిపోయాడు? తన లక్ష్యం ఏమిటి? నాయనమ్మ కోసం రాజు ఎలాంటి పోరాటం చేశాడనేది మిగతా కథ. నాయనమ్మకి జరిగిన అన్యాయానికి ప్రతీకారం తీర్చుకున్న మనవడి కథ ఇది. ఒక హారర్ ఫాంటసీ సరిపడే ముడిసరకు ఈ కథలో పుష్కలంగా వుంది. హిప్నాటిజంతో పాటు తాంత్రిక విద్యలు తెలిసిన విలన్ ని తన మనోబలంతో హీరో ఎలా జయించాడనే పాయింట్ బలమైనదే. కాకపోతే ఇందులో సంఘర్షణ, సన్నివేశాలు, కథనం అల్లిన తీరు ఇంకా ప్రభావవంతంగా ఉండాల్సింది. సత్య పాత్ర రాజ్ మహల్ ప్రవేశం, అక్కడ జరిగిరే సన్నివేశాలు థ్రిల్లింగ్ ఫీలింగ్ కలిగిస్తూ సినిమా కథ మొదలౌతుంది. ఈ సీక్వెన్స్ రాజాసాబ్ పై అంచనాలు పెంచుతుంది. రాజు పాత్రలో ప్రభాస్ ఎంట్రీ ఆ తర్వాత వచ్చే పాట వింటేజ్ డార్లింగ్ ని గుర్తు చేస్తుంది. తర్వాత తాతని వెదికే క్రమంలో వచ్చే సన్నివేశాలు సాదాసీదాగా సాగుతాయి. హీరోయిన్స్ ట్రాక్స్ సరిగ్గా వర్క్ అవుట్ కాలేదు. రాజు పాత్ర మహల్ లోకి ఎంట్రీ ఇస్తేనే అసలు కథ మొదలౌతుంది. కాకపోతే ఆ ఘట్టానికి రావడానికి ఇంటర్వెల్ వరకూ ఎదురుచూసేలా చేశారు. దీంతో అప్పటివరకూ సాగదీసిన ఫీలింగ్ కలుగుతుంది. కనకరాజు పాత్రలో సంజయ్ దత్ చేసే హిప్నటిజం ఆడియన్స్ కి ఇంకా బలంగా రిజిస్టర్ చేయాల్సింది. బోమన్ ఇరానీ పాత్ర వచ్చే వరకూ చాలా విషయాలు కన్ఫ్యుజన్ లోనే వుంటాయి. అలాగే ఆ మహల్ ప్రవేశించిన పాత్రలు పెద్ద సవాళ్లు ఎదురుకావు. కామెడీ కూడా సరిగ్గా వర్క్ అవుట్ కాలేదు. దీంతో ఆడియన్స్ కి జరుగుతున్న సంఘటనలపై ఆసక్తి తగ్గుతుంది. కాకపోతే ప్రీక్లైమాక్స్ క్లైమాక్స్ సినిమాకి ఆయువు పట్టుగా నిలిచాయి. ఆ సన్నివేశాలు ఉత్కంఠభరితంగా తీర్చిదిద్దారు. ప్రభాస్ మళ్ళీ వింటేజ్ లుక్ లో చూడటం ఆయన ఫ్యాన్స్ ని ఖుషి చేస్తుంది.



చాలా కాలం తర్వాత ఫన్ బాడీ లాంగ్వేజ్, ÷ట్స్, డ్యాన్సులు.. ఇలా కలర్ ఫుల్ అవతార్ లో కనిపించారు. సంజయ్ దత్ పర్సనాలిటీ ఆ క్యారెక్టర్ కి ప్లస్ అయ్యింది. కాకపొతే ఆ పాత్రని ఇంకా బలంగా రాయాల్సింది. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ తెరపై అందంగా కనిపించారు. అయితే ఆ పాత్రలు కథలో మిళితం కాలేదు. జరీనా వాహెబ్ తన అనుభవం చూపించారు. వీటీవీ గణెళిష్, సప్తగిరి, ప్రభాస్ శ్రీను, సత్య.. అక్కడక్కడ నవ్వించారు.

# టికెట్ ధరల పెంపు మెమోలు ఎలా ఇస్తారు

## ధరలు పెంచబోమని మంత్రే స్వయంగా చెప్పారుగా

## ప్రభుత్వ తీరుపై మండిపడ్డ తెలంగాణ హైకోర్టు

కొత్త సినిమాల టికెట్ ధరలను పెంచుకునేందుకు అవకాశం కృస్తూ మెమోలు జారీ చేయడంపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. తెవిగా మెమోలు ఎందుకు ఇస్తున్నారని ప్రభుత్వ న్యాయవాదిని ప్రశ్నించిం. టికెట్ ధరలు పెంచబోమని సంబంధిత మంత్రే స్వయంగా ప్రకటించారని, అయినా కూడా ధరల పెంపునకు మెమోలు ఎందుకు ఇస్తున్నారంటూ అసహనం వ్యక్తం చేసిం. ఎన్నిసార్లు చెప్పినా ఎందుకు మీ ఆలోచన మారడం లేదంటూ మండిపడిం. మెమో ఇచ్చే అధికారికి నిబంధనలు తెలియవా? అంటూ తీవ్ర స్వరంతో ప్రశ్నించిం. సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'ది రాజాసాబ్' సినిమా టికెట్ ధరలు పెంచుకునేందుకు అధికారులు అనుమతించిన సంగతి తెలిసిందే. గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం నుంచి ఈ నెల 11 వరకు సింగిల్ స్క్రీన్‌లలో రూ.105, మల్టీప్లెక్స్‌ల్లో రూ.132 పెంపునకు అనుమతి ఇచ్చిం. 12 నుంచి 18వ తేదీ వరకు సింగిల్ స్క్రీన్‌లలో రూ.62, మల్టీప్లెక్స్‌ల్లో రూ.89 పెంపునకు అనుమతి ఇచ్చిం. టికెట్ లాభాల్లో 20 శాతం ఫిలిం ఫెడరేషన్‌కు ఇవ్వాలని ఆదేశాలిస్తూ ఉత్తర్వులు జారీ చేసిం. ఈ నేపథ్యంలో 'రాజాసాబ్' టికెట్ ధరల పెంపును సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైం. నిబంధనలకు విరుద్ధంగా టికెట్ల ధరల పెంపునకు అనుమతిస్తున్నారని న్యాయవాది విజయ్ గోపాల్ పిటిషన్‌లో పేర్కొన్నారు. హోంశాఖ కార్యదర్శికి మెమో జారీ చేసే అధికారం లేదని ఆయన కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. జిల్లా స్థాయిలో కలెక్టర్లు, హైదరాబాద్‌లో సీపీ మాత్రమే టికెట్ల ధరల పెంపు, బెనిఫిట్ షోలకు అనుమతి ఇవ్వాల్సి ఉంటుందని కోర్టుకు వివరించారు.



# ఆస్కార్ రేసులో ఇండియన్ ఫిలిమ్స్

## ముందున్న కాంతారా, మహావతార్ నరసింహ





సినీ ఇండస్ట్రీలో ప్రతిష్టాత్మకంగా భావించే 98వ ఆస్కార్ అవార్డుల సందడి మొదలైంది. అంతర్జాతీయ వేదికపై అప్పుడే మొదలైంది. తాజాగా అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ విడుదల చేసిన 'రిమైండర్ లిస్ట్'లో భారత్ నుండి ఏకంగా నాలుగు చిత్రాలు చోటు దక్కించుకుని సంచలనం సృష్టించాయి. మొత్తం 201 చిత్రాలతో కూడిన ఈ జాబితాలో నిలిచిన సినిమాలు 'ఉత్తమ చిత్రం' కేటగిరీలో పోటీ పడేందుకు అర్హత సాధించాయి. ఇందులో రిషబ్ శెట్టి దర్శకత్వంలో వచ్చిన కన్నడ బ్లాక్ బస్టర్ 'కాంతార: ఎ లెజెండ్ చాప్టర్ 1' గ్లోబల్ స్థాయిలో తన పట్టు నిలుపుకోగా, అనుపమ్ ఖేర్ దర్శకత్వం వహించిన హిందీ చిత్రం 'తన్వి ది గ్రేట్' ఆస్కార్ రేసులో నిలిచి అందరినీ షాక్‌కి గురిచేసింది. ఇక వీటితో పాటు భారతీయ పురాణ నేపథ్యంలో వచ్చిన బహుభాషా యానిమేషన్ చిత్రం 'మహావతార్ నరసింహ', నూతన దర్శకుడు అభిషన్ జీవింత్ తెరకెక్కించిన తమిళ చిత్రం 'టూరిస్ట్ ఫ్యామిలీ' కూడా ఈ అర్హత జాబితాలో చోటు దక్కించుకున్నాయి. రాధికా ఆప్టే నటించిన 'సిస్టర్ మిడ్‌నైట్' సైతం ఈ పోటీలో ఉండటం విశేషం. మరోవైపు భారత్ నుంచి అధికారికంగా పంపబడిన నీరజ్ ఘైవాన్ చిత్రం 'హోమ్‌బౌండ్' ఇప్పటికే 'ఇంటర్నేషనల్ ఫీచర్ ఫిల్మ్' కేటగిరీలో టాప్-15 షార్ట్‌లిస్ట్‌లో నిలిచి భారీ ఆశలు రేకెత్తిస్తోంది. ఆస్కార్ నిబంధనల ప్రకారం.. ఈ చిత్రాలన్నీ 2025లో అమెరికాలోని ప్రధాన మెట్రోపాలిటన్ ఏరియాల్లో కనీసం ఏడు రోజులు థియేటర్లలో ప్రదర్శితమై ఉండటంతో పాటు ఆస్కార్ అకాడమీ సూచించిన 'ఇన్‌క్లూజన్ స్టాండర్డ్స్' ప్రమాణాలను విజయవంతంగా పూర్తిచేశాయి. అయితే ఈ జాబితాలో ఉన్నంత మాత్రాన నామినేషన్ దక్కినట్లు కాదని, అకాడమీ సభ్యుల రహస్య ఓటింగ్ ప్రక్రియ తర్వాతే అసలు విజేతలు ఎవరో తెలుస్తుందని గుర్తుంచుకోవాలని సినీ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు ఈ ఉత్కంఠకు తెరదించుతూ 2026 జనవరి 22న తుది నామినేషన్ల జాబితాను అకాడమీ ప్రకటించనుంది. ఇక ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రియులు ఎంతగానో ఎదురుచూసే 98వ ఆస్కార్ అవార్డుల ప్రధానోత్సవ వేడుక మార్చి 15న లాస్ ఏంజెల్స్‌లోని డాల్బీ థియేటర్లో వైభవంగా జరగనుంది.



# యాక్షన్ మోడల్‌లో సమంత సూపర్బ్

చూస్తా ఉండండి.. మా ఇంటి బంగారం మీ అందరితో కలిసిపోతుంది..' అంటూనే ఫుల్ యాక్షన్ మోడ్‌లో అదరగొడుతున్నారు సమంత. ఆమె ప్రధానపాత్రలో నందిని రెడ్డి తెరకెక్కిస్తోన్న చిత్రం 'మా ఇంటి బంగారం'. తాజాగా ఈ సినిమా టీజర్ ట్రైలర్‌ను విడుదల చేశారు. సమంత అమాయకంగా కనిపిస్తూనే యాక్షన్ సన్నివేశాల్లో తనదైన శైలిలో నటించారు. 1980ల నేపథ్యంలో సాగే క్రైమ్ థ్రిల్లర్ కథతో రూపొందుతున్నట్లు ఈ వీడియో ఆధారంగా తెలుస్తోంది. ఇందులో సమంతతో పాటు బాలీవుడ్ నటుడు గుల్షన్ దేవయ్య కీలకపాత్రలో నటిస్తున్నారు.

# శివకార్తికేయన్ పరాశక్తి నేడు విడుదల




శివకార్తికేయన్ హీరోగా, సుధా కొంగర దర్శకత్వంలో రూపుదిద్దుకున్న భారీ బడ్జెట్ చిత్రం 'పరాశక్తి' ఎట్టకేలకు సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంది. ఈ చిత్రానికి సెన్సార్ బోర్డు తాజాగా సర్టిఫికేట్‌ను జారీ చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ సినిమా 1960ల నాటి హిందీ వ్యతిరేక ఉద్యమ నేపథ్యం ఉన్నందున, తొలుత సెన్సార్ బోర్డు 23 కట్స్ సూచించినప్పటికీ, రివైజింగ్ కమిటీ పరిశీలన తర్వాత కొన్ని మార్పులతో క్లియరెన్స్ లభించింది. సుమారు 162 నిమిషాల నిడివి ఉన్న ఈ పీరియాడిక్ పొలిటికల్ డ్రామాలో శివకార్తికేయన్ కాలేజీ విద్యార్థిగా కనిపించనున్నారు. ఈ సినిమా తమిళ వెర్షన్ సంక్రాంతి కానుకగా జనవరి 10న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. అయితే తెలుగులో సంక్రాంతి సినిమాల రద్దీ మరియు థియేటర్ల లభ్యత తక్కువగా ఉన్న కారణంగా, తెలుగు వెర్షన్ విడుదలను జనవరి 23కి వాయిదా వేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. శ్రీలీల హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రంలో జయం రవి, అథర్వ మురళి కీలక పాత్రలు పోషించారు. సంగీత దర్శకుడు జి.వి. ప్రకాష్ కుమార్‌కు ఇది 100వ సినిమా కావడం విశేషం.

# జన నాయగన్' సినిమాకు ఊరట

## సెన్సార్ సర్టిఫజకెట్ ఇవ్వాలని మద్రాస్ హైకోర్టు ఆదేశం

విజయ్ కథానాయకుడిగా నటించిన 'జన నాయగన్' సినిమాకు ఊరట లభించింది. ఈ సినిమాకు యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని సెన్సార్ బోర్డుకు మద్రాసు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు శుక్రవారం తీర్పు వెలువరించింది. గత డిసెంబరులో సెన్సార్ కోసం జన నాయగన్ సినిమాను పంపగా అభ్యంతరకర మైన సన్నివేశాలు తొలగించాలని, కొన్ని సంభాషణలు మ్యూట్ చేయాలని సూచించినట్లు సమాచారం. ఆ మేరకు మార్పులు చేసిన నిర్మాణ సంస్థ మళ్లీ సెన్సార్‌కు పంపగా బోర్డు నుంచి స్పందన రాలేదు. ఈ నేపథ్యంలో కేవీఎన్ ప్రొడక్షన్ తరఫున మద్రాసు హైకోర్టులో అత్యవసర పిటిషన్ దాఖలైంది. తొలుత యూ/ఏ సర్టిఫికేషన్‌కు సిఫార్సు చేసిన సెన్సార్ బోర్డు.. ఆ తర్వాత సినిమాను రివ్యూ కమిటీకి పంపిందని నిర్మాణ సంస్థ కోర్టు దృష్టికి తీసుకెళ్లింది. దీనిపై వాదనలు విన్న హైకోర్టు బుధవారం తీర్పును రిజర్వ్ చేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో జనవరి 9న విడుదల కావాల్సిన ఈ సినిమా వాయిదా పడింది. తాజాగా ఈ అంశంపై హైకోర్టు సింగిల్ జడ్జి శుక్రవారం తీర్పు వెలువరించారు. సినిమాకు సర్టిఫికెట్ ఇచ్చిన తర్వాత మళ్లీ రివ్యూ కమిటీకి పంపాల్సిన అవసరం ఏంటని న్యాయమూర్తి ప్రశ్నించారు. ముందుగా ఇస్తామన్న యూ/ఏ సర్టిఫికెట్ తక్షణమే ఇవ్వాలంటూ ఆదేశాలు జారీ చేశారు. కాగా.. సింగిల్ జడ్జి తీర్పుపై సెన్సార్ బోర్డు అప్పీల్ చేసింది. మద్రాసు హైకోర్టు చీఫ్ జస్టిస్ ధర్మాసనం ముందు అత్యవసర విచారణ కోసం రిట్ పిటిషన్ దాఖలు చేసింది. అయితే, తాజా తీర్పుతో 'జననాయగన్' విడుదలకు లైన్ క్లియర్ అయ్యింది. ఈ క్రమంలోనే సంక్రాంతి కానుకగా జనవరి 14న విడుదల చేసేందుకు చిత్రబృందం సన్నాహాలు చేస్తోన్నట్లు సమాచారం.

Printed, Published and Owned by SHAIK FAREED, and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: SHAIK FAREED. RNI NO : TGTEL/25/A1737 Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

## పుస్తకాలకే పరిమితం కావద్దు

ఎమ్మెల్యే గంగుల కమలాకర్





**నేటి సాక్షి కరీంనగర్:** ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సృజనాత్మక రంగాల్లోనూ రాణించాలని కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. సీతారాంపూర్‌లోని ఐవీవై పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. జీవితంలో విజయం సాధించాలంటే ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, సమన్వయ నైపుణ్యాలు అవసరమని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, నాటికలు,




సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫౌండర్ పసుల మహేష్, కో-చైర్మన్ దాసరి శ్రీపాల్‌రెడ్డి, జయశ్రీ, మాలతి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో సత్తా చాటుతాం

ఆశావహులు దరఖాస్తు చేసుకోవాలి

ఏఐఎఫ్‌బీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్

**నేటిసాక్షి, కరీంనగర్:** త్వరలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటుతామని ఏఐఎఫ్‌బీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ ధీమా వ్యక్తం చేశారు. కరీంనగర్‌లోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని 2 కార్పొరేషన్, 9 మున్సిపాలిటీల్లో పోటీచేస్తామని తెలిపారు. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యాచరణతో ముందుకెళ్తున్నామని పేర్కొన్నారు. గత కార్పొరేషన్,



మున్సిపల్ ఎన్నికల్లో 13 మంది సింహం గుర్తుపై గెలిచారని, ప్రస్తుతం టిక్కెట్ల కోసం ఆశావహులు తొలుత పార్టీ సభ్యత్వానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో ఇంతకు రెట్టింపు ఉత్సాహంతో మరిన్ని స్థానాల్లో గెలిచేందుకు వ్యూహరచన చేస్తున్నామన్నారు. సమావేశంలో పార్టీ వార్డుమెంబర్లు అతికం రాజశేఖర్‌గౌడ్, పి.అరుణ్, జిల్లా కార్యదర్శి అజిత్ రావు, యూత్ లీగ్ రాష్ట్ర కార్యదర్శి రావుల ఆదిత్య, జిల్లా కమిటీ సభ్యులు కురువెల్లి శంకర్, ప్రశాంత్‌కుమార్, బొంకూరి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## టెట్ నుంచి మినహాయించాలి

**నేటిసాక్షి, కరీంనగర్:** సర్వీసులో ఉన్న టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని, జాతీయ పెన్షన్ పథకం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఎస్టీయూ జిల్లా ప్రధానకార్యదర్శి కోట శ్యామ్ కుమార్ డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం గర్శకుర్తి పాఠశాలల ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు మోలంకుల శ్రీనివాస్, శశికాంత్ రెడ్డి, ఉమ, వెంకటరమణ, వేణు కుమార్, షబీర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌సీఎల్‌లో నలుగురి ఎంపిక



**నేటిసాక్షి, కరీంనగర్:** హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ ఆధ్వర్యంలో కరీంనగర్‌లో శుక్రవారం నిర్వహించిన ఉద్యోగమేళాకు పలువురు విద్యార్థులు హాజరయ్యారు. టెక్ బీ ప్రోగ్రాంలో భాగంగా 2024, 2025లో ఇంటర్ పూర్తయిన, 2026లో ఇంటర్ పూర్తిచేసుకోబోతున్న విద్యార్థులకు మేళా నిర్వహించారు. 8 మంది పాల్గొనగా, నలుగురు విద్యార్థులు ఎంపికైనట్లు క్లస్టర్ లీడ్ క్రాంతి తెలిపారు.

# వైభవంగా సంక్రాంతి సంబరాలు

- విద్యార్థుల ఆధ్వర్యంలో పటాల ఎగురవేత, ముగ్గుల పోటీలు, డాన్స్ కార్యక్రమాలు
- కోలాటాల ఆటపాటలతో కళకళలాడిన పాఠశాల ప్రాంగణం



**నేటి సాక్షి (ఇమామ్ సాబ్)నారాయణపేట:** నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలోని రెయిన్‌బో పాఠశాలలో శుక్రవారం రోజున ముందస్తు సంక్రాంతి సంబరాలను విద్యార్థి-విద్యార్థినీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో విద్యార్థినీలు రంగురంగుల ముగ్గులతో ఆకట్టుకునే విధంగా ముగ్గుల పోటీలను నిర్వహించారు. అలాగే విద్యార్థులు సంక్రాంతి పండుగ ప్రత్యేకతను ప్రతిబింబించేలా గాలిపటాలను ఎగురవేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. అదేవిధంగా సంక్రాంతి సంబరాల్లో భాగంగా విద్యార్థుల ఆధ్వర్యంలో కోలాటాల ఆటపాటలు, నృత్య ప్రదర్శనలు నిర్వహించగా, పాఠశాల వాతావరణం పండుగ కళతో కళకళలాడింది. ఈకార్యక్రమాలను తిలకించిన గ్రామ పెద్దలు విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెయిన్‌బో పాఠశాల కరస్పాండెంట్ షఫీ బిన్ అబ్దుల్లా, ప్రిన్సిపల్ ఆస్మా మేడం, ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత వారోత్సవాల ర్యాలీ




- ర్యాలీలో పాల్గొన్న పేట జిల్లా ఆర్టీఏ అధికారి దీపిక గౌడ్....

**నేటి సాక్షి, నారాయణపేట (ఇమామ్ సాబ్):** మరికల్ మండల కేంద్రంలోని పలు వార్డులలో శుక్రవారం ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో పాఠశాలల విద్యార్థులచే రోడ్డు భద్రత వారోత్సవాల ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ర్యాలీ కార్యక్రమం మరికల్ గ్రామంలోని పలు వార్డులలో నిర్వహించారు. అనంతరం ఇంద్ర గాంధీ చౌరస్తాలో రోడ్డు భద్రోత్సవాల సందర్భంగా నారాయణపేట జిల్లా ఆర్టీఏ అధికారి దీపిక గౌడ్ మాట్లాడుతూ వాహనదారులు సెల్ఫోన్లో మాట్లాడుకుంటూ ప్రయాణించకూడదన్నారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలన్నారు. ప్రతి వాహనానికి ఆర్టీఏ కార్యాలయం ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఆర్టీఏ కార్యాలయం ద్వారా రిజిస్ట్రేషన్ లేని వాహనాలపై తప్పనిసరిగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు. అనంతరం ఈ ర్యాలీ కార్యక్రమం మరికల్ జిల్లా పరిషత్ బాలిక బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మరికల్ మండల ఎంఈఓ మహమ్మద్ మీర్జా కరీముల్లా, మరికల్ గ్రామ సర్పంచ్ చెన్నయ్య, ఉప సర్పంచ్ కటిక కాజా, శ్రీకాంత్ రెడ్డి, మరికల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరీష్ కుమార్, మరికల్ వార్డు సభ్యులు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు,మరికల్ గ్రామ వార్డు సభ్యులు గ్రామ యువకులు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న జాతరకు ఏర్పాట్లు పూర్తి





- భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు
- అంగరంగ వైభవంగా ఆదివారం జాతర నిర్వహణ

**నేటి సాక్షి తొగుట సిద్ధిపేట(వడ్డే నర్సింలు):** సిద్ధిపేట జిల్లా తొగుట మండల కేంద్రానికి చెందిన జప్తి లింగారెడ్డిపల్లి గ్రామంలో వెలసిన శ్రీ సింగరాల మల్లన్న జాతరకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తయ్యాయని బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు చిలివేరి మల్లారెడ్డి, గ్రామ సర్పంచ్ బక్క కనకయ్య తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్‌తో కలిసి జాతర ఏర్పాట్లను పరిశీలించిన మాజీ మండల పార్టీ అధ్యక్షుడు చిలివేరి మల్లారెడ్డి మాట్లాడుతూ, వచ్చే ఆదివారం రోజున సింగరాల మల్లన్న జాతరను ఘనంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగిన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. పార్టీలకు అతీతంగా జాతర నిర్వహణలో అందరూ కలిసి పనిచేస్తున్నామని, భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. జాతర సందర్భంగా గ్రామస్తులందరూ స్వామివారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లిస్తారని తెలిపారు. సింగరాల మల్లన్న స్వామిని దర్శించుకోవడానికి వివిధ జిల్లాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వస్తారని పేర్కొన్నారు. ఆలయ వెనుక భాగంలో ఈశాన్య దిశలో ఉన్న స్వామివారి ఊట బావి నీరు తాగితే అష్టైశ్వర్యాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం ఉందన్నారు. అలాగే స్వామివారి ఆలయంలో రాతికడప ఉండటం వల్ల గ్రామంలో ఇప్పటివరకు వడగళ్ల వర్షం కురవలేదని, ఇది స్వామివారి మహిమగా గ్రామస్తులు భావిస్తున్నారని తెలిపారు. గ్రామస్తుల సహకారంతో పాటు అన్ని పార్టీల నాయకులు కలిసి ఆలయ అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భూపాల్ రెడ్డి, యాదిరెడ్డి, సత్యనారాయణ, ఎల్లారెడ్డి, నర్సింహారెడ్డి, తిరుమల్, ఆంజనేయులు, స్వామి గౌడ్, వినయ్, మహేష్, నర్సింలు, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ ప్రసాదరావు పుట్టినరోజు వేడుకలు



**నేటి సాక్షి । తిరుపతి - చిత్తూరు** చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు పుట్టినరోజు వేడుకలను చిత్తూరు ఎంపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ అభిమానులు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై కేక్ కట్ చేసి ఎంపీకి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవనే పరమావధిగా భావిస్తూ నిరంతరం ప్రజల కోసం కృషి చేస్తున్న ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు సంపూర్ణ ఆరోగ్యంతో మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని వారు ఆకాంక్షించారు. భగవంతుని ఆశీస్సులు ఆయనపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ చిత్తూరు పార్లమెంటరీ మాజీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, టీడీపీ నాయకులు రాజశేఖర నాయుడు, బ్రహ్మయ్య, కుప్పయ్య, శోభన్ బాబు, ఏపీ ఈడబ్ల్యూఐడీసీ డైరెక్టర్ వుయ్యాల శ్రీనివాస్, దగ్గుమళ్ళ రాథేయ్ అభిమానులు, టీడీపీ పార్లమెంటరీ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు ఈ. శ్రీనివాసులు (కాజూరు శ్రీ శ్రీనా), శ్రీనివాస మూర్తి, మహేష్, గంగాధర్, కుట్టి రాయల్, గల్లా రమేష్, అన్సర్, రాకేష్, ఈశ్వర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఎంపీ కార్యాలయ పీఏ హర్షద్ బాషా, పీఆర్వో వెంకట సుబ్బయ్యతో పాటు కార్యాలయ సిబ్బంది కూడా ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

# ఓసీలకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలి

- ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పటిష్ట అమలుకు డిమాండ్
- ఓసి ల సింహగర్జన సభ విజయానికి జగిత్యాలలో బైక్ ర్యాలీ



**నేటి సాక్షి జగిత్యాల(పూరెళ్ల బాపు):** ఈడబ్ల్యూఎస్ (జుఔా) రిజర్వేషన్లను పటిష్టంగా అమలు చేయాలంటే జాతీయ స్థాయి, రాష్ట్ర స్థాయిలో ఓసీ కమిషన్ ఏర్పాటు చేయడం అత్యవసరమని ఓసీ ఐకాస రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, ఓసీ జేఏసీ జగిత్యాల జిల్లా కోఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ మహంకాళి రాజన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. జనవరి 11న వరంగల్‌లో లక్ష మందితో నిర్వహించనున్న "ఓసీల సింహగర్జన" రాష్ట్ర స్థాయి సభను విజయవంతం చేయాలనే లక్ష్యంతో శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో ఓసీ నాయకులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.

### బైక్ ర్యాలీకి విశేష స్పందన

జగిత్యాల టౌన్ హాల్ నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీ టవర్ సర్కిల్, మార్కెట్, పాత బస్టాండ్, తహసీల్ చౌరస్తా, యావర్ రోడ్ మీదుగా కొత్త బస్టాండ్ వరకు కొనసాగింది. ఈ ర్యాలీలో రెడ్డి, వెలమ, వైశ్య, బ్రాహ్మణ సామాజిక వర్గాలకు చెందిన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### ఓసీ నాయకుల డిమాండ్లు

ఈ సందర్భంగా మాట్లాడిన ఎన్నం కిషన్ రెడ్డి, మహంకాళి రాజన్న, కో-కన్వీనర్లు కోప్పెర వెంకట్ రెడ్డి, సిరిసిల్ల రాజేందర్ శర్మ మాట్లాడుతూ- ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ జారీకి షరతులు లేకుండా 5 సంవత్సరాల కాలపరిమితి కల్పించాలి ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు విద్యా, ఉద్యోగ పోటీ పరీక్షల వయోపరిమితి పెంచాలి ఈడబ్ల్యూఎస్‌కు కేటాయించిన బ్యాక్‌లాగ్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలి ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్‌కు వార్షిక ఆదాయ పరిమితిని రూ.10 లక్షలకు పెంచాలి

### టెట్ అర్హత మార్కులను 90 నుంచి 70కి తగ్గించాలి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను ఈడబ్ల్యూఎస్ వర్గాలకు పూర్తిస్థాయిలో వర్తింప చేయాలి అని డిమాండ్ చేశారు.

### సింహగర్జన సభకు పిలుపు

ఈ డిమాండ్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ నెల 11న సాయంత్రం 3 గంటలకు హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ గ్రౌండ్‌లో నిర్వహించనున్న "ఓసీల సింహగర్జన" భారీ బహిరంగ సభకు రాజకీయాలకు అతీతంగా ఓసీలంతా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

### ర్యాలీలో పాల్గొన్నవారు

ఈ బైక్ ర్యాలీలో మోతే ఉమాపతి శర్మ, ఎన్నం రాంరెడ్డి, గడ్డం లక్ష్మారెడ్డి, దేవరశెట్టి జనార్దన్, మందల గోపాల్ రెడ్డి, ఉత్తూరి గంగాధర్, అయిల్నేని స్వప్న, సంత గౌతమ్ రెడ్డి, సిరిసిల్ల వేణుగోపాల్, బండారి చంద్రశేఖర్, నూనె శ్రీనివాస్, కరండ్ల మహేష్, బొల్లం పాపన్న, యాంసాని శ్రీనివాస్, సంతోష్, సూర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకులంలో ముందస్తు సంక్రాంతి వేడుకలు



**నేటి సాక్షి, ధర్మారం:** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం మల్లాపూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల&కళాశాలలో శుక్రవారం ఇంచార్జి ప్రిన్సిపల్ అరుణ ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి పాఠశాల ప్రాంగణాన్ని రంగురంగుల ముగ్గులు, తోరణాలతో పల్లెటూరి వాతావరణాన్ని తలపించేలా అలంకరించారు. పాఠశాలలోని అంబేద్కర్ విగ్రహం ముందు నుండి మెయిన్ గేట్ వరకు విద్యార్థులు వేసిన రంగురంగుల ముగ్గులు ఆకర్షణీయంగా కనిపించాయి. ఉపాధ్యాయులు విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో సంక్రాంతి శోభను తీసుకువచ్చి, ఉపాధ్యాయ బృందం పట్టుచీరలు అలంకరించుకొని పండగ వాతావరణాన్ని విద్యార్థులతో కలిసి పంచుకున్నారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రిన్సిపల్ అరుణ మాట్లాడుతూ.. పండుగలు మన సంస్కృతి సంప్రదాయాలకు పట్టుకొమ్మలని మనలో ఐక్యతకు నాంది అని విద్యార్థులకు తెలిపారు. సంక్రాంతి పండుగ ప్రతి ఒక్కరికి గొప్ప పండగ అని చిన్నారులు మహిళలు ముఖ్యంగా రైతులకు ఈ పండుగ చాలా విశిష్టమైందని పేర్కొన్నారు. అంతరం విద్యార్థులు సంక్రాంతి పండుగలో భాగమైనటువంటి భోగి పండ్లు ముగ్గులో చేర్చి, భోగి మంటలు వేశారు. విద్యార్థులందరికీ ఇంచార్జి ప్రిన్సిపల్ అరుణ ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ పండుగను కుటుంబ సభ్యులతో సంతోషంగా జరుపుకొని ఎలాంటి ప్రమాదాలకు తావివ్వకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ లు అత్య ఫాతిమా, వెంకటలక్ష్మి, ఉపాధ్యాయులు శ్రీలత, మంజుల, రజిత, విజయలక్ష్మి, సుజాత, శ్రీ వాణి, బి రజిత, ఎన్ పుష్ప, రత్న ప్రసన్న రాణి, కావ్య శ్రీ, సాగరిక, వేదిక, హేమ, అనూష, మమత, శోభారాణి, మాజీ పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు సుంచు మల్లేశం, వడ్కాపూర్ రవి, కాంపల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# స్కానింగ్ సెంటర్లలో ఆకస్మిక తనిఖీ..

- లింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు..
- జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం. జైపాల్ రెడ్డి....



**నేటిసాక్షి - మెట్‌పల్లి** స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చర్యలు తప్పవని జిల్లా ఉప వైద్యఆరోగ్య శాఖ అధికారులు హెచ్చరించారు. శుక్రవారం మెట్ పల్లి పట్టణంలోని పలు స్కానింగ్ సెంటర్లను జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఎం.జైపాల్ రెడ్డి, రెవెన్యూ డివిజనల్ అధికారి ఎన్.శ్రీనివాస్‌లు కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధిత చట్టం ప్రకారం లింగ నిర్ధారణ చేయడం చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. స్కానింగ్ సెంటర్లలో స్కానింగ్ మిషన్స్, డాక్టర్ల అర్హత ధ్రువీకరణ పత్రాలు దరఖాస్తు చేసుకున్న విధంగానే ఉన్నాయా లేదా అని నిర్ధారించుకున్నారు. ఫారం ఎఫ్ లు ప్రతినెల 5వ తేదీలోపు వారికి కేటాయించబడిన ఆరోగ్య కేంద్రంలలో సమర్పించాలని ఆదేశించారు. ఫారం ఎఫ్ లు ఆన్లైన్లో, ఆఫ్లైన్లో ఒకే విధంగా ఉండాలన్నారు. పేషంట్లకు కనపడే విధంగా ఇక్కడ లింగ నిర్ధారణ చేయబడదు - లింగ నిర్ధారణ చేసినచో కఠిన చర్యలు తీసుకోబడతాయని ఫ్లెక్సీ బోర్డులు, ఫోం బోర్డులు ఏర్పాటు చేయాలని డాక్టర్ జైపాల్ రెడ్డి తెలిపారు. ఈ నిబంధనలు అతిక్రమించి లింగ నిర్ధారణ చేస్తే జరిమానా విధించబడడమే కాకుండా అందుకు ప్రోత్సహించిన వారిపై కూడా జరిమానతో పాటు మూడు నెలల జైలు శిక్ష కూడా ఉంటుందని, వైద్యుల యొక్క రిజిస్ట్రేషన్ కూడా రద్దు చేస్తామని తెలిపారు. నిబంధనలు అతిక్రమించిన వారికి నోటీసులు జారీ చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ ఎ.అంజిత్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్స్ కటుకం భూమేశ్వర్, తరాల శంకర్, ఆరోగ్య పర్యవేక్షకులు ఇండీవర శామ్, అచ్యుత రావు, జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

# గున్ముకుల గ్రామంలో క్రీడలు ప్రారంభం

**నేటి సాక్షి నారాయణపేట(ఇమామ్ సాబ్):** జాతీయ యువజన దినోత్సవంగా జరూపుకునే స్వామి వివేకానంద జన్మదిన వేడుకల సందర్భంగా ధన్వాడ మండలం పరిధిలోని గున్ముక్ల యువజన సేవ సంగం ఆధ్వర్యంలో గున్ముక్ల లో గ్రామ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారం నాడు ప్రారంభించడం జరిగింది.మొదటి బహుమతి రూ,5000. రూపాయలు, రెండవ బహుమతి రూ, 3000.రూపాయలు, యువజన సేవ సంగం ప్రధాన కార్యదర్శి జీవీఆర్ తెలియజెయడశీ జరిగింది. అదేవిధంగా బహుమతుల ధాత జీవీఆర్ అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



# సాగునీరు విడుదల చేయాలి

### ధన్వాడ మండలం తాసిల్దార్ కు రైతుల వినతి....



**నేటి సాక్షి,నారాయణపేట(ఇమామ్ సాబ్):** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ పెద్ద చెరువు ఖరీఫ్ పంట నీళ్ల గురించి ఎమ్మార్వో కి అదేవిధంగా ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారికి నీటి విడుదల గురించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. దాదాపు 190 ఎకరములకు పెద్ద తుమ్ము క్రింది పొలాలకు నీళ్లు విడుదల గురించి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. గ్రామ రైతులను కందూరు శ్రీనివాస్ రెడ్డి, పటేల్ నరసింహులు, నరసింహులు, వెంకటరెడ్డి, మల్లేష్, నరసింహులు, కొండప్ప బొడ్రాయి గడ్డప్ప బాలప్ప తదితరుల ఆధ్వర్యంలో మండల తాసిల్దార్‌కి, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

# మాయదారి మాంజా

### మెట్ పల్లి పట్టణంలో దారుణం...

### చైనా మాంజ మెడకు చుట్టుకుని బాలునికి తీవ్ర గాయాలు..



**నేటిసాక్షి - మెట్‌పల్లి:** పట్టణంలోని దుబ్బవాడలో ఇంటి ముందు ఆడుకుంటున్న శ్రీహాస్ (4) అనే బాలుడి మెడకు చుట్టుకున్న చైనా మాంజా. నిజామాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు. శ్రీహాస్ మెడ చుట్టూ 20 కుట్లు వేసి చికిత్స చేసిన డాక్టర్లు....

# రోడ్డుకు ఇరువైపులా కంప తొలగింపు




**నేటి సాక్షి నారాయణపేట(ఇమామ్ సాబ్):** నారాయణపేట జిల్లా, మరికల్ మండల పరిధిలోని ఎక్లాస్పూర్ గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిపై ఇరువైపులా ఉన్న కంపలు, చెట్లను తొలగించే కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. కన్మనూర్ రైస్ మిల్ నుంచి ఎక్లాస్పూర్ గేటు వరకు రోడ్డుకు ఇరువైపులా వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతుండటంతో జేసీబీ యంత్రం సహాయంతో కంప తొలగింపు చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ పసుపుల హనుమంతు రెడ్డి, ఉప సర్పంచ్ బండారు రామేశ్వరమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. రహదారి భద్రతతో పాటు గ్రామస్తులకు సౌకర్యవంతమైన ప్రయాణం కల్పించడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు మహేష్, గ్రామ ప్రజలు బోయ కురుమయ్య, బండారు హనుమంతు, సందపుల్ల రాములు, పట్టి నరేష్ తదితరులు స్వచ్ఛందంగా పాల్గొని సహకరించారు. గ్రామాభివృద్ధికి గ్రామస్తుల సమిష్టి కృషి అవసరమని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.

# డైరీ ఆవిష్కరించిన విద్యాధికారి




**నేటి సాక్షి (కరీంనగర్):** ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ ఇల్లందకుంట మండల శాఖ ఆధ్వర్యంలో మండల విద్యావనరుల కేంద్రం వద్ద మండల విద్యాధికారి రాములు 2026 డైరీని ఆవిష్కరించినారు. ఈ కార్యక్రమంPRTU TS. కరీంనగర్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు పాకాల ప్రభాకర్ రెడ్డి సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ 2010సంవత్సరం కంటేముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని ఉపాధ్యాయులకు రావాల్సిన ఆరు డిఏలను 50% ఫిట్మెంట్ PRC ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు ఇల్లంతకుంట మండల శాఖ అధ్యక్షుడు కలికోట జయప్రకాష్ మాట్లాడుతూ కులగణన సర్వే నిర్వహించిన ఉపాధ్యాయుల రెమ్యునరేషన్ వెంటనే చెల్లించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట బూజునూర్ స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంలు తస్సీమ్, శ్రీమతి మాలతి మండల ప్రధాన కార్యదర్శి పల్లె రాములు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షురాలు పత్తి పద్మా రెడ్డి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అప్పాల అశోక్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గోలి పద్మ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం జైపాల్ రెడ్డి కే శంకర్ యు రాజేందర్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శి సత్యం మండల బాధ్యులు వరలక్ష్మి, శ్రీనివాస్ తదితర ఉపాధ్యాయులుపాల్గొన్నారు

## ముగ్గుల పోటీలు

### సంక్రాంతి సంబరాల్లో ఆడపడుచుల రంగవల్లుల సందడి



**నేటి సాక్షి మేడిపల్లి:** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఉమ్మడి మేడిపల్లి–భీమారం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ ఆదివారం మేడిపల్లి మండల కేంద్రంలోని పీఎన్ఆర్ గార్డెన్‌లో ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దయాకర్ తెలిపారు. ఈ ముగ్గుల పోటీలకు మేడిపల్లి, భీమారం మండలాలకు చెందిన ఆడపడుచులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. పోటీల్లో అందంగా రంగవల్లులు వేసిన మొదటి, రెండవ, మూడవ స్థానాల విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.

**న్యాయ నిర్ణేతలు - ముఖ్య అతిథులు**
**ఈ పోటీలకు**
**మేడిపల్లి ఎంపీడీవో అంజుమ,**
**భీమారం ఎంపీడీవో నీరజ**
న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించనున్నారు.
మేడిపల్లి ఎస్సై మాడ శ్రీధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొననున్నట్లు తెలిపారు.

**నమోదుకు సంప్రదించాల్సిన వివరాలు**

మహిళా పాల్గొనేవారు తమ పేర్లను నమోదు చేసుకోవడానికి క్రింది మహిళా సంఘాల సీఏలను సంప్రదించవచ్చని నిర్వాహకులు తెలిపారు:
**రమ - 93811 32125**
**రాజేశ్వరి - 96660 62358**
**భార్గవి - 79974 98140**

## చీరలు పంపిణీ చేసిన మేడిపల్లి



**నేటి సాక్షి-మేడిపల్లి:** చీరల పంపిణీలో భాగంగా మేడిపల్లి మండల కేంద్రంలో సర్పంచ్ దాస్, మహిళా సంఘ సభ్యులకు చీరలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సిఏలు భార్గవి, రమ, ఫీల్డ్ అసిస్టెంట్ సంగీత, గాడిపెల్లి బాబు, కో ఆప్షన్ అన్సర్, మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక



**నేటి సాక్షి జగిత్యాల (పూరెల్ల బాపు):** ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులుగా మోటూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా పెద్దిరెడ్డి సూర్యప్రకాష్,కోశాధికారిగా మానపురి రాజ కిషన్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు జిల్లా విద్యాధికారి రాము ని కలిసి జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కొరకై విజ్ఞప్తి చేశారు.అనంతరం DEO సంఘ నూతన సంవత్సర క్యాలెండర్ మరియు డైరీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పల్లె శ్రీనివాస రెడ్డి, వోడ్నాల శ్రీనివాస్, రాజుకుమార్ మరియు ఇతరులు పాల్గొన్నారు.

## మత్స్య కారుల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం



**నేటి సాక్షి జగిత్యాల (పూరెల్ల బాపు):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్య కారుల ఉపాధి కోసం చేపట్టిన ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం లో భాగంగా జగిత్యాల జిల్లా మత్స్య శాఖ వారి ఆద్వర్యం లో జగిత్యాల పట్టణ చింత కుంట చెరువు లో 22వేల చేప పిల్లలను వదిలిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.మోతే మహిళ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్‌ని మర్యాద పూర్వకంగా కలవగా మహిళా సహకార సంఘం సభ్యులను అభినందించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి సురేష్ బాబు, మాజీ మున్సిపల్ చైర్మన్‌లు గిరి నాగభూషణం, గోలి శ్రీనివాస్, నాయకులు అడువల లక్ష్మణ్,మాజీ కౌన్సిలర్ లు బాలే శంకర్, మేక పద్మావతి పవన్, ఖీజూ అధ్యక్షులు గుమ్ముల అంజయ్య,కార్యవర్గ సభ్యులు రాజేశం, మోతే నాయకులు జుంబర్తి శంకర్,ఆరుముల్ల శంకర్, పట్టణ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

# విద్యార్థులతో పాఠాలు చదివించిన కలెక్టర్



**నేటి సాక్షి జగిత్యాల(పూరెల్ల బాపు):** పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన విద్య అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. శుక్రవారం జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలను సందర్శించిన కలెక్టర్, విద్యార్థుల సంఖ్య, విద్యా స్థాయి, వారికి కల్పిస్తున్న వసతులు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే విద్యా ప్రమాణాలు, మౌలిక సదుపాయాల తీరును పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని ఆయన తెలిపారు.

### తరగతులు, ఉపాధ్యాయుల పనితీరుపై పరిశీలన

ప్రతి తరగతి గదిలో ఎంతమంది విద్యార్థులు ఉన్నారు అనే వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. అలాగే ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తున్నారా లేదా అనే విషయాన్ని హాజరు పట్టిక ద్వారా పరిశీలించారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక దృష్టి సారించి బోధన చేయాలని, సర్కారు బడుల్లో అర్హత కలిగిన ఉపాధ్యాయులు సేవలందిస్తున్నారని, భావితరాలకు అవసరమైన విద్యాబోధన అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని సూచించారు.

### విద్యార్థులతో ముఖాముఖి సంభాషణ

జిల్లా కలెక్టర్ విద్యార్థులతో ముఖాముఖి సంభాషణ జరిపి, స్వయంగా పాఠాలు చదివించారు. విద్యార్థుల అవగాహన స్థాయి, బోధన ఫలితాలను ప్రత్యేకంగా పరిశీలించారు. తరగతుల నిర్వహణ, పారిశుద్ధ్య సౌకర్యాల పరిస్థితిని కూడా పరిశీలించారు.

### మధ్యాహ్న భోజనం నాణ్యతపై ఆరా

విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందుతున్నదా లేదా అనే విషయాన్ని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని భోజన తయారీలో నాణ్యతా ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఒప్పంద నిర్వాహకుడితో మాట్లాడి నాణ్యమైన సరుకులు మాత్రమే సరఫరా చేయాలని సూచించారు.

### పరిశుభ్రత, శానిటేషన్ పై ఆదేశాలు

పాఠశాల తరగతి గదులు, ఆవరణలో పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని, పిచ్చి మొక్కలను తొలగించి శానిటేషన్ నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా ఉపాధ్యాయులు సమయపాలనను కచ్చితంగా పాటించాలని సూచించారు. ఈ తనిఖీలో ఆర్డీవో మధుసూదన్, డీఈవో కె. రాము, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అట్టుడికిన ఆర్డీఓ కార్యాలయం..



- చంద్రబాబు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించిన విద్యార్థి సంఘాలు
- నడిరోడ్డుపై బైఠాయించిన భూమన అభినయ్‌రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి
- పోలీసుల అడ్డంకులు - ఉద్రిక్తంగా మారిన పరిస్థితి

**నేటి సాక్షి తిరుపతి:** తిరుపతిలోని ఆర్డీఓ కార్యాలయం శుక్రవారం విద్యార్థి ఉద్యమాలతో హోరెత్తింది. విద్యార్థి సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో చేపట్టిన భారీ ధర్నా కారణంగా ఆ ప్రాంతం మొత్తం ఉద్రిక్త వాతావరణానికి దారితీసింది. ఉదయం 10.30 గంటలకు ధర్నా నిర్వహిస్తామని ముందుగానే ప్రకటించినా, పోలీసులు నిరసనను అడ్డుకునే ప్రయత్నం చేయడం ఉద్రిక్తతకు కారణమైంది. వైఎస్ఆర్‌సీపీ, పీడీఎస్‌యు, ఎన్ఎల్ఎస్ఏ, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల నేతలతో కలిసి తిరుపతి నియోజకవర్గ వైఎస్ఆర్‌సీపీ సమన్వయకర్త భూమన అభినయ్‌రెడ్డి, రాష్ట్ర వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి నడిరోడ్డుపై బైఠాయించి ధర్నాకు దిగారు. చంద్రబాబు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఘాటైన నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. దీంతో ఆర్డీఓ కార్యాలయం ముందు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. నిరసనకారులను పక్కకు తరలించేందుకు పోలీసులు ప్రయత్నించగా తోపులాట, తొక్కిసలాట చోటు చేసుకుంది. పోలీసుల దుశ్చర్యలకు ఆగ్రహించిన విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సమయంలో మహిళలు కూడా విద్యార్థి నాయకులకు అండగా ఎదురొడ్డి నిలవడంతో పోలీసులు వెనక్కి తగ్గాల్సి వచ్చింది. డీఎస్పీ అనుమతి అనంతరం నిరసనకారులను ఆర్డీఓ కార్యాలయం లోపలికి అనుమతించగా, తిరుపతి ఆర్డీఓ రామ్మోహన్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు.

### నినాదాలతో మార్మోగిన ఆర్డీఓ కార్యాలయం


"సీఎం డౌన్ డౌన్",
"కూటమి పోవాలి – జగన్ రావాలి",
"ఇదేమి రాజ్యం.. దొంగల రాజ్యం.. దోపిడి రాజ్యం",
"ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలి",
"విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి"
అన్న నినాదాలతో రెండు గంటలపాటు ఆర్డీఓ కార్యాలయ పరిసరాలు హోరెత్తాయి. పోలీసులు ఊహించని స్థాయిలో విద్యార్థులు, యువత తరలిరావడంతో ఆ ప్రాంతం జనసంద్రమైంది.

### ఆర్డీఓ కార్యాలయం చుట్టూ కట్టుదిట్టమైన పోలీసు భద్రత

నిరసన నేపథ్యంలో ఈస్ట్ డీఎస్పీ భక్తవత్సలం ఆధ్వర్యంలో, ఎస్వీయూ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ సీఐ రామయ్యతో పాటు భారీ సంఖ్యలో పోలీసు బలగాలను మోహరించారు. విద్యార్థి సంఘాలు, యువత పెద్ద సంఖ్యలో చేరడంతో పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి పోలీసులు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. అయితే వైఎస్ఆర్‌సీపీ మద్దతుదారులు అధికంగా తరలిరావడంతో పరిస్థితి కొంతసేపు ఉద్రిక్తంగా మారింది.

# కొండగట్టు బాధితులకు చెక్కుల పంపిణీ

- సీఎం సహాయ నిధి ద్వారా రూ.83 లక్షల ఆర్థిక సహాయం
- ప్రభుత్వం బాధితులకు పూర్తిస్థాయిలో అండగా ఉంటుంది
- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**నేటి సాక్షి జగిత్యాల(పూరెల్ల బాపు):** మల్యాల మండలం ముత్యంపేటలో ఇటీవల కొండగట్టులో జరిగిన అగ్ని ప్రమాదానికి సంబంధించిన బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ. 83 లక్షల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు పాల్గొని బాధితులకు చెక్కులు అందజేశారు.

### ప్రభుత్వం వెంటనే స్పందించింది : మంత్రి

ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ లక్షలాది రూపాయలు అప్పులు చేసి వ్యాపార సామాగ్రి తెచ్చుకున్న దుకాణదారులు అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన దుస్థితిని చూసి ప్రజా ప్రభుత్వం వెంటనే స్పందించిందని తెలిపారు. ప్రమాద ఘటనను తక్షణమే గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, జిల్లా అధికారుల ద్వారా సమగ్ర నివేదిక సమర్పించామని చెప్పారు. రూ. 122 లక్షలకు పైగా ఆర్థిక సహాయం బాధితులను ఆదుకునేందుకు సీఎం సహాయ నిధి నుంచి రూ. 83,12,000,

### విద్యుత్ సంస్థ నుంచి రూ.29 లక్షలు,

డీఆర్‌డీఓ ద్వారా మరో రూ. 10 లక్షల ఆర్థిక సహాయం అందించడం సంతోషకరమని మంత్రి పేర్కొన్నారు. అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితులు మళ్లీ యథావిధిగా వ్యాపారం చేసుకునేలా భవిష్యత్తులో కూడా ప్రభుత్వం పూర్తిస్థాయిలో అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.

### కొండగట్టు అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

అదేవిధంగా రాజరాజేశ్వర స్వామి దేవాలయం, కొండగట్టు, ధర్మపురి, కోటిలింగాల ప్రాంతాలను 'టెంపుల్ సిటీ కారిడార్'గా అభివృద్ధి చేస్తామని మంత్రి వెల్లడించారు.

కొండగట్టు గిరి ప్రదక్షిణ మార్గం అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తుందని తెలిపారు.

# శ్రీకృష్ణవేణిలో ముందస్తు సంక్రాంతి సందడి

- **పండుగ శోభతో అలరించిన విద్యార్థుల కార్యక్రమాలు**




**నేటి సాక్షి జగిత్యాల (పూరెళ్ల బాపు):** జగిత్యాల పట్టణంలోని శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ముందస్తు సంక్రాంతి వేడుకలు ఉత్సాహంగా, రంగురంగుల వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సందడితో పాఠశాల ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి మాట్లాడుతూ.. సూర్యుడు మకర రాశిలో ప్రవేశించే శుభసమయంలో జరుపుకునే సంక్రాంతి పండుగ కొత్త వెలుగులకు, కొత్త ఆశలకు ప్రతీక అని అన్నారు. పంట చేతికొచ్చే వేళ రైతుల ముఖాల్లో ఆనందం పూయించే మహోత్సవమే సంక్రాంతి అని పేర్కొన్నారు. సంప్రదాయం, ప్రకృతి, కృషి వంటి విలువలను విద్యార్థులకు చేరువ చేయడమే ఈ వేడుకల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. అదేవిధంగా పాఠశాల కరెస్పాండెంట్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ సంక్రాంతి రైతులకు, విద్యార్థులకు నూతన ఆశలు, విజయాలను అందించాలని ఆకాంక్షించారు. గాలిపటాలు ఎగిరేసే సమయంలో భద్రతా జాగ్రత్తలు పాటించాలి, చైనా మాంజకు దూరంగా ఉండాలి, ప్రకృతికి హాని కలగకుండా పండుగను జరుపుకోవాలని సూచించారు. వేడుకల్లో విద్యార్థులు ఏర్పాటు చేసిన భోగి మంటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సంప్రదాయ అలంకరణలు, ఉల్లాసభరిత సాంస్కృతిక కార్యక్రమాలతో స్కూల్ ప్రాంగణం పండుగ వాతావరణంతో మురిసిపోయింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఫిరోజ్, జానకీరామ్, రామ్, అఖిల్, దివ్య, నిహారికతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# బస్సు సౌకర్యం కల్పించాలి



- **ఆర్టీసీ అధికారులకు సర్పంచ్ వినతి పత్రం వినతి**

**నేటి సాక్షి, నల్లబెల్లి:** నల్లబెల్లి మండలం మూడు చెక్కలపల్లి గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ సపావట్ కవిత శుక్రవారం నర్సంపేట డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సుమారు 2000 జనాభా ఉన్న తమ గ్రామం నుండి ప్రతిరోజూ చాలా మంది విద్యార్థులు, ఉద్యోగులు, కూలీలు తమ అవసరాల నిమిత్తం పట్టణాలకు వెళ్తుంటారని తెలిపారు. గ్రామానికి సరైన రవాణా సౌకర్యం లేకపోవడంతో ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించి ఆర్థికంగా, సమయ పరంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా పరీక్షల సమయంలో విద్యార్థులు సకాలంలో వరంగల్ వంటి ప్రాంతాలకు చేరుకోలేకపోతున్నారని పేర్కొన్నారు. తమ గ్రామం మీదుగానే చుట్టుపక్కల ఉన్న మాన్సింగ్ తండా, చంద్రు తండా, కోడిసెలకుంట తండా, గుర్తుర్ తండా ప్రజలు కూడా నర్సంపేటకు వెళ్లాల్సి ఉంటుందని, కావున అందరి సౌకర్యార్థం ఉదయం 7:00 గంటలకు, మధ్యాహ్నం 1:30 గంటలకు మరియు సాయంత్రం 5:00 గంటలకు మూడు ట్రిప్పుల చొప్పున బస్సు సర్వీసును నడపాలని ఆమె అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నెహ్రూజి, లంబాడి హక్కుల పోరాట సమితి నల్లబెల్లి మండల అధ్యక్షుడు దారావత్ బోజ్యా నాయక్, సపావట్ యాకన్న తదితరులు పాల్గొన్నారు.

# బాలాజీ దేవాలయ ధర్మకర్తల బాధ్యతల స్వీకరణ



- **మాఘ పౌర్ణిమ జాతర ఏర్పాట్లకు కార్యాచరణ రూపాందింపు**

**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా:** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం గంగాపూర్ గ్రామంలో కొలువై ఉన్న శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ధర్మకర్తల మండలి కమిటీ చైర్మన్ మరియు సభ్యులు శుక్రవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాఘ పౌర్ణిమను పురస్కరించుకుని నిర్వహించనున్న జాతర మహోత్సవాల ఏర్పాట్లపై కమిటీ సభ్యులు విస్తృతంగా చర్చించారు. జాతరకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వసతి, తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, భద్రత తదితర ఏర్పాట్లు పక్కాగా చేయాలని నిర్ణయించారు. రేపటి నుంచే జాతర ఏర్పాట్ల పనులను ప్రారంభించేందుకు సభ్యులందరూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.

### ప్రముఖుల హాజరు

ఈ ధర్మకర్తల మండలి బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి గౌరవ శ్రీ అజ్మీర శ్యామ్ నాయక్, ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఇరుకుల మంగ, వైస్ చైర్మన్ గాజుల రవీందర్, ఆత్మ కమిటీ చైర్మన్ గడ్డల సత్తయ్య, ఆర్టీఏ సభ్యులు ఎల్. రమేష్, గంగాపూర్ గ్రామ సర్పంచ్ వి. వెంకటేశం చారి, ఉప సర్పంచ్ ఇస్తారీ తదితరులు పాల్గొన్నారు.

### ధర్మకర్తల మండలి వివరాలు

దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ లెండుగురే జయరాం,
**సభ్యులు:** మాజీ సర్పంచ్ లెండుగురే గంటుమెర, ఎల్. దుప్పనాయక్, అడపా విమల, వనమాల స్వప్న, మోడెం రాజా గౌడ్, దుర్గం అన్నాజీ, లోక లక్ష్మణ్, తణుకు మురళి, బొంగు నర్సింగరావు, ఎం. తులసిరామ్, సీహెచ్. గంగయ్య తదితరులు సమక్షంలో కమిటీ సభ్యులు బాధ్యతలు స్వీకరించారు.

### ఇతరుల పాల్గొనడం

ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, మండల ప్రజాప్రతినిధులు, గంగాపూర్ మరియు రెబ్బెన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దుర్గం సోమయ్య, మోడెం సుదర్శన్ గౌడ్, చిరంజీవి గౌడ్, గూగులోత్ రవినాయక్, చెన్న సోమశేఖర్, జక్కయ్య, నిజాం, మడ్డి శ్రీనివాస్ గౌడ్, కేసరి కిషన్ గౌడ్, సురేందర్ రాజు, ఆలయ ఈఓ వేణుగోపాల్ గుప్తా, అర్చకులు కొమ్మెర గణేష్ శర్మ, భక్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతనంగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు

- **వేసవిని దృష్టిలో ఉంచుకుని విద్యుత్ శాఖ చర్యలు**



**నేటి సాక్షి భీమారం:** భీమారం మండలంలోని మన్నెగూడెం సెక్షన్ పరిధిలో రాబోయే వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ఉండేందుకు నూతనంగా ఆరు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని కోరుట్ల రూరల్ సబ్ డివిజన్ అసిస్టెంట్ డివిజన్ ఇంజనీర్ బి. రఘుపతి,

మన్నెగూడెం సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ బండారి అశోక్ పర్యవేక్షణలో చేపట్టారు.

### ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్ల వివరాలు

భీమారం – 1 ఐ 25 L KVA
దేశాయిపేట – 1 ఐ 63 KVA, KVA
వెంకట్రావుపేట – 1L KVA
మన్నెగూడెం – 2 L KVA
మొత్తం 6 నూతన ట్రాన్స్ఫార్మర్లు బిగించడం జరిగింది.

### పాల్గొన్న వారు

ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ ఏ. హరిప్రసాద్, లైన్మెన్ గణేష్, సురేష్, రంజిత్, జలందర్, సంబంధిత గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు పాల్గొని, విద్యుత్ శాఖ చర్యలపై హర్షం వ్యక్తం చేశారు. వేసవిలో విద్యుత్ లోడ్ పెరిగే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని చేపట్టిన ఈ చర్యలతో విద్యుత్ సరఫరా మరింత స్థిరంగా కొనసాగుతుందని అధికారులు తెలిపారు.

## ప్రతిభ చాటిన గురుకుల విద్యార్థి




**నేటి సాక్షి జగిత్యాల:** జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్ర మగ్గిడి గురుకుల విద్యార్థి శేకల్ల గ్రామం మాజీ సర్పంచ్ కుమారుడు వెల్కటూరు మమతా రమేష్ వార్ల విగ్నేష్ ఈ నెల మెట్టుపల్లి లో నాలుగు తారీకున జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్ లో యు -12, 400 మీటర్ పరుగు పందెంలో ప్రతిభ చాటిన మొదటి స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం పాఠశాల ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేస్తూ అభినందించారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాల విద్యార్థులు గెలుపొందే ముందడుగు కు సహకరించిన ఉపాధ్యాయులకు పేరెంట్స్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జి రమేష్ వ్యాయామ ఉపాధ్యాయులు ఈ సంతోష్, డి కల్పన, శేఖల్ల గ్రామ ప్రజలు అభినందించారు.

## నీళ్ల కష్టాలను తీర్చిన మాజీ కౌన్సిలర్



**నేటి సాక్షి శంకర్‌పల్లి:** ప్రజల సంక్షేమమే లక్ష్యంగా శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని గణేష్ నగర్ కాలనీలో పాడైపోయిన బోర్‌కు తాజా మాజీ కౌన్సిలర్ బిసోళ్ల సంధ్యారాణి అశోక్ కుమార్ శుక్రవారం మరమత్తు పనులకు కొబ్బరికాయ కొట్టి పునః ప్రారంభించారు. వార్డు ప్రజలు మాజీ కౌన్సిలర్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు మధు, శ్రీనివాస్, పూర్ణచందర్, భూపాల్, రాము, కాశీరాం, నర్సింలు, చంద్రం, నటరాజ్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు

### చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు...



**నేటిసాక్షి చందుర్తి (సతీష్):** రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆదేశాల మేరకు వేములవాడ నుంచి కోరుట్ల వెళ్లే ప్రధాన రహదారిపై ప్రమాదాలు జరిగే అవకాశమున్న ప్రాంతాలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చందుర్తి మండలం మర్రిగడ్డ, చందుర్తి బస్టాండ్ ఆవరణ, మూడపల్లి పోచమ్మ గుడి వద్ద ఉన్న మూలమలుపులతో పాటు రుద్రంగి మండల కేంద్రంలోని ప్రమాదకర మలుపులను బృందం తనిఖీ చేసింది. వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు మరియు ప్రయాణికులను అప్రమత్తం చేసేందుకు ఆయా ప్రాంతాల్లో రంబుల్ స్ట్రిప్స్, స్టడ్స్ లైట్స్, సోలార్ లైట్లు, అజార్డ్ మార్కర్లను ఏర్పాటు చేయనున్నట్లు సీఐ పేర్కొన్నారు. ఇందుకోసం ఇప్పటికే అనువైన స్థలాలను ఎంపిక చేశామన్నారు. రహదారులపై భద్రతా ప్రమాణాలు పెంచడం ద్వారా విలువైన ప్రాణాలను కాపాడవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణాశాఖ సభ్యులు సంగీతం శ్రీనాథ్, వాహన తనిఖీ అధికారి వంశీధర్, రహదారి భవనాల శాఖ ఏఈఈ నవ్య, చందుర్తి ఎస్సై రమేష్ తదితరులు పాల్గొన్నారు...

## అక్రమ మట్టి రవాణాపై పోలీసుల ఉక్కుపాదం.

### టిప్పర్ స్వాధీనం..



**నేటిసాక్షి చందుర్తి (సతీష్):** చందుర్తి మండల పరిధిలోని జోగాపూర్ గ్రామంలో అక్రమంగా మట్టిని తరలిస్తున్న ఒక టిప్పర్‌ను పోలీసులు పట్టుకున్నారు. చందుర్తి ఎస్సై జే. రమేష్ తెలిపిన కథనం ప్రకారం.. బ్లూకోల్ట్స్ సిబ్బంది తమ విధుల్లో భాగంగా గ్రామంలో పర్యవేక్షిస్తుండగా, ప్రభుత్వ అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్న APU 9839 టిప్పర్‌ను గుర్తించారు. డ్రైవర్ వద్ద ఎలాంటి పత్రాలు లేకపోవడంతో వాహనాన్ని సీజ్ చేసి స్టేషన్‌కు తరలించారు. అక్రమ రవాణాపై కఠినంగా వ్యవహరిస్తామని, నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు. ఈ కేసును తదుపరి విచారణ కోసం రెవెన్యూ అధికారులకు అప్పగించినట్లు ఆయన వెల్లడించారు.

## అభివృద్ధి పనులకు శ్రీకారం



**నేటి సాక్షి, కొమరం భీం ఆసిఫాబాద్:** ఆసిఫాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఉస్మానియా మజీద్ కాలనీలో ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ పర్యటించి, సైడ్ డ్రైనేజ్, సీసీ రోడ్డు, కల్వర్ట్‌ల అభివృద్ధి పనులకు కొబ్బరికాయలు కొట్టి శుభారంభం చేశారు. ఈ సందర్భంగా శ్యామ్ నాయక్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు మౌలిక వసతులు మెరుగుపరచడానికి కృషి చేస్తోందని తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్‌పర్సన్ ఇరుకుల మంగ, ఏఎంసీ వైస్ చైర్మన్ గాజుల రవీందర్ ఆత్మ చైర్మన్ గడ్డల సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండీ నిజాం గారు, ఏఎంసీ డైరెక్టర్లు గాజుల జక్కన్న, విశ్వనాథ్ మోర్లే, వెంకటేష్, అజ్మీరా చిన్నా, అలాగే అర్షద్, బహదూర్, సఫాన్, కలీం, తాహెర్, అబ్బు, సాయి తదితరులు మరియు స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పాఠశాలకు ప్యూరిఫైడ్ వాటర్ ఫిల్టర్ బహుకరణ




**నేటి సాక్షి.చిలుకూరు:** చిలుకూరు మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చిలుకూరు మాజీ (పిఎసిఎస్) చైర్మన్ అలస కాని జనార్ధన్ కూతురు మానస (12000) విలువచేసే ప్యూరిఫైడ్ వాటర్ డిస్పెన్సర్ ను గ్రామ నూతన సర్పంచ్ కొల్లు పుల్లమ్మ నాగయ్య గార్ల చేతుల మీదుగా పాఠశాలకు అందించారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు. మాట్లాడుతూ పాఠశాలకు అవసరమైన ప్యూరిఫైడ్ వాటర్ డిస్పెన్సర్ అందించిన వారినికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అలస కాని జనార్ధన్. కస్తూరి అప్పారావు గుండు ఆదినారాయణ తదితర సిబ్బంది పిల్లలు అందరు పాల్గొన్నారు

## రోడ్డు భద్రత మహోత్సవాలు



**నేటి సాక్షి చిలుకూరు :** చిలుకూరు మండల కేంద్రంలో రోజు జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని నూతన ఎస్సై హనుమాన్ నాయక్ సూచించారు.. యువత మద్యం మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని వారు తెలియజేశారు లేనియెడల కఠినమైన చర్యలు ఉంటాయని తల్లిదండ్రులు మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువత వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు

## తండ్రికి తలకొరివి పట్టిన కూతురు



**నేటిసాక్షి జగదేవపూర్:** జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామానికి చెందిన కామల్ల రామయ్య గురువారం ఆకాల మరణం చెందారు. రామయ్యకు భార్య, ముగ్గురు కూతుళ్లు ఉన్నారు. వారసులు లేకపోవడం వల్ల పెద్ద కూతురు తండ్రి తలకొరివి పట్టి అంత్యక్రియలు పూర్తి చేసింది. బాపు అంటూ కూతుర్ల రోదించిన తీరు చూపర్లను కంట తడి పెట్టించింది. అలాగే సర్పంచుల పురం సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, కొండపోచమ్మ మాజీ ఉపేందర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ కవిత శ్రీనివాస్ రెడ్డి నాచారం దేవాలయం మాజీ డైరెక్టర్ బుద్ధ నాగరాజు, స్థానిక సర్పంచ్ రజిత, ఉప సర్పంచ్ లు శ్రీనివాసరెడ్డి గణేష్, సిపిఐ నాయకుడు దయానంద్ రెడ్డి పలువురు నేతలు మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగడ సానుభూతి వ్యక్తం చేశారు.

## సర్పంచ్‌ను సన్మానించిన రవి కుమార్ చౌదరి



**నేటిసాక్షి శంకర్‌పల్లి:** మండల పరిధిలోని చందిప్ప గ్రామ సర్పంచ్ మాదోల్ల మల్లికార్జున్‌ను స్థానిక కాంట్రాక్టర్ ధూళిపాల రవికుమార్ చౌదరి మర్యాదపూర్వకంగా కలిసి, ఆయనకు బొకే ఇచ్చి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తన సహాయ, సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని సర్పంచ్ కు హామీ ఇచ్చారు.

# ముందస్తు సంక్రాంతి వేడుకలు..

- అలరించిన చిన్నారుల వేషధారణ...



**నేటిసాక్షి చందుర్తి (సతీష్):** చందుర్తి మండల కేంద్రంలోని పీఎం శ్రీ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి వినయ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు మండల విద్యాధికారి బహుమతులను ప్రధానం చేశారు. పాఠశాలలో వేసిన రంగురంగుల రంగవల్లికలు, చిన్నారుల ప్రత్యేకమైన వేషధారణ అందరిని అలరించాయి. ముఖ్యంగా హరిదాసు వేషధారణ అందరిని ఆకర్షించింది. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి వినయ్ కుమార్ మాట్లాడుతూ ముందుగా విద్యార్థులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లో సంక్రాంతి పండుగను మూడు రోజులు ఘనంగా జరుపుకుంటారని మొదటి రోజున భోగి, రెండవ రోజు సంక్రాంతి, మూడవ రోజు కనుమ గా ఈ పండగను జరుపుకుంటారని అన్నారు. సంక్రాంతి అంటే సూర్యుడు ఒక రాసి నుండి మరొక రాశికి వెళుతున్న సంచరణం. హిందూ సౌర సంవత్సరంలో 12 సంక్రాంతులు ఉంటాయి. వాటిలో ముఖ్యమైనది "మకర సంక్రాంతి" ఇది సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే రోజును సూచిస్తుందని అన్నారు. సంక్రాంతి పండగను ప్రతి ఒక్కరూ ఆనందం, ఉత్సాహంతో జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వేముల సుజాత, ఉపాధ్యాయులు రాచకొండ ప్రసాద్, రాకం రవి, భూజోతి, స్వప్న, మమత, హిమవథీ తదితరులు పాల్గొన్నారు.

# దిశానిర్దేశకుడు స్వామి వివేకానంద




- విశ్వ మానవత్వానికి మార్గదర్శనం చేసిన యుగదృష్ట
- ఏబీవీపీ విభాగ్ సంఘటన కార్యదర్శి రామకృష్ణ

**మంచిర్యాల నేటి సాక్షి :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) మంచిర్యాల నగర శాఖ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవం, స్వామి వివేకానంద 163వ జయంతి సందర్భంగా స్థానిక వాగ్దేవి డిగ్రీ కళాశాలలో నిర్వహించిన సెమినార్ కార్యక్రమంలో ఏబీవీపీ విభాగ్ సంఘటన కార్యదర్శి రామకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

### ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

వందల సంవత్సరాల విదేశీ పాలనలో అస్తిత్వ సంక్షోభంలోకి వెళ్లిన భారతీయ సంస్కృతిని పునరుజ్జీవింపజేసిన మహానుభావుడు స్వామి వివేకానంద అని అన్నారు. ఆయన కేవలం భారతదేశానికే కాకుండా సంపూర్ణ విశ్వ మానవాళికి శాంతి, మోక్ష మార్గాన్ని చూపిన విశ్వ మానవుడు, ఈ యుగానికి సన్మార్గం చూపిన యుగపురుషుడు అని కొనియాడారు.

### వివేకానంద జీవన ప్రస్థానం

1863 జనవరి 12న కలకత్తాలో భువనేశ్వరి దేవి – విశ్వనాథ దత్త దంపతులకు జన్మించిన నరేంద్రుడు, అనంతరం రామకృష్ణ పరమహంస శిష్యరికంలో ఆధ్యాత్మిక వివేకాన్ని సంపాదించి స్వామి వివేకానందగా ప్రపంచానికి పరిచయమయ్యారని తెలిపారు. కేవలం 39 సంవత్సరాల జీవితకాలంలో అనేక మహత్తర కార్యాలు చేసి, మానవునిలో దాగి ఉన్న మానవత్వాన్ని వెలికి తీసిన మహానీయుడన్నారు.

### భారతీయ ఆధ్యాత్మిక వారసత్వానికి విశ్వవ్యాప్త గుర్తింపు

1893లో జరిగిన చికాగో విశ్వ మత సమ్మేళనంలో భారతీయ ఆధ్యాత్మికత, వేదాంత మహత్తును విశ్వానికి చాటి చెప్పి, "భారతదేశం విశ్వగురువు" అనే భావనకు బీజం వేసిన మహానుభావుడు స్వామి వివేకానంద అని తెలిపారు.

### స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రేరణ

స్వామి వివేకానంద ప్రసంగాలు భారత స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రాణం పోశాయని పేర్కొన్నారు.

సుభాష్ చంద్రబోస్కు స్వామీజీ ప్రేరణ స్ఫూర్తిగా నిలిచిందని, బాల గంగాధర్ తిలక్ గణపతి, శివాజీ ఉత్సవాలను ఉద్యమ సాధనాలుగా మలచడానికి స్వామీజీ ఆలోచనలే ఆధారమని,మహాత్మా గాంధీ, రవీంద్రనాథ్ ఠాగూర్ వంటి మహానుభావులు కూడా వివేకానంద బోధనల నుంచి ప్రేరణ పొందారని వివరించారు.

### యువతకు నిరంతర ప్రేరణ

"నాకు వంద మంది ఉక్కు నరాలు, ఇనుప కండరాలు, వజ్ర సంకల్పం కలిగిన యువకులు లభిస్తే ఈ దేశాన్ని మళ్లీ విశ్వగురువుగా నిలబెడతాను" అని స్వామి వివేకానంద చేసిన పిలుపు నేటికీ యువతకు మార్గదర్శకమని తెలిపారు. కావున నేటి యువత స్వామి వివేకానంద బాటలో నడుచుకుంటూ, గత 78 సంవత్సరాలుగా దేశసేవలో నిమగ్నమైన జాతీయవాద విద్యార్థి సంస్థ ఏబీవీపీ ద్వారా దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

### పాల్గొన్న నాయకులు

ఈ కార్యక్రమంలో
స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ మారాం సందీప్,
వ్యవస్థ ప్రముఖ్ చెట్టి శ్రీనివాస్,
జిల్లా కన్వీనర్ అనిల్,
నగర కార్యదర్శి సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

- డా. చెన్నమనేని వికాస్ రావు



**నేటి సాక్షి మేడిపల్లి :** కరీంనగర్ పార్లమెంటరీ నియోజకవర్గంలో విద్యార్థుల విద్యాభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'మోడీ గిఫ్ట్' కార్యక్రమం ప్రజల నుంచి విశేష స్పందన పొందుతోంది. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు చదువులో వెనుకబడకుండా, వారి విద్యా ప్రయాణానికి బలమైన తోడ్పాటు అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మేడిపల్లి మండలంలోని వల్లంపల్లి, కల్వకోట, కొండాపూర్, మేడిపల్లి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు. దూర ప్రాంతాల నుంచి పాఠశాలలకు వెళ్లే విద్యార్థులకు ప్రయాణ ఇబ్బందులు తొలగించి, సమయాన్ని ఆదా చేస్తూ చదువుపై మరింత దృష్టి సారించే అవకాశం కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

### విద్యార్థులే దేశ భవిష్యత్తు

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి డా. చెన్నమనేని వికాస్ రావు విద్యార్థులకు స్వయంగా సైకిళ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉంది. పేదరికం విద్యకు అడ్డంకి కాకూడదన్న ధృడ సంకల్పంతోనే ప్రధాని నరేంద్ర మోడీ గారి మార్గదర్శకత్వంలో, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ గారు తమ జన్మదినం సందర్భంగా 'మోడీ గిఫ్ట్' వంటి వినూత్న కార్యక్రమాలను ప్రారంభించారు" అని అన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రతి పేద విద్యార్థికి విద్యలో సమాన అవకాశాలు కల్పించడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని డా. వికాస్ రావు స్పష్టం చేశారు. సైకిళ్ల వల్ల విద్యార్థులు పాఠశాలలకు సురక్షితంగా, సులభంగా చేరుకోవడంతో పాటు చదువులో మెరుగైన ఫలితాలు సాధించే అవకాశం ఉంటుందని తెలిపారు.

అలాగే విద్య, ఆరోగ్యం, ఉపాధి రంగాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రజాహిత కార్యక్రమాల ద్వారా నిరంతరం కృషి చేస్తోందని, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే దేశాభివృద్ధికి పునాది అని ఆయన పేర్కొన్నారు. 'మోడీ గిఫ్ట్' కార్యక్రమం విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపే చారిత్రక కార్యక్రమంగా నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో-కన్వీనర్ దశరథ్ రెడ్డి, మేడిపల్లి మండల అధ్యక్షుడు సురేష్, భీమారం మండల అధ్యక్షుడు శివకుమార్, మండల ఉపాధ్యక్షుడు రమేష్, వల్లంపల్లి సర్పంచ్ భూమేష్, కొండాపూర్ సర్పంచ్ సంజన శ్రీనివాస్, ఉప సర్పంచ్ రమ్య గోపి, మాజీ మండల అధ్యక్షుడు ముంజ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ లక్ష్మీరాజం, సీనియర్ నాయకులు ఎస్.ఎన్. రెడ్డి, జలపతి రెడ్డి, మాజీ సర్పంచ్ జగన్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ మధు, బాపూరపు అజయ్, PRTU అధ్యక్షులు బోయినపల్లి ఆనంద్ రావు, ప్రిన్సిపాల్ సత్తార్ ఖాళీ, ఎంఈఓ ఆకుల లక్ష్మీనారాయణ, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సంతాప సభను జయప్రదం చేయాలి



**నేటి సాక్షి చిలుకూరు:** ఈరోజుచిలుకూరు మండలం పోలేనిగూడెం గ్రామం లోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ వద్ద కర్ల రాజేష్ సంతాప సభ సమాయత్త సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ దళిత యువకుడు కర్ల రాజేష్ మరణానికి కారణమైన ప్రతి పోలీసు పై ఎస్సీ-ఎస్టీ అట్రాసిటి చట్టం క్రింద, మర్డర్ కేసు క్రింద చర్యలు తీసుకుని వారిని సర్వీసుల నుండి తొలగించేదాకా పోరాటం సాగిస్తామని అన్నారు. వీరాా అధినేత మందకృష్ణ మాదిగ గారి పిలుపు మేరకు పోలీసుల చేతిలో చిత్రహింసలకు గురై మరణించిన కోదాడ పట్టణ యువకుడు కర్ల రాజేష్ సంతాప సభను వేలాది మందితో కోదాడ పట్టణం లో నిర్వహిస్తున్నామని ఈ సభను జయప్రదం చేయడానికి మాదిగలు ప్రజాస్వామిక వాదులు ఇంటికొక్కరు కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో
MSP జాతీయ నాయకులు వంగూరి ఆనంద్ రావు మాదిగ,
MSP రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ,
MSP నల్లగొండ జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్ మాదిగ,
MSP యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ లు హాజరయ్యారు.
MSP రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ సమన్వయం తో
MSP మండల అధ్యక్షులు మల్లేపంగు సూరిబాబు మాదిగ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది.మండల నాయకులు మేరీగ రామారావ్ మాదిగ, సిద్దెల పిచ్చయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

**నల్ల చంద్ర స్వామి మాదిగ**

జిల్లా అధ్యక్షులు – MSP
యాదాద్రి భువనగిరి జిల్లా

# ముగిసిన జాతీయ సదస్సు

- నిర్మాణాత్మక సంస్కరణలు, సంస్థాగత సామర్థ్యం, ఆత్మ నిర్భర్ తో వికసిత్ భారత్
- డా.విజయ్ కుమార్ వారధి




**నేటిసాక్షి, నల్లగొండ :** భారతదేశం 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా అవతరించాలంటే నిర్మాణాత్మక సంస్కరణలు, సంస్థాగత సామర్థ్యం, సమర్థవంతమైన పాలన, మానవ వనరుల అభివృద్ధి అత్యంత కీలకమని ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్, గోల్డెన్ గేట్ యూనివర్సిటీ, శాన్ ఫ్రాన్సిస్కో (అమెరికా) , డా.విజయ్ కుమార్ వారధి అన్నారు. పట్టణంలోని ఎన్జీ కళాశాలలో రెండు రోజుల నుండి ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్ గారి అధ్యక్షతన ఆఫ్ లైన్ లో మరియు అన్ లైన్ లో రెండో రోజు పరిశోధన పత్రాలను ప్రెజెంటేషన్ చేశారు. వికసిత్ భారత్ 2047-వ్యూహాలు మరియు సవాళ్లు అనే అంశం పై ముఖ్య అతిథిగా డా. విజయ్ కుమార్ వారధి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "వికసిత్ భారత్ ఉన్నత ఆదాయ దేశంగా మారేందుకు అవసరమైన నిర్మాణాత్మక వ్యూహాలు మరియు సంస్థాగత సవాళ్లు" అంశంపై ప్రాధాన్యత గల ఉపన్యాసం అందించారు. కేవలం సాంప్రదాయ ఆర్థిక వృద్ధి సరిపోదని, ప్రస్తుతం ఉన్న 8.2 వృద్ధితో పాటు టెక్నాలజీ ఆధారిత ఇన్నోవేషన్, స్టార్టప్ ఎకోసిస్టమ్ బలోపేతం చేస్తూ పరిశోధన-అభివృద్ధి మరియు నూతన ఆవిష్కరణల పై పెట్టుబడులు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. మధ్య ఆదాయ ఉచ్చును అధిగమించడమే దేశానికి ప్రధాన సవాలుగా ఉందని పేర్కొంటూ, ఇందుకు నైపుణ్యాభివృద్ధి, విద్యా వ్యవస్థలో సమగ్ర సంస్కరణలు, మానవ మూలధనంలో దీర్ఘకాలిక పెట్టుబడులు అత్యవసరమన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆర్థిక మంత్రిత్వ శాఖ, నీతి ఆయోగ్ గణాంకాలను ఉదహరిస్తూ, టెక్నాలజీ, ఇన్నోవేషన్, టోటల్ ఫ్యాక్టర్ ప్రొడక్టివిటీ పెంపుదల ద్వారానే స్థిరమైన, సమగ్ర వృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్ మాట్లాడుతూ, నేషనల్ సెమినార్లు విద్యార్థుల, అధ్యాపకుల్లో పరిశోధనా దృష్టిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. అంతర్జాతీయ స్థాయి నిపుణుల ఆలోచనలు విద్యార్థులకు భవిష్యత్ దిశానిర్దేశం చేస్తాయని పేర్కొంటూ, ఇలాంటి అకడమిక్ కార్యక్రమాలను కళాశాల మరింతగా ప్రోత్సహిస్తుందని అన్నారు. రెండో రోజు జాతీయ సదస్సు ను విజయవంతం చేసిన టీచింగ్ మరియు నాన్ టీచింగ్ స్టాఫ్ కు ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెండు రోజులు హాజరైన ప్రెజెంటర్స్ కు సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రొఫెసర్ డా. జ్యోత్స్న, జాతీయ సదస్సు డైరెక్టర్ డా. మునుస్వామి, కన్వీనర్ డా. అదే మల్లేశం, డిప్యూటీ డైరెక్టర్ డా. బట్టు కిరీటం, ఆర్గనైజింగ్ సెక్రటరీ నర్సింగ్ కోటయ్య, వైస్ ప్రిన్సిపాల్ డా. పరంగి రవి కుమార్, అకడమిక్ కో-ఆర్డినేటర్ బత్తినీ నాగరాజు, డా. వై.వి. ప్రసన్న కుమార్, డా. అనిల్ అబ్రహం, డా. బొజ్జ అనిల్ కుమార్, డా. యస్. ఖరిముల్లా, వేణు ప్రసాద్, పి. సత్యనారాయణ, సోషల్ సైన్స్ విభాగ అధ్యాపకులు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ

- విశాలాంధ్ర 2026 క్యాలెండర్ ఆవిష్కరణ.
- డిపిఆర్ఓ సంపత్‌కుమార్



**నేటి సాక్షికొమరం భీమ్ ఆసిఫాబాద్:** ప్రజల సమస్యలను గుర్తించి ప్రభుత్వానికి చేరవేసే బాధ్యత జర్నలిస్టులపై ఉందని డిపిఆర్ఓ సంపత్‌కుమార్ అన్నారు. శుక్రవారం డిపిఆర్ఓ కార్యాలయంలో విశాలాంధ్ర నూతన సంవత్సర 2026 క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మార్పు తీసుకొచ్చే కథనాలు ప్రచురించడంలో విశాలాంధ్ర స్ఫూర్తిదాయక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. జిల్లా ప్రజల అభ్యున్నతికి తమ వంతు సహకారం అందించేందుకు జర్నలిస్టులు ఎప్పుడూ ముందుంటారని, అదే జర్నలిజం విలువల లక్షణమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో టి.యు.డబ్ల్యూ.జె.హెచ్143 జిల్లా కన్వీనర్ రవి నాయక్, విశాలాంధ్ర స్టాఫ్ రిపోర్టర్ ఈర్ల సతీష్‌కుమార్, టి.డబ్ల్యూ.జె.ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వద్నాల వెంకన్న, కాగజ్‌నగర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అహ్మద్ పాషా, విశాలాంధ్ర రిపోర్టర్లు రమేష్, వెంకటేష్, రాజలింగు, తదితరులు పాల్గొన్నారు.

# బీవీజీరామ్ జీబిల్ అందరికి ఆమోదయోగ్యం

- బీజేపీ నవాబ్ పేట్ మండలప్రధానకార్యదర్శి పత్తెపురం ప్రభాకర్ రెడ్డి.



**నేటి సాక్షి వికారాబాద్:** బలమైన గ్రామాలు అభివృధి చెందిన భారత్ మోదీ గారి లక్ష్యం ఈ మార్పులవల్ల కూలీలకు, రైతులకు ఎక్కువ పని, మెరుగైన వేతనం, గౌరవప్రదమైన జీవనం లభిస్తుంది. ఏ నామ్ దార్ నహీ...! కామ్ దార్ హై. ఈ బిల్లులో అనూహ్యమైన ప్రయోజకమైన మార్పులు చోటుచేసుకున్నాయి పని దినాల పెంపు 125 రోజులు కనీస వేతనం రోజుకి 240గా పెంపు రైతులకు లబ్దిదాయకంగా కూలీల కొరతలేకుండా విధివిధానాలు స్కిల్ డెవలప్మెంట్-బయోమెట్రిక్ హాజరు, జియో ట్యాపింగ్ ద్వారా పని జరిగే ప్రదేశం తెలిపే విధానం, జవాబుదారీతనం ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రతిపాదించిన వికసిత్ భారత 2047 లక్ష్యాన్ని సాధించే దిశగా ఈచట్టం కీలక పాత్ర పోషిస్తుంది, సంక్షేమం పై ఆధారపడే స్థితినుండి స్వావలంబన వైపు నడిపించే విధంగా ఇది రూపుదిద్దుకుంటోంది, ఉపాధి హామీ పథకం పనుల ఎజెండాలో 50% గ్రామ పంచాయతీ తీర్మానం మేరకు పనులు ఎంపిక చేయాలనీ కేంద్ర సర్కార్ ఈ పథకంలో కొత్తగా అనేక సంస్కరణలు తీసుకువచ్చింది గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి పెరుగుతుంది తద్వారా పట్టణానికి వలసలు తగ్గుతాయి ప్రభుత్వ నిధులను అనుత్పాదకత వైపు అడ్డగోలుగా నీళ్ళలా నిధులను ఖర్చుపెట్టకుండా చేసిన సవరణలతో అనామత్ గాళ్ళకు ఆయాసం వస్తోంది

ఈ జీవోతో ఎవరికి ఇబ్బంది లేదని ప్రతిపక్షాలకు ఎందుకు అంత ఆయాసం అవుతుందని, ఈ ధోరణి వారి అభద్రత భావానికి, అసహనానికి నిదర్శనం.

# మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు

**ఎస్సై పి.ఉదయ్ కుమార్**



**నేటి సాక్షి (ఎండపల్లి):** జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు.. వెల్గటూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై పి.ఉదయ్ కుమార్ తన సిబ్బందితో కలిసి శుక్రవారం చైనా మాంజా విక్రయాలపై నిషాదంను కొనసాగిస్తూ పలు గాలిపటాల దుకాణాలు, స్టేషనరీ షాపులు, తాత్కాలిక విక్రయ కేంద్రాలను విస్తృతంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. చైనా మాంజా వినియోగించడం వల్ల మనుషులకు, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులకు, చిన్నారుల ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉందని దుకాణదారులకు అవగాహన కల్పించి, నిషేధిత చైనా మాంజాను ఎవరైనా విక్రయించినా, నిల్వ ఉంచినా లేదా రవాణా చేసినా చట్ట ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# ఇళ్ల భద్రతపై జాగ్రత్తలు తీసుకోవాలి

**వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,**



**నేటి సాక్షి వికారాబాద్:** రాబోయే సంక్రాంతి పండుగ సెలవుల సందర్భంగా జిల్లా ప్రజలు తమ స్వగ్రామాలకు, ఇతర పట్టణాలు మరియు దూర ప్రాంతాలకు ప్రయాణం చేయనున్న నేపథ్యంలో, ఇళ్లకు తాళం వేసి వెళ్లే సందర్భాల్లో దొంగతనాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, సంక్రాంతి పండుగలను దృష్టిలో ఉంచుకుని జిల్లా వ్యాప్తంగా నిరంతర పోలీస్ పెట్రోలింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. ముఖ్యంగా నివాస ప్రాంతాలు, అపార్ట్ మెంట్లు, గ్రామాలు, పట్టణాల్లో గస్తీ పెంచి, రాత్రి వేళల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. పండుగల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు చర్యలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ప్రయాణానికి వెళ్లే ముందు తమ ఇళ్లకు సురక్షితంగా తాళాలు వేసుకోవాలని, విలువైన వస్తువులు, నగదు, బంగారం ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్లలో భద్రపరచాలని సూచించారు. అలాగే పొరుగువారికి లేదా సమీప బంధువులకు సమాచారం ఇవ్వడం, అవసరమైతే స్థానిక పోలీస్ స్టేషన్‌కు తెలియజేయడం ద్వారా అదనపు భద్రత పొందవచ్చని తెలిపారు. దొంగతనాలను నివారించడానికి పోలీస్ అధికారుల నియమ, నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని ఎస్పీ తెలియజేయడం జరిగింది. అనుమానాస్పద వ్యక్తులు లేదా కదలికలు కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా 112 నంబర్లకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. ప్రజల సహకారంతోనే శాంతియుతంగా, సురక్షితంగా పండుగలను జరుపుకోవచ్చని జిల్లా ఎస్పీ తెలిపారు.

# వర్డ్ డీడ్‌లో సంక్రాంతి సంబరాలు

**అలరించిన చిన్నారుల ముగ్గుల పోటీలు, సంక్రాంతి సంబరాలు**

**విద్యార్థులకు బహుమతులు అందజేసిన : పిన్సిపాల్ యం.డి.కలీమ్**





**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పట్టణంలోని వర్డ్ డీడ్ ప్రైమరీ పాఠశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి పండుగ వేడుకలను పాఠశాల యాజమాన్యం, పిన్సిపాల్ యం.డి.కలీమ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల రంగవల్లికలను, రకరకాల రంగులతో అందంగా అలంకరించారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో పాఠశాల ఆవరణలో సందడిని నెలకొల్పారు. భోగిమంటలు, గంగిరెద్దుల ఆటపాటలు, గొబ్బెమ్మలు,పతంగులు ఎగుర వేసి విద్యార్థులు ఉత్సాహంగా, ఉల్లాసంగా నిర్వహించినట్లు పాఠశాల పిన్సిపాల్ యం.డి.కలీమ్ తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన రంగవల్లికలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు సుమలత, అన్నపూర్ణ, శిల్ప, నాజియా, షబానా, కరుణ, ఫర్జానా, నసీన్, రిజ్వానా, ఆసియా, నిఖిత, హబీబా, రాజశేఖర్ స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ చీరల పంపిణీ



**నేటి సాక్షి, జగిత్యాల (గుండ ప్రశాంత్ గౌడ్):** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం లోతునూర్ తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ చీరల పంపిణీ పథకం కింద శుక్రవారం రోజున లోత్తునూర్ గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామ సర్పంచ్ ఆకుల సుమన్ గౌడ్ ఆధ్వర్యంలో మహిళా సంఘాల్లో లేని ప్రతి మహిళతో సహా 18ఏళ్లు నిండిన అర్హులైన మహిళలందరికీ నాణ్యమైన చీరలు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఆకుల సుమన్ గౌడ్ మాట్లాడుతూ ఈ పథకం మహిళల గౌరవం సాధికారతను పెంచే లక్ష్యంతో అమలు చేయబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఒరగంటి మల్లేశం,వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,పంచాయతీ కార్యదర్శి,మహిళలు పాల్గొన్నారు

# స్కూల్ పిల్లలకు విందు భోజనం

**చిన్నాపూర్ సర్పంచ్ గట్టు శారద గంగారాం**



**నేటి సాక్షి, జగిత్యాల (గుండ ప్రశాంత్ గౌడ్):** జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం చిన్నాపూర్ గ్రామంలో నూతనంగా గెలుపొందిన సర్పంచ్ గట్టు శారద గంగారం స్థానిక ప్రాథమికోన్నత పాఠశాల పిల్లలకు విందు భోజనం ఏర్పాటు చేసి వారితోపాటు భోజనం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి శ్రీ అడ్లూరు లక్ష్మణ్ కుమార్ సహకారంతో పాఠశాలలో గదుల కొరత మరియు ఇతర సమస్యలను తీరుస్తామని పాఠశాల సిబ్బందికి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నగనూరి నర్సాగౌడ్, చిన్నాపూర్ ఉప సర్పంచ్ చట్ట శ్రీనివాస్, బుర్ర రమేష్, కుంటాల నాగరాజు, గడ్డం రమేష్ యువకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆంగ్ల భాషపై పట్టు సాధించాలి.

**జిల్లా విద్యాధికారి రేణుకాదేవి.**



**నేటి సాక్షి వికారాబాద్:** విద్యార్థులు ఆంగ్ల బోధనపై పట్టు సాధించడంతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకోవాలని జిల్లా విద్యాధికారి (ఇజూ)రేణుకాదేవి పిలుపునిచ్చారు. జిల్లా ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి 'టెడ్ టాక్' 'ఒలింపియాడ్' పోటీల ముగింపు కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు ఆంగ్ల భాషా పరిజ్ఞానాన్ని చేరువ చేయడంలో ఇంగ్లీష్ లాంగ్వేజ్ అసోసియేషన్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ పోటీల్లో జిల్లా పరిషత్ పాఠశాలలు, కేజీబీవీలు (కేజీబీవీ), మోడల్ స్కూల్స్ విద్యార్థులు రెండు విభాగాల్లో ప్రతిభ చాటారని తెలిపారు. సుమారు 20 మండలాల నుండి విద్యార్థులు ఈ పోటీలకు హాజరయ్యారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు సునీత మేరీ, ప్రధాన కార్యదర్శి ప్రేమ్ కుమార్ గౌడ్‌లను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వైఓసి నాయకులు విజయ్ కుమార్, భారతీ ఫౌండేషన్ ప్రతినిధి అరవింద్, జిల్లా ఉపాధ్యక్షులు ఆరాధన, బ్రహ్మచారి, రాజు, నర్సింలు, అంజయ్య, మండల కన్వీనర్లు, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పెండిరగ్ పనులను పూర్తిచేయాలి

**కమిషనర్**



**నేటిసాక్షి, కరీంనగర్:** ఫిల్టర్‌బెడ్లకు సంబంధించిన పెండిరగు పనులను వెంటనే పూర్తిచేయాలని ఇంజనీరింగ్ సిబ్బందిని కార్పొరేషన్ కమిషనర్ ప్రఫుల్‌దేశాయ్ ఆదేశించారు. కరీంనగర్ నగరానికి నీరందించే ఫిల్టర్‌బెడ్లను శుక్రవారం ఆయన పరిశీలించారు. చుట్టుపక్కల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని, వ్యర్థ జలాలను తిరిగి ఉపయోగించుకునే విధంగా చూడాలని సూచించారు. నీటి వృథాను అరికట్టాలని, మరమ్మతులకు సంబంధించి ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

### సదరం క్యాంపు భవన నిర్మాణాన్ని పరిశీలించిన కమిషనర్

కరీంనగర్: కరీంనగర్‌లోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో నిర్మిస్తున్న సదరం క్యాంపు భవన నిర్మాణాన్ని మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్‌దేశాయ్, ఆర్ఎంఓ నవీనతో కలిసి శుక్రవారం పరిశీలించారు. వారంలోగా భవన నిర్మాణాన్ని పూర్తిచేయాలని, ఏవైనా సమస్యలుంటే తనకు నివేదించాలని సూచించారు. ఆసుపత్రి అధికారులు పనుల పురోగతిని నిశితంగా పరిశీలించాలని, నిర్మాణం పూర్తయితే వికలాంగులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

### పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలి

కరీంనగర్: మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని కమిషనర్ ప్రఫుల్‌దేశాయ్ అధికారులను ఆదేశించారు. కరీంనగర్‌లోని పలు పోలింగ్‌కేంద్రాలను శుక్రవారం ఆయన తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాల మధ్య నిర్దేశిత దూరాన్ని పాటించాలని, విద్యుత్, తాగునీరు, లైటింగు, వికలాంగుల సౌకర్యార్థం ర్యాంపులను ఏర్పాటుచేయాలన్నారు.

## ఆటో యూనియన్ కమిటీ ఎన్నిక



**నేటి సాక్షి,గన్నేరువరం,(బుర్ర అంజయ్య గౌడ్):** గన్నేరువరం మండల ఆటో యూనియన్ ఉపాధ్యక్షులు కుసుంబ శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఫ్రెండ్స్ ఆటో యూనియన్ గుండ్లపల్లి ఎక్స్ రోడ్ నూతన కమిటీ ని ఆటో యూనియన్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా బొంగోని సంపత్ ఉపాధ్యక్షులుగా తుమ్మ సంపత్ ప్రధాన కార్యదర్శిగా కవ్వంపల్లి సంపత్ కోశాధికారిగా బంగోని రవి కార్యదర్శిగా బోయిన స్వామి వర్కింగ్ కింగ్ ప్రెసిడెంట్‌గా మద్దూరి శ్రీనివాస్ మిగతా కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షుడు సంపత్ మాట్లాడుతూ ఆటో యూనియన్ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

## మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు



**నేటి సాక్షి, జగిత్యాల(గుండ ప్రశాంత్ గౌడ్):** జగిత్యాల జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, శుక్రవారం రోజున ధర్మపురి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ఐ జి. మహేష్ మరియు సిబ్బంది ఆధ్వర్యంలో నిషేధిత చైనా మాంజా విక్రయాలపై విస్తృత తనిఖీలు నిర్వహించటం జరిగింది. ఈ తనిఖీల్లో భాగంగా ధర్మపురి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న గాలిపటాల దుకాణాలు, స్టేషనరీ షాపులు తాత్కాలిక విక్రయ కేంద్రాలను పరిశీలించటం జరిగింది. ఈ సందర్భంగా చైనా మాంజా వలన మనుషులకు, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులకు చిన్నారుల ప్రాణాలకు తీవ్రమైన ప్రమాదం ఉందని దుకాణదారులకు వివరించడం జరిగింది. అలాగే, ఎవరైనా నిషేధిత చైనా మాంజాను విక్రయించినా నిల్వ ఉంచినా లేదా రవాణా చేసినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐజి. మహేష్ తెలిపారు

# రెండు లక్షల భీమా చెక్ అందజేత




**నేటి సాక్షి, జగిత్యాల(గుండ ప్రశాంత్ గౌడ్)** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం లోని తిరుమలపూర్ గ్రామానికి చెందిన పబ్బ సరోజన అనే మహిళ మండల కేంద్రం లోని యూనియన్ బ్యాంకుఖాతాద్వారా కేంద్ర ప్రభుత్వం భీమా పతక మైన ప్రధానమంత్రి జీవన జ్యోతి జేజేబి వై భీమా యోజన నమోదు చేయించు కున్నారు దురదృష్టవశతు ఇటీవల కాలంలో మరణించడం జరిగింది. కుటుంబ సభ్యులు సంబంధిత పత్రాలను బ్యాంకు వారికి సమర్పించగా, భీమాకు సంబంధించిన రెండు లక్షల రూపాయలను నామిని పబ్బ లచ్చయ్యకు గ్రామపంచాయతీ ఆవరణంలో గ్రామ సర్పంచ్ కాశ అంజలి గంగాధర్ పంచాయతీ కార్యదర్శి విక్రమ్ వివో ఏ జయపాల ఆధ్వర్యంలో పబ్బ లచ్చయ్యకు అందజేయడం జరిగింది. అనంతరం నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ లకు వివో ఏ జయపాల ఎఫ్ఎల్ సి మధుసూదన్ సిఎఫ్ ఎల్ రమేష్ వెంకటేష్ విజయ్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు ప్రతి ఒక్కరూ భీమా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎల్ సి మధు సుధన్, సిఎఫ్ ఎల్ కౌన్సిలర్లు రమేష్, వెంకటేష్, విజయ్, మరియు గ్రామ సర్పంచ్ కాశ అంజలి గంగాధర్. ఉపసర్పంచ్ అంజయ్య. సిసి మహేష్ వివో ఏ జయపాల కార్యదర్శి విక్రమ్ అంగన్వాడి టీచర్ హరిత లాల్ బి లలిత ఆశ వసంత మహిళా సంఘ సభ్యులు. గ్రామస్తులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# 'త్రిష్ణ 2ఖ26' ఘన ప్రారంభం




### ● పరిశ్రమలు-విద్యాసంస్థల నుంచి విశేష మద్దతు

**నేటి సాక్షి శంకర్‌పల్లి :** హైదరాబాద్‌లోని ఐసీఎఫ్ఏఐ బిజినెస్ స్కూల్ (IBS) తమ వార్షిక మేనేజ్‌మెంట్ మరియు సాంస్కృతిక ఉత్సవం 'త్రిష్ణ 2ఖ26' ను పరిశ్రమల నాయకులు, విద్యావేత్తలు, స్పాన్సర్లు, విద్యార్థుల విశిష్ట భాగస్వామ్యంతో ఘనంగా ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ాదీ×), దీచ్ ప్రధాన స్పాన్సర్లుగా వ్యవహరించగా, అభిరూపా కన్‌స్ట్రక్షన్స్ సహకారం అందించగా, లివి కేఫ్ అండ్ కిచెన్ శక్తివంతమైన మద్దతు ఇచ్చింది. ఈ ప్రారంభోత్సవం ఆవిష్కరణ, లక్ష్యం, ప్రభావం అనే అంశాలను ప్రతిబింబిస్తూ, అనుభవాత్మక విద్య, నాయకత్వ వికాసంపై IBS హైదరాబాద్ నిబద్ధతను చాటింది. కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు, సంస్థాధికారులు, కార్పొరేట్ ప్రతినిధులు పాల్గొని, పరిశ్రమ-విద్యాసంస్థల మధ్య ఉన్న బలమైన అనుబంధాన్ని హైలైట్ చేశారు.

### అతిథుల ఘన స్వాగతం

కార్యక్రమం అతిథులు, అసోసియేట్ డీన్స్, ఏరియా కోఆర్డినేటర్లు, క్లబ్ మెంటర్లు, అధ్యాపకులు, విద్యార్థి సమాజానికి ఘన స్వాగతంతో ప్రారంభమైంది. ×దీూ డైరెక్టర్ ప్రొఫెసర్ వెంకుగోపాల్‌రావు నిరంతర మార్గదర్శకత్వం, ICFAI యాజమాన్యం అందిస్తున్న అచంచల మద్దతును నిర్వాహకులు కృతజ్ఞతలతో గుర్తు చేశారు.

### సాంకేతిక ఆవిష్కరణలపై ప్రత్యేక ప్రసంగం

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీ రాజశేఖర్ తోట, AuditOne GmbH Eplorely CTO బ్లాక్‌చెయిన్ సెక్యూరిటీ, ఔవఎ3 ఆడిటింగ్ సొల్యూషన్లు, సాంకేతిక ఆవిష్కరణలపై తన అభిప్రాయాలను పంచుకున్నారు AI మీా, బ్లాక్‌చెయిన్ రంగాల్లో విశేష అనుభవం కలిగిన ఆయన, సామాజిక ఆవిష్కరణలు మరియు సాంకేతిక సాధికారతలో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన వ్యక్తిగా ప్రసిద్ధి చెందారు.

### గౌరవ అతిథులుగా ప్రముఖులు

ఈ కార్యక్రమంలో SBI నుంచి శ్రీ నీల్ రత్న, డిప్యూటీ జనరల్ మేనేజర్ SBI నుంచి శ్రీ ఆర్. జోయెల్లాన్ ఆండ్రూ ఫెర్నాండెస్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ – ఫండ్ అకౌంటింగ్ బ్యాంక్ ఆఫ్ బరోడా నుంచి శ్రీ రోహిత్ కుమార్ విజయ్, డిప్యూటీ రీజనల్ మేనేజర్

### గౌరవ అతిథులుగా పాల్గొన్నారు.

అలాగే అభిరూపా కన్‌స్ట్రక్షన్స్ నుంచి శ్రీమతి ఎం. అనిత, శ్రీ ఎం. లక్ష్మీనారాయణ, శ్రీ జే. భాస్కర్ రావు (డైరెక్టర్లు) ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు.

### సాంస్కృతిక వైభవం

కార్యక్రమం సాంప్రదాయ దీప ప్రజ్వలనంతో ప్రారంభమై, భారతీయ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించే శాస్త్రీయ నృత్య ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ప్రొఫెసర్ మాధవి గరికపర్తి, స్టూడెంట్ ఆక్టివిటీస్ కోఆర్డినేటర్, IBS హైదరాబాద్ మాట్లాడుతూ, త్రిష్ణ 2ఖ26 దృష్టి, విస్తృతి, విద్యార్థులకు లభించే అనుభవాత్మక అభ్యాస అవకాశాలను వివరించారు.

### జెండా ఆవిష్కరణ - మ్యాగజైన్ విడుదల

ప్రారంభోత్సవంలో త్రిష్ణ 2ఖ26 జెండా ఆవిష్కరణతో పాటు సత్కార కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా IFHEలోని నాయకత్వం, జాతీయ నిర్మాణ లక్ష్యాలతో పని చేస్తున్న క్లబ్ సంకల్ప్ వార్షిక మ్యాగజైన్ 'పహెల్' 10వ సంచికను ఆవిష్కరించారు. "ది న్యూ లీడర్షిప్ కోడ్" అనే థీమ్‌తో రూపొందిన ఈ సంచిక ఆధునిక నాయకత్వ విలువలను ప్రతిబింబిస్తుందని నిర్వాహకులు తెలిపారు.

### నిర్వాహణపై ప్రశంసలు

కార్పొరేట్ ప్రతినిధులు విద్యార్థి నిర్వాహకుల ఉత్సాహం, వృత్తిపరమైన దృక్పథం, సమర్థవంతమైన నిర్వహణను ప్రశంసించారు. కార్యక్రమాల ప్రణాళిక, అమలు ×దీూ హైదరాబాద్‌లోని ఉన్నత ప్రమాణాలకు నిదర్శనమని పేర్కొన్నారు. స్పాన్సర్లు, అధ్యాపకులు, మీడియా ప్రతినిధులు, విద్యార్థుల సమిష్టి కృషికి కృతజ్ఞతలు తెలుపుతూ ప్రారంభోత్సవ కార్యక్రమం ముగిసింది. త్రిష్ణ 2ఖ26 మేనేజ్‌మెంట్ నైపుణ్యం, సాంస్కృతిక వ్యక్తీకరణ, నాయకత్వ వికాసాన్ని సమన్వయపరిచే ఉత్సాహభరిత వేదికగా నిలవనుంది.

# నూతన ఎంపిడిఓ గా వేణుగోపాల్ రెడ్డి

**నేటిసాక్షి, జగదేవపూర్ :** జగదేవపూర్ ఎంపీడీవోగా పి వేణుగోపాల్ రెడ్డి శుక్రవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. వారికి గతంలో ఎంపీడీవోగా బాధ్యతలు నిర్వహించిన శ్రీనివాస్ వర్మ,ఎంపిడిఓ వేణుగోపాల్ రెడ్డి కి నూతనంగా బాధ్యతలు అప్పగించగా వారిని కార్యాలయ సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో mpo ఖాజా మొయినుద్దీన్, కార్యాలయ సిబ్బంది జూనియర్ అసిస్టెంట్ లు శైలజ, యాదయ్య, పంచాయతీ కార్యదర్శులు, ఇజి.ఎస్ సిబ్బంది, కంప్యూటర్ ఆపరేటర్స్‌లు పాల్గొన్నారు



# యూరియా అందుబాటులో ఉంది



- ఆందోళన చెందనవసరం లేదు
- యాప్ లో బుక్ చేయండి...
- యూరియా తీసుకెళ్లండి
- మండల వ్యవసాయ శాఖ అధికారి రూపేంద్రమణి

**నేటిసాక్షి, మిర్యాలగూడ:** రైతులు యూరియా పై ఆందోళన చెందనవసరం లేదని, యూరియాను ప్రభుత్వం అందరికి సరిపడ అందుబాటులో ఉంచిందని దామరచర్ల మండల వ్యవసాయ శాఖ అధికారి రూపేంద్రమణి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతులకు యూరియా యాప్ లో బుకింగ్ నమోదు వివరాలు సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి ఒక్క రైతు యూరియా కు తప్పకుండా యాప్ లో ముందుగా బుక్ చేసుకోవాలని, చేసుకున్న 24గం. లల్లో యూరియా తీసుకెళ్లాలని తెలిపారు. రైతులకు యూరియా బుకింగ్‌లో ఏమైనా సమస్యలు ఎదురైతే మండంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. డీలర్లు యూరియా ఎగుమతులు, దిగుమతుల వివరాలను పటిష్టంగా నమోదు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ పార్వతి, రైతులు రమేష్, బాలు, మట్టారెడ్డి, లాలూ, మేష్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత చేప పిల్లల పంపిణీ

- జిల్లా మత్స్యశాఖ డి ఎఫ్ ఓ విజయభారతి



**నేటి సాక్షి, గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్):** గన్నేరువరం మండలంలోని హనుమాజిపల్లి గ్రామ శివారు లోని లోయర్ మానేర్ డ్యాంలో ఉచిత చేప పిల్లలు జిల్లా మత్స్యశాఖ డి ఎఫ్ ఓ విజయభారతి ఆధ్వర్యం లో పంపిణీ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యకార సేవ సమితి ఉపాధ్యక్షులు గూడెల్లి మల్లేశం మండల ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు గువ్వ శ్రీనివాస్, గట్టు నాగయ్య మత్స్యకారులు దుర్మెట్ల రాయమల్లు, కోతి రాజేశం, అనవేణి సుధాకర్, దుర్మెట్ల అజయ్, దాసరి వెంకటయ్య, గంగు పర్శరాములు, ఉల్లంపల్లి రాజయ్య, తోటపల్లి చంద్రయ్య, ఎల్లయ్య, దాసరి వెంకటి , చొక్కల సారయ్య తదితరులు పాల్గొన్నారు

# ప్రజల సమస్యలు త్వరగా పరిష్కరించండి




- అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే గిత్త.జయసూర్య..

**నేటి సాక్షి 09 జనవరి పాములపాడు:** పాములపాడు లోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్(ప్రజా సమస్యల పరిష్కార వేదిక) కార్యక్రమంలో ఎమ్మెల్యే- గిత్త.జయసూర్య, ఎంపీడీవో- ఎన్.చంద్రశేఖర్, డిప్యూటీ తహసిల్దార్- పఠాన్ బాబు, ఎస్సై పి.తిరుపాలు, తదితర అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో కలిసి ప్రజల సమస్యలపై వినతి పత్రాలు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్యకు నంద్యాల జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల నాగరాజు వినతి పత్రం సమర్పించి విన్నవిస్తూ పాములపాడు మండలంలోని, మిట్టకందాల గ్రామంలోని సర్వే నంబరు-504లో సుమారు 104 ఎకరాల ప్రభుత్వ భూమినీ గ్రామంలోని ఎస్సీలు దాదాపుగా 50 సంవత్సరాల నుండి సాగు చేసుకుంటున్నా, అధికారులు ఇంతవరకు పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చెయ్యలేదని అన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాలు లేక సాగు చేసుకుంటున్న ఎస్సీ రైతులు సబ్సిడీ విత్తనాలు, క్రాప్ లోన్లు రైతు భరోసా లాంటి ప్రభుత్వం నుండి వచ్చే పథకాలు అందడం లేదని, అయితే తెలుగుదేశం ప్రభుత్వం రీసర్వే పేరుమీద రాష్ట్రవ్యాప్తంగా భూములను కొలతలు వేస్తున్నదని, మిట్టకందాల గ్రామంలో రీ సర్వే జరిగి నాలుగు నెలలైనా ఇంతవరకు సర్వే నంబర్ 504 గురించి రెవెన్యూ అధికారులు ఎలాంటి సమాచారం లేకుండా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే ఈ విషయంపై తొందరగా నిర్ణయం తీసుకుని సాగు చేసుకుంటున్న ఎస్సీ రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేసి ఆదుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా మండలంలోని నాయకులు, ప్రజలు ఇచ్చిన సమస్యల అర్జీలకు అధికారులు త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, మండల కన్వీనర్ జి.రవీంద్రారెడ్డి, తెలుగు యువత మండల అధ్యక్షుడు షేక్.కరీం భాష, మిట్టకందాల గ్రామ మాజీ సర్పంచ్ & మండల నాయకులు జి.హరి ప్రసాద్ యాదవ్, పాములపాడు సొసైటీ చైర్మన్ సి.గోవిందు, వేంపెంట సొసైటీ చైర్మన్ లక్ష్మీకాంతరెడ్డి, టిడిపి నాయకులు బోనపల్లె వినయ్ కుమార్, ఆదిరెడ్డి, తుమ్మలూరు గ్రామ సర్పంచ్ వి.వరప్రసాద్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ డి.ఖాజాబీ, ఐకెపి ఎపిఎం-ఉమామహేశ్వరి, వీఆర్వో శివన్న, ఎమ్మెల్యే గవర్నమెంట్ పిఏ- రవీంద్ర, తదితర ప్రభుత్వ శాఖల అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# కార్మికులకు నిత్యవసర సరుకులు పంపిణీ

**నేటి సాక్షి కొమురం భీం ఆసిఫాబాద్:** మున్సిపల్ కార్మికులకు నిత్యావసర సరుకుల పంపిణీ బిఆర్ఎస్ (టిఆర్ఎస్) పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు, సిర్పూర్ నియోజకవర్గ కన్వీనర్. లండూరి శ్యామ్ రావు.ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది గత ఐదు నెలలుగా జీతాలు చెల్లించకపోవడం వల్ల తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న మున్సిపల్ కార్మికులకు అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కార్మికులకు బియ్యం, కూరగాయలు, నిత్యావసర సరుకులు అందజేసి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, మున్సిపల్ కార్మికులు పట్టణ పరిశుభ్రతకు వెన్నెముకలాంటివారని, వారి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అలాగే డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్.కార్మికుల హక్కుల కోసం ఎప్పుడూ ముందుండి పోరాటం చేస్తున్నారని, ఆయన ఆదేశాల మేరకే ఈ సహాయ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమం సందర్భంగా కార్మికులు పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నియోజకవర్గ కన్వీనర్.శ్యామ్ రావు టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొంగ సత్యనారాయణ మరో సీనియర్ నాయకులు గొల్లెం వెంకటేష్ నక్క మనోహర్.శోభన్ శ్రీనివాస్ , పోచం సల్మాన్.నరేందర్ , షాకీర్.ఆరిఫ్ నాజిమ్.బాబర్ ముస్తఫా.మరియు మహిళా నాయకురాలు నియోజకవర్గ మహిళా కో కన్వీనర్ కమల టౌన్ అధ్యక్షురాలు తాండ్ర వరలక్ష్మి , దమయంతి ,



మరియు మున్సిపల్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**నేటి సాక్షి రంగారెడ్డి జిల్లా:** చేవెళ్ల జిల్లా ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం నూతన క్యాలెండర్, డైరీ ని, రంగారెడ్డి జిల్లాశాఖ ఆధ్వర్యంలో చేవెళ్ల ప్రభుత్వ ఉన్నతా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. శ్రీనివాస్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యోగులంతా కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జి. టి. ఏ ప్రధానకార్యదర్శి టి. సుధాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. శ్రీనివాస్, జి. టి. ఏ జిల్లా కార్యదర్శి రమణ కుమార్, ఉపాధ్యాయులు రజిత, అరుణ, పర్వీన్, శృతి, సంతోష్, రోజా, అనిత, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు

హాజరైన సర్పంచ్ అరుకొంతం గోపాల్ రెడ్డి



**నేటి సాక్షి, గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్):** మండలంలోని చొక్కారావుపల్లె గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ముందస్తుగా సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు తరగతుల వారీగా సంక్రాంతి పండుగను తలపించే విధంగా రంగువల్లులు తీర్చిదిద్దారు. గౌరమ్మలను చేసి మధ్యలో నిలిపి ఆటపాటలతో పండుగ ప్రాముఖ్యతను తెలియజేస్తూ అలరించారు. అనంతరం సర్పంచ్ గోపాల్ రెడ్డి హాజరై విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జైపాల్ రెడ్డి ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయితో యువత

ధర్మపురి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు



**నేటి సాక్షి, జగిత్యాల(గుండ ప్రశాంత్ గౌడ్):** జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం లో యువకుడు గంజాయితో వెళుతున్నాడని సమాచారం అందగానే ధర్మపురి శివారులో గల కమలాపూర్ రోడ్డులో పోలీసులు తనిఖీలు నిర్వహించి అటుగా వెళుతున్న యువకుడిని అందుబాటులోకి తీసుకొని తనిఖీ చేయగా అతడి వద్ద 129 గ్రాముల గంజాయి దొరికినది. అతడి వివరాలు తెలుసుకోగా అతడు ధర్మారం మండలానికి చెందిన కూతాడి దుర్గాప్రసాద్ అని తెలిపినాడు. అతడిని విచారించగా అతడు మంచిర్యాలకు చెందిన కంద్రకొండ వెంకటేష్ అనే వ్యక్తి దగ్గర గంజాయి తీసుకున్నానని తెలుపగా ధర్మపురి పోలీసు వారు సదరు కంద్రకొండ వెంకటేష్ అన్న యువకుడిని అదుపులోకి తీసుకొని విచారించగా తను మహారాష్ట్రలోని గుర్తుతెలియని వ్యక్తి దగ్గర గంజాయి కొనుగోలు చేసి విక్రయిస్తానని తెలిపినాడు. ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుంది. అని ఎస్ ఐ జి మహేష్ తెలిపారు ధర్మపురి మండలం లో గంజాయి తాగిన అమ్మిన కలిగి ఉన్మ చట్టపరంగా చర్యలు తీసుకుంటాం గంజాయి గురించి సమాచారాన్ని పోలీసులకు అందించాలని ఎస్ ఐ జి మహేష్ తెలిపారు

## మెగా ఉచిత వైద్య శిబిరం.



**నేటి సాక్షి ఆత్మకూరు :** ఆత్మకూరు పట్టణంలోని, సిద్దపల్లె రోడ్డులో ఉన్న అగ్నిమాపక కేంద్రంనందు అగ్నిమాపక అధికారి యు.రాజు ఆధ్వర్యంలో శాంతిరాం హాస్పిటల్ డాక్టర్లచే మెగాఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వైద్య శిబిరానికి వచ్చిన పట్టణంలోని ప్రజలకు డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఏవైనా నయం కానీ రోగాలు ఉంటే నంద్యాల శాంతిరాం హాస్పిటల్‌కు రేఫర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు అగ్నిమాపక సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ కె.ఈశ్వర్ నాయక్, కానిస్టేబుల్‌లు షేక్.జిలాని, వెంకటేశ్వర్లు, సుబ్బయ్య, తదితర సిబ్బంది, వైద్య సిబ్బంది, పట్టణ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## సామాజిక సహాయం

యువకుడి పోస్ట్ కు స్పందించిన దాతలు



**నేటి సాక్షి, (ఎండపల్లి):** పక్కింట్లో ఏం జరిగినా మనకెందుకులే అని ఊరుకోకుండా నిరుపేద బాధిత కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు ఓ యువకుడు స్పందించిన తీరు ఆదర్శంగా నిలిచింది. వివరాల్లోకి వెళితే వెల్గటూరు మండలం వెంకటాపూర్ గ్రామంలో గత ఐదు రోజుల క్రితం నల్లూరి లక్ష్మి అనే మహిళా అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఓ ప్రవేట్ ఆసుపత్రిలో మృతి చెందింది. మృతురాలి చికిత్సకు కూడబెట్టిన సొమ్మంతా కోల్పోయి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నిరుపేద కుటుంబ పరిస్థితిని ఇంటి పక్కే ఉంటూ గమనించిన అల్లం అనిల్ కుమార్ అనే యువకుడు సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసి బాధిత కుటుంబానికి సహాయం అందించాలని కోరాడు. దీనిపై పలువురు మానవత్వంతో దాతలు స్పందించి తమకు తోచిన విధంగా ఆర్థిక సహాయం అందించడంతో సుమారు రూ. 75,500 జమ కాగా శుక్రవారం అట్టి నగదు తో పాటు 50 కిలోల బియ్యంను బాధిత కుటుంబానికి అతడు అందించాడు. సామాజిక మాధ్యమాలను వినోదానికి, కాలక్షేపానికి, చెడు కార్యకలాపాలకు యువత వినియోగిస్తూ బానిసగా మారే ఈ రోజుల్లో వీటిని ఉపయోగించి మంచి, సహాయం చేయవచ్చునని నిరూపించాడు. గతంలో కూడా ఇదే తరహాలో సామాజిక స్పృహతో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన అనిల్ కు ప్రజల్లో నుండి అభినందనలు వెల్లివిరుస్తున్నాయి.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



**నేటి సాక్షి, జనవరి 09 (ఎండపల్లి):** మండలంలోని పాతగూడూరు విద్యుత్ సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ బండి సమ్మయ్య ఒక్క ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మరమ్మత్తులు చేపట్టడంతో గుల్లకోట, చర్లపల్లి, కొండాపూర్, పాతగూడూరు, సూరారం, రాజరాంపల్లి గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచి పోతున్నందున ఇట్టి అంతరాయాన్ని వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## ఎస్సైగా మోతీరామ్ బాధ్యతల స్వీకరణ




**నేటి సాక్షి రుద్రంగి:( కోక్కుల వంశీ):** రుద్రంగి పోలీస్ స్టేషన్ కొత్త సబ్ ఇన్‌స్పెక్టర్‌గా ఎం. మోతీరామ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్సై బి. శ్రీనివాస్ బదిలీ కావడంతో, ఆయన స్థానంలో మోతీరామ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండల పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కాగా ఇక్కడ పనిచేసిన బి. శ్రీనివాస్ బదిలీపై వేములవాడ పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై మోతీరామ్‌కు పోలీస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# కార్యకర్తలంతా కలిసికట్టుగా పని చేయాలి




- నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య

**నేటి సాక్షి పాములపాడు:** పాములపాడులోనీ, టిడిపి పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ ఆదేశానుసారం, నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్ మాండ్ర.శివానందరెడ్డి ఆదేశాల మేరకు పాములపాడు టిడిపి మండల నాయకులతో కలిసి, కార్యకర్తల సమావేశాన్ని నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త.జయసూర్య నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, నియోజవర్గ టిడిపి సీనియర్ నాయకులు మాండ్ర.సురేంద్రనాథ్ రెడ్డి లు మాట్లాడుతూ, నేను మీకు సేవకున్ని, సమస్యలు ఉంటే కలిసికట్టుగా పరిష్కరించుకుందాం కష్టపడిన కార్యకర్తలకు గుర్తింపు ఇస్తాం అన్నారు. ఈరోజు పార్టీలో చాలా మార్పు వచ్చిందనీ, యువకులకు అవకాశం కల్పించాం అన్నారు. కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి అధినేతలు అనే మాటను శిరసావహిస్తూ, నియోజకవర్గ పర్యటనలో ముందుగా కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తున్నామని, వారి సమస్యలను తెలుసుకుంటున్నాం అన్నారు. నాయకులు కార్యకర్తలకు అందుబాటులో ఉండి, వారి సమస్యల పరిష్కారానికి కృషిచేయాలన్నారు. ముఖ్యమంత్రి, చంద్రబాబు నాయుడు కూడా కార్యకర్తలను కలుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ & మండల కన్వీనర్- మాండ్ర.సురేంద్రనాథ్ రెడ్డి, పాములపాడు మండల కన్వీనర్- జి.రవీంద్రారెడ్డి, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, సీనియర్ నాయకులు తిమ్మారెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ హరినాథ్ రెడ్డి, మిట్టకందాల గ్రామ మాజీ సర్పంచ్ & మండల నాయకుడు జి.హరిప్రసాద్ యాదవ్, టిడిపి బీసీ సెల్ మండల అధ్యక్షుడు కంభం.మోహన్ గౌడ్, తెలుగు యువత మండల అధ్యక్షుడు షేక్.కరీం బాష, బండ్లమూరి.వెంకటేశ్వర రావు, మద్దూరు సొసైటీ వాడాల జనార్దన్ రెడ్డి, పాములపాడు సొసైటీ చైర్మన్ సి.గోవిందు, వేంపెంట సొసైటీ చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ మెంబర్ లింగాల.నాగరాజు, తుమ్మలూరు గ్రామ సర్పంచ్ వి.వరప్రసాద్, టిడిపి నాయకులు లాయర్ బతుకులయ్య, వేంపెంట బోనపల్లె వినయ్, ఆదిరెడ్డి, జూటూరు నాయిని మధు, నాయిని కృష్ణ, ఇస్కాల లింగస్వామి, ఏర్వ.నాగలక్ష్మి రెడ్డి, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# క్రీడలతో సామాజిక స్ఫూర్తి



- ప్రజా వైద్యులు జాస్తి సుబ్బారావు..
- కోదాడ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి
- కోదాడలో కత్రం ప్రీమియర్ లీగ్ ప్రారంభం

**నేటి సాక్షి కోదాడ :** కోదాడలో కత్రం చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "కత్రం ప్రీమియర్ లీగ్" కోదాడ నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలను శుక్రవారం ప్రారంభించారు. ఈ పోటీలో ఈ నెల 16 వ తేదీ వరకు కొనసాగనున్నాయి. కోదాడలోని వంటిపులి గోపయ్య గ్రౌండ్ లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రముఖ ప్రజా వైద్యులు, సామాజికవేత్త డాక్టర్ జాస్తి సుబ్బారావు, కోదాడ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో డాక్టర్ జాస్తి సుబ్బరావు మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గంలో విద్యా, వైద్య రంగంలోఎన్నో సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్న కత్రం చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కత్రం శ్రీకాంత్ రెడ్డి యువతలో సామాజిక స్ఫూర్తిని రగిలించేందుకు క్రీడలను కూడా ప్రోత్సహిస్తుండడం హర్షణీయమన్నారు. యువత ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. అంతర్జాతీయ క్రీడాకారులను తయారుచేసేలా "కత్రం ప్రీమియర్ లీగ్" ముందుకు సాగాలన్నారు. కత్రం చారిటబుల్ ఫౌండేషన్ సేవలు మరిన్ని రంగాలకు విస్తరించాలని కోరారు. కార్యక్రమంలో కోదాడ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలు వంటి వ్యసనాల భారిన పడకుండా కాపాడేందుకు క్రీడలు దోహదపడతాయన్నారు. క్రికెట్ పోటీలు యువతలో పోరాట స్ఫూర్తిని రగిలిస్తాయన్నారు. కోదాడ క్రీడాకారులు ఐపీఎల్ వంటి అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనే స్థాయికి ఎదిగేందుకు "కత్రం ప్రీమియర్ లీగ్" ఉపయోగ పడుతుందన్నారు. పలు సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్న కత్రం శ్రీకాంత్ రెడ్డి క్రికెట్ పోటీలతో యువతను ప్రోత్సహిస్తుండడం అభినందనీయమన్నారు. ఇదే కార్యక్రమంలో కత్రం విద్యా చేయూత కార్యక్రమంలో భాగంగా హైదరాబాదులో ఎఎం మూడో సంవత్సరం చదువుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న మెడికల్ విద్యార్థి పిడమర్తి రంజిత్ కు రూ.25 ఆర్థిక సాయం చెక్కును అందించారు. అలాగే ఇటీవల ఇండో- నేపాల్ గేమ్స్ లో గోల్డ్ మెడల్ సాధించిన వడ్డే బోయిన సతీష్ కుమార్, జాతీయస్థాయి మాస్టర్ ఆర్ట్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన మేల్లచెరువు కార్తీక్ రాజును సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోదాడ సీఐ శివ శంకరనాయక్, ఎర్నేని వెంకటరత్నం బాబు, ముత్తవరపు పాండురంగారావు, పి. సత్తిబాబు, , కృష్ణారెడ్డి, కృష్ణాపురం సర్పంచ్ జ్ఞానెందర్ రెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు, ముత్తవరపు రామారావు, వీరారెడ్డి, కత్రం చారిటబుల్ ఫౌండేషన్ ప్రతినిధులు కత్రం కిరణ్ రెడ్డి, బుడిగ రామాంజనేయులు, ముడియాల సత్యనారాయణ, వేనేపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నీటి వాటాలో రాజీ పడేది లేదు

- పట్టణంలో జరుగుతున్న పనులను పరిశీలించిన ఉత్తమ్.
- కృష్ణ జలాలో 71 % తెలంగాణ కు దక్కేలా పోరాడుతున్నాము.
- నియోజకవర్గంలో లిఫ్ట్ లు త్వరితగరికిన పూర్తి చేయాలి.
- మోతే లిఫ్ట్ భూసేకరణ కొరకు రైతులకు న్యాయమైన నష్టపరిహారం అందించాలి.
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**నేటి సాక్షి కోదాడ :** తెలంగాణకు దక్కాల్సిన నీటి వాటాలో రాజీ పడేది లేదని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కోదాడ పట్టణం లో శుక్రవారం రూ.08 కోట్లతో నిర్మిస్తున్న ఆర్ & బిగెస్ట్ హౌస్ & డివిజన్ కార్యాలయం,రూ 04 కోట్లతో నిర్మిస్తున్న కోర్టు బిల్డింగ్ ,రూ 5.10 కోట్లతో నిర్మిస్తున్న ఇరిగేషన్ డివిజన్ కార్యాలయం పనుల పురోగతిని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తో కలిసి పరిశీలించి పనులు నాణ్యత తో నిర్మిస్తూ, వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం కోదాడ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో మంత్రి మాట్లాడుతూ కృష్ణ నది నీటి పంపకాల్లో గత ప్రభుత్వం తెలంగాణ కు 34 % (299 టిఎంసిలు ), ఆంధ్రకు 66 % (512 టిఎంసిలు) అంగీకారం చేసుకోవటం వల్ల ఉమ్మడి నల్గొండ, మహబూబ్ నగర్ జిల్లాలు నష్టపోయాయని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజు నుండి కృష్ణ జలాలో 71 % తెలంగాణ కు దక్కేలా పోరాడుతున్నామని, గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో 17 లక్షల కోట్ల రూపాయల బడ్జెట్లో నీటి పారుదల రంగానికి 1.83 లక్షల కోట్ల కేటాయించినప్పటికి కృష్ణ నది పై తలపెట్టిన పాలమూరు రంగారెడ్డి, కల్వకుర్తి, భీమా, నెట్టెం పాడు,కొడంగల్ నారాయణపేట, డిండి, ఎస్ఎల్బిసి ప్రాజెక్ట్‌లు పూర్తి చేయలేదని మేము అధికారం లోకి వచ్చిన తర్వాత అన్ని ప్రాజెక్ట్‌లు వేగవంతం గా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని వచ్చే మూడు సంవత్సరాల్లో కృష్ణా నదిపై నిర్మాణం లో ఉన్న అన్ని ప్రాజెక్టులు పూర్తి చేస్తామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం చేసిన నిర్వాహకం వల్ల నష్టపోయిన కృష్ణ, గోదావరి జలాల్లో తెలంగాణ కు దక్కాలసిన వాటా లో ఒక్క నీటి చుక్కను కూడా వదులుకోబోమని వాటా కోసం సుప్రీం కోర్ట్, కేంద్ర ప్రభుత్వం, కేంద్ర జల సంఘం, నది ట్రెబ్యూ నల్స్ ముందు బలమైన వాదనలు వినిపించి సాధిస్తామని తెలిపారు. కోదాడ నియోజకవర్గం లో నిర్మిస్తున్న రెడ్లకుంట లిఫ్ట్ ఇరిగేషన్, శాంతినగర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ లు వేగవంతంగా పూర్తి చేయాలని పాలేరు వాగుపై చెక్ డాం, పాలవరం లిఫ్ట్ ఇరిగేషన్ కు, నడిగూడెంలోని చౌదరి చెరువు వద్ద బ్రిడ్జి నిర్మాణం కొరకు ప్రతిపాదనలు పంపాలని, చిలుకూరు వద్ద ముత్యాల బ్రాంచ్ కెనాల్ పై డబుల్ బ్రిడ్జ్, పాలే అన్నారంలో బ్రిడ్జ్ పనులు త్వరగా ప్రారంభించి ఎండాకాలం చివరి నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. మోతే లిఫ్ట్ ఇరిగేషన్ భూసేకరణ కొరకు రైతులకు న్యాయమైన నష్టపరిహారం అందించాలని ఆర్డిఓను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఇరిగేషన్ సిఈ రమేష్ బాబు, ఎస్ఈ లు నాగభూషణం, శివతేజ, ఆర్ అండ్ బి ఈఈ సీతారామయ్య, ఆర్డీవోలు సూర్యనారాయణ,వేణుమాధవ్, తహసిల్దార్ వాజిద్ అలీ తదితరులు పాల్గొన్నారు.